# దౌల్తాబాద్ వ్యాప్తంగా వర్ధిల్లిన ప్రజా పాలన ఉత్సాహ




- **ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం**
- **మండలవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ**

**దౌల్తాబాద్, సెప్టెంబరు 17(వుదయం):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు మండలవ్యాప్తంగా గురువారం వేడుకలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను వివరిస్తూ పలువురు మాట్లాడారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో గఫూర్ కాద్రి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి గజ్జల కనకరాజు, సెర్ప్ కార్యాలయంలో ఏపీఎం మైపాల్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు జాతీయ జెండాను ఎగురవేశారు.దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కార్యాలయ ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి జెండా ఎగురవేశారు.

ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన రోజని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడం, సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజా పాలన లక్ష్యమని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# జాతీయ రహదారిపై ప్రాణాలను చిదిమేస్తున్న 'చీకటి'!

***ఏడాది దాటినా వెలగని బటర్ ఫ్లై లైట్స్**
***రాకపోకలకు వాహనదారుల తీవ్ర ఇబ్బందులు**
***ఇప్పటికే ఆరుగురు బలి.. పట్టించుకోని అధికారులు**

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 17, వుదయం:**



మెదక్ నుండి ఎల్కతుర్తి వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన జాతీయ రహదారి (NH 765DG) ప్రజల ప్రాణాలను హరించేలా మారింది. రోడ్డు నిర్మాణం పూర్తయి ఏడాది గడుస్తున్నా.. ధర్మారం స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన బటర్ ఫ్లై విద్యుత్ దీపాలు నేటికీ వెలగక పోవడమే దీనికి ప్రధాన కారణం. రాత్రి వేళల్లో ఈ ప్రాంతం చిమ్మచీకటిగా మారుతుండటంతో వాహనదారులు తీవ్ర భయాందోళనల మధ్య ప్రయాణిస్తున్నారు. మృత్యు కూడలిగా ధర్మారం స్టేజీ వెలుతురు లేకపోవడంతో ఈ ప్రాంతం ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు సరిగ్గా కనిపించక, ఎదురుగా వచ్చే వాహనాలను గమనించలేక ఇప్పటివరకు ఆరుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కళ్లముందే చితికిపోతున్న ప్రాణాలు**

గత నెలలో మోత్కే గ్రామానికి చెందిన తల్లీకొడుకులు ద్విచక్రవాహనంపై వెళ్తూ, చీకటిలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని గమనించలేకపోయారు. వేగంగా వెళ్లి లారీని ఢీకొట్టడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. అంతకుముందు హైదరాబాద్ నుండి వచ్చిన ఒక వ్యక్తి రోడ్డు దాటుతుండగా, చీకటి కారణంగా వేగంగా వచ్చిన బైక్ ఢీకొని ప్రాణాలు కోల్పోయాడు. ఇలాంటి ఘోర ప్రమాదాలు ఇక్కడ నిత్యకృత్యంగా మారాయి.

**అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం**

కోట్లాది రూపాయలు ఖర్చు చేసి హైవే నిర్మించిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) అధికారులు.. కనీసం లైట్లు వెలిగించడంలో చూపిస్తున్న నిర్లక్ష్యంపై గ్రామస్తులు, వాహనదారులు మండిపడుతున్నారు. బట్టర్ ఫ్లై లైట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి, విద్యుత్ కనెక్షన్ ఇచ్చి వెలిగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి మరిన్ని ప్రాణాలు పోకముందే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# అలంపూర్ నియోజకవర్గానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

**విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే విజయుడు చర్చ**

**గద్వాల సెప్టెంబర్ 17 (వుదయం కరస్పాండెంట్)**

గద్వాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయం లో అలంపూర్ నియోజక వర్గ శాసనసభ్యులు విజయుడు జిల్లా అధికారులు, విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్‌తో నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై చర్చించారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామం, పట్టణంలో రైతులకు వ్యవసాయ సాగు అవసరాల కోసం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.

రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ ద్వారా అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసి అందించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి వేళల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాల్లో విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను గుర్తించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలంపూర్ నియోజకవర్గంలో విద్యుత్‌కు సంబంధించిన ఏ సమస్య ఉన్నా పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే విజయుడు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలను పరిశీలించి, పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు

# సదాశివపేట్ మున్సిపాలిటీలో పరుగులు పెడుతున్న అభివృద్ధి

**15 ఏళ్ల సమస్యకు మోక్షం:**
**పీఎస్ఎంఎల్ (PSML) కాలనీలో జోరుగా మురుగు కాలువల నిర్మాణం!**
**ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు ప్రారంభించిన 9వ వార్డు కౌన్సిలర్ బి. అరుణ్ కుమార్**
**పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీఐఐసీ (TGIIC) చైర్మన్ శ్రీ జగ్గారెడ్డి చొరవతో వేగంగా సాగుతున్న పనులు**

**సదాశివపేట సెప్టెంబర్ 17 (వుదయం)**



సదాశివపేట మున్సిపాలిటీ 9వ వార్డు పరిధిలోని పీఎస్ఎంఎల్ (PSML) కాలనీలో అభివృద్ధి పరుగులు తీస్తోంది. దశాబ్దన్నర కాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుండటంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**15 ఏళ్ల దుస్థితికి చెక్:**

గత ప్రభుత్వ పాలనలో దాదాపు 15 సంవత్సరాలుగా నేషనల్ హైవే రోడ్డుకు ఇరువైపులా కనీసం మురుగు కాలువల సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షం వచ్చిన ప్రతి సారీ మోకాలి లోతు వరకు నీరు రోడ్డు పైనే నిలిచిపోయి, ఆ నీరు తగ్గడానికి 3 నుండి 4 గంటల సమయం పట్టేది. దీంతో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, విధులకు వెళ్లే ఉద్యోగులు, దినసరి కూలీలు రాకపోకలు సాగించలేక నిత్యం నరకయాతన అనుభవించేవారు.

**ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కౌన్సిలర్:**

ఈ సమస్య తీవ్రతను ప్రత్యక్షంగా గుర్తించిన స్థానిక 9వ వార్డు కౌన్సిలర్, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. అరుణ్ కుమార్ (MA. LLB), ఎన్నికల సమయంలో "నన్ను గెలిపిస్తే రోడ్డుకిరువైపులా కాలువల నిర్మాణం చేపడతాను" అని ప్రజలకు ఇచ్చిన హామీని ఇప్పుడు ఆచరణలో చూపిస్తున్నారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, టీజీఐఐసీ చైర్మన్ శ్రీ జగ్గారెడ్డి సహకారం, చొరవతో ప్రస్తుతం కాలువల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన ప్రారంభించారు.

**ప్రజల సంక్షేమమే ధ్యేయం:**

ఈ సందర్భంగా కౌన్సిలర్ బి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ— "ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, అడుగడుగునా తనకు అండగా నిలుస్తున్న పీఎస్ఎంఎల్ కాలనీ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా భారత ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు



**మరికల్ సెప్టెంబర్ (17 వుదయం ప్రతినిధి)**

మరికల్ మండల కేంద్రంలోని గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు బిజెపి కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు ఇందిరాగాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంచిపెట్టారు మరియు వినాయకుని గోకు పూజలు చేసి ప్రధానమంత్రి నిండుగా నూరేండ్లు బ్రతకాలని మరియు దేశానికి ఎన్నో సేవలు చేయాలని బిజెపి కార్యకర్తలు కోరారు మరియు ఆయన దాదాపు 25 ఏళ్ల రాజకీయంలో వినలేని సేవలు పేదలకు అందించినాడని వాళ్ళన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# సెప్టెంబరు 17కు కొత్త స్వరం!

**గద్వాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం.. జాతీయ జెండా ఆవిష్కరించిన బండ్ల జ్యోతి**

**గద్వాల, సెప్టెంబరు 17 (వుదయం బ్యూరో)**

సెప్టెంబరు 17.. తెలంగాణ చరిత్రలో ప్రత్యేక ప్రాధాన్యమున్న రోజు. ఈ సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మహాత్మా గాంధీజీ, భారతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశభక్తి, ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతిబింబించేలా కార్యక్రమం కొనసాగింది. సెప్టెంబరు 17ను ప్రజాపాలన దినోత్సవంగా గుర్తించడం చారిత్రాత్మకం'' ఈ సందర్భంగా బండ్ల జ్యోతి మాట్లాడుతూ.. సెప్టెంబరు 17ను ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయ మని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సెప్టెంబరు 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించలేదని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం సెప్టెంబరు 17ను ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించడం ద్వారా ఈ రోజుకు ప్రత్యేక గుర్తింపు లభించిందని ఆమె అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. జెండా సాక్షిగా.. ప్రజా పాలనకు ప్రతిజ్ఞ జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమం అనంతరం నాయకులు, కార్యకర్తలు ప్రజాపాలన దినోత్సవ ప్రాధాన్యాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజలతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. భారీగా తరలి వచ్చిన శ్రేణులు వేడుకలకు ప్రజాప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణతో క్యాంపు కార్యాలయంలో వేడుకల వాతావరణం నెలకొంది.

# ఎస్టీల అభివృద్ధికి కేసీఆర్ హయాంలో చారిత్రాత్మక చర్యలు: చింత ప్రభాకర్

**ఎస్టీల కోసం రూ.15 వేల కోట్లకు పైగా నిధులు..**
**రిజర్వేషన్లు 10 శాతానికి పెంపు**
**కొండాపూర్ మండలం శివన్నగూడెం తండా, తమ్మలి భాయ్ తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**
**గిరిజన సంక్షేమంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి.. కాంగ్రెస్ హామీల అమలుపై ఎమ్మెల్యే ప్రశ్నలు**

**సంగారెడ్డి వుదయం**



గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. ఎస్టీలకు విద్య, ఉపాధి, వ్యవసాయం, మౌలిక వసతులతో పాటు మహిళా సాధికారత, రాజకీయ మరియు సామాజిక రంగాల్లో అవకాశాలను విస్తరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. కొండాపూర్ మండలం శివన్నగూడెం తండా, తమ్మలి భాయ్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, గిరిజనులతో కలిసి మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.. గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

**ఎస్టీల కోసం భారీగా నిధుల కేటాయింపు**

"మాట కంటే చేతలే ముఖ్యమనే నానుడికి అనుగుణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేసింది'' అని చింత ప్రభాకర్ అన్నారు. ఎస్టీల సమగ్ర అభివృద్ధి కోసం ST Special Development Fund (STSDF)ను చట్టబద్ధం చేసి భారీగా నిధులు కేటాయించామని తెలిపారు. 2022-23లో రూ.13,412.63 కోట్లు, 2023-24లో రూ.15,232.62 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

**రిజర్వేషన్ల పెంపుతో సామాజిక న్యాయం**

గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, ఇతర అవకాశాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో నిర్ణయం తీసుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గిరిజనుల హక్కులు, అవకాశాలను విస్తరించేందుకు ఈ నిర్ణయం కీలకమైన చర్యగా నిలిచిందని పేర్కొన్నారు.

**గిరిజన భూములకు సాగు భరోసా**

గిరిజన ప్రాంతాల్లో బంజరు, పోడు భూములను సాగులోకి తీసుకువచ్చేందుకు గిరి వికాసం పథకాన్ని అమలు చేశామని చింత ప్రభాకర్ తెలిపారు. 2022 డిసెంబర్ నాటికి 19,698 మంది ఎస్టీ రైతులకు చెందిన 56,613 ఎకరాల భూమిని సాగులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.

"పొలం పండితే పల్లె పండుతుంది..రైతు బాగుంటే కుటుంబం బాగుంటుంది'' అనే లక్ష్యంతో గిరిజన రైతుల వ్యవసాయానికి ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు.

**గిరిజన విద్యార్థుల భవిష్యత్‌కు పెద్దపీట**

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, IIT-NEET కోచింగ్, STARS కార్యక్రమం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు వంటి పలు కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు 71 ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేశామని చెప్పారు. 10వ తరగతి నుంచి PG, M.Phil, PhD వరకు విద్యా ప్రోత్సాహకాలు అందించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

**మౌలిక వసతులు, ఉపాధికి ప్రోత్సాహం**

గిరిజన ఆవాసాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించామని ఎమ్మెల్యే తెలిపారు. STSDFలో తాగునీటి కోసం రూ.1,000 కోట్లు కేటాయించినట్లు వివరించారు.

గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్టీ ఇంట్రెప్రెనేర్‌షిప్ & ఇన్నోవాషన్ స్కీం , డ్రైవర్ ఎంపవర్మెంట్ స్కీం , వివిధ ఉపాధి శిక్షణ కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు. గిరిజన మహిళలు స్వయం ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో ముందుకు సాగేందుకు WE HUB ద్వారా అవగాహన, శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహించామని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ హామీల అమలుపై ప్రశ్నలు**

ఇదే సమయంలో కాంగ్రెస్ 2023 SC/ST డిక్లరేషన్‌లో పేర్కొన్న హామీల అమలుపై చింత ప్రభాకర్ ప్రశ్నలు లేవనెత్తారు. ట్రైబల్ కార్పొరేషన్స్ , ITDAల ఏర్పాటు, సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం, ప్రతి మండలంలో SC/ST రెసిడెన్షియల్ స్కూల్ వంటి హామీలను ప్రభుత్వం ఎప్పుడు అమలు చేస్తుందో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజనుల అభివృద్ధికి ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చింత ప్రభాకర్ అన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మాజీ జెడ్పీటీసీ కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు విఠల్, చక్రపాణి , రామప్ప , కౌన్సిలర్ లు సర్పంచ్ లు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెప్టెంబర్ 17 విమోచన దినం జరుపుకున్నారు



**మరికల్ సెప్టెంబర్ (17 వుదయం ప్రతినిధి)**

మరికల్ ధన్వాడ మండల కేంద్రాలలో మరియు వివిధ గ్రామాలలో ఘనంగా సెప్టెంబర్ 17 నా విమోచన దినం జరుపుకున్నారు ప్రభుత్వ మండల కార్యాలయంలో గ్రామాల కార్యాలయంలో జెండా ఎగురవేశారు రజాకారులకు వ్యతిరేకంగా పోరాటమే ఈ మూచ దినముగా జరుపుకుంటామని వాళ్ళు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు గ్రామ సర్పంచ్ కార్యదర్శులు మరియు అఖిలపక్ష నాయకులు సంఖ్యలో పాల్గొన్నారు

# నిజాం నిరంకుశత్వానికి చరమగీతం!

**రజాకార్ల దౌర్జన్యాలను ఎదిరించిన తెలంగాణ వీరుల త్యాగాలకు ఘన నివాళి**
**గద్వాలలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు**

**గద్వాల సెప్టెంబర్ 17 (వుదయం కరస్పాండెంట్)**

అణచివేతను సహించేది లేదని చాటిచెప్పిన తెలంగాణ ప్రజా పోరాట స్ఫూర్తిని మరోసారి స్మరించుకున్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించు కుంటూ గద్వాలలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని డీకే బంగ్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరులకు ఘన నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా యువ నాయ కురాలు డీకే స్నిగ్ధ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్ర మానికి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యారు. అణచివేతపై ప్రజల తిరుగుబాటు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువ నాయకు రాలు డీకే స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన రోజని అన్నారు.నిరంకుశ పాలనకు,రజాకార్ల దౌర్జన్యాలకు తలొగ్గ కుండా తెలంగాణ ప్రజలు ప్రదర్శించిన తెగువ, పోరాట పటిమ, త్యాగం అసమాన మైనవని పేర్కొన్నారు. పటేల్ నిర్ణయాత్మక చర్య.. విలీనానికి బాట హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేసే ప్రక్రియలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని స్నిగ్ధ రెడ్డి పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. త్యాగాల చరిత్ర.. స్వాభిమానానికి ప్రతీక అని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని రాజకీయ కోణాలకు పరిమితం చేయకుండా, నాటి పోరాటంలో ప్రజలు ఎదుర్కొన్న పరిస్థితులు, త్యాగాలు, చారిత్రక పరిణామాలను నేటి తరానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. చరిత్రను మరచిపోతే త్యాగాల విలువను కోల్పోయినట్లేనని పేర్కొన్నారు. ఘనంగా నివాళులు ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండల వెంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, కౌన్సిలర్లు శాలన్న, చంద్రశేఖర్, బీజేపీ సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, పరమేశ్వర రెడ్డి, రజక నరసింహ, అక్బర్, మోహన్ రెడ్డి, సతీష్ మధు తదితరులు పాల్గొన్నారు.



# తండాలకు హోదా..గిరిజనులకు హక్కులు!

**కేసీఆర్ ముద్ర చెరగదు..**
**గిరిజనుల అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్: బాసు హనుమంతు నాయుడు**
**6 నుంచి 10 శాతానికి ఎస్టీ రిజర్వేషన్ పెంపునకు నాలుగేళ్లు**
**తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే**
**కేసీఆర్ చిత్రపటానికి గిరిజన మహిళలతో కలిసి పాలాభిషేకం**

**గద్వాల సెప్టెంబర్ 17 (వుదయం బ్యూరో)**



తండా అంటే ఓ ఆవాసం కాదు.. అది గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక. తండాను గ్రామ పంచాయతీగా మార్చి గిరిజనుల చేతికే పాలనా పగ్గాలు అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే. గిరిజనుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పునాదులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు హనుమంతు నాయుడు విమర్శించారు. కేటీ దొడ్డి మండలం మల్లాపురం తండా, గట్టు మండలం వాయిలకుంట తండాలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గిరిజన మహిళలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం తండావాసులతో కలిసి సంబరాలు నిర్వహించారు. తండాలకు కొత్త గుర్తింపుతెలంగాణ ఏర్పాటుకు ముందు తండాలు మౌలిక వసతుల కొరతతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని బాసు హనుమంతు నాయుడు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తండాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనుల చేతుల్లోనే స్థానిక పాలనను పెట్టాం. గిరిజన బిడ్డలకు సర్పంచులుగా, ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశం కల్పించాం. ఇది కేసీఆర్ తీసుకున్న కీలక నిర్ణయం'' అని అన్నారు. రిజర్వేషన్ పెంపు.. కీలక నిర్ణయం ఎస్టీలకు ఉన్న రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం ద్వారా గిరిజనులకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ అవకాశాల్లో మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా చర్యలు తీసుకున్నామని బాసు హనుమంతు నాయుడు అన్నారు.గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం, గురుకులాల ఏర్పాటు, తండాలకు రహదారుల నిర్మాణం, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.అభివృద్ధి ఎక్కడ?'' కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బాసు హను మంతు నాయుడు ఆరోపించారు. ఎన్నికల ముందు హామీల వర్షం కురిపిం చారు. అధికారంలోకి వచ్చాక గిరిజనుల సమస్యలు కనిపించడం లేదా? హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి'' అని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమంపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

**తండాల అభివృద్ధిపై చర్చకు సిద్ధం''**

బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనుల కోసం ఏం చేసిందో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఏం చేసిందో ప్రజల ముందే చర్చిద్దాం. తండాలకు పంచాయతీ హోదా ఎవరు ఇచ్చారు? రిజర్వేషన్లు ఎవరు పెంచారు? గురుకులాలు ఎవరు ఏర్పాటు చేశారు? ఈ ప్రశ్నలకు సమాధానం గిరిజన సమాజానికే తెలుసు'' అని బాసు హనుమంతు నాయుడు అన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ రాజీ పడబోదని స్పష్టం చేశారు. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం కేసీఆర్‌ను గిరిజన బంధు వుగా పేర్కొంటూ గిరిజన మహిళలు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేసీఆర్ పాటలకు నృత్యాలు చేస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాసు హను మంతు నాయుడికి తండావాసులు ఘన స్వాగతం పలికారు. తండాలను పంచా యతీలుగా మార్చిన నిర్ణయం గిరిజనుల చరిత్రలో నిలిచిపోతుంది. గిరిజనుల రాజకీయ సాధికారతకు అది బలమైన పునాది'' అని బాసు హనుమంతు నాయుడు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో..జి. రాఘవేంద్ర రెడ్డి, సర్పంచులు సాకి డేవిడ్, తిమ్మప్ప, మాజీ సర్పంచులు కృష్ణవేణి, నరేందర్ నాయక్, లక్ష్మీకాంత్ రెడ్డి, అంగడి బసవరాజ్, పటేల్ జనార్దన్ రెడ్డి, ప్రతాప్, రంగ నాయక్, బీచుపల్లి, చక్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, బాసు గోపాల్, ఎస్. రాము నాయుడు, టీ. రవి, రాజు నాయుడు, బోయలగూడెం నాగ రాజు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, సోమ శేఖర్ రెడ్డి, కిష్టప్ప, బాసు బొజ్జయ్య నాయుడు, వీరేష్ నాయక్, పూడూరు రఘు నాయుడు, ఒదే నాయక్, లక్ష్మారెడ్డి, రాము, పాగుంటప్ప, కరెప్ప, స్వామి, రామకృష్ణ, ఆంజనేయులు, అరవిందు, గోవిందు, రజినీబాబు, నరసింహులు నాయక్, కృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్య కర్తలు, గిరిజన మహిళలు, తండా వాసులు పాల్గొన్నారు.

# ప్రధానికి అండగా ఉందాం... భారత్ ను విశ్వగురువుగా చేద్దాం

**రాష్ట్ర నాయకులు ఎన్ వి సుభాష్**

**నారాయణపేట సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

అలుపెరగని ప్రధాని నరేంద్రమోడీ కి అందరం అండగా నిలిచి భారత్ ను విశ్వాగురు చేసేందుకు సహకరిద్దామని రాష్ట్ర బిజెపి నాయకులు ఎన్.వి.సుభాష్ కోరారు.గురువారం నారాయణపేట జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ, కే. రతంగ్ పాందురెడ్డి,కొండయ్య,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్ తో కలిసి మాట్లాడుతు ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు 13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా 12 ఏళ్లుగా ఇప్పటికీ దేశ ప్రధాని గా కొనసాగుతూ దేశ వ్యాప్తంగా అలుపు లేకుండా భారత్ ను విశ్వ గురు గా నిలిపేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.ఆయన లక్ష్యం నెరవేరాలంటే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని కోరారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 18 వేల కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు.తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం వచ్చిన విమోచన దినోత్సవం కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఒక వర్గం మెప్పుకోసం ఇప్పటి వరకు అధికారికంగా నిర్వహించ డం లేదన్నారు.ప్రధానికి అండగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయదవ్,రఘు రామయ్య గౌడ్,లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,వెంకట్ రెడ్డి,తిరుపతి,బంటు రమేష్ కృష్ణ,మహబూబ్ అలీ,సాయిబాన్న,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# రైతులు పొలానికి.. దొంగలు ఇండ్లలోకి!

* ఆరేపల్లిలో మిట్టమధ్యాహ్నం తాళాలు పగలగొట్టి బంగారం, వెండి లూటీ
* రెండు ఇండ్లలో 4.5 తులాల బంగారం, 47 తులాల వెండి అపహరణ
* మధ్యాహ్నం భోజనానికి వచ్చేసరికి బాధితులకు షాక్..
* కన్నీరుమున్నీరవుతున్న కుటుంబాలు

**మిరుదొడ్డి, సెప్టెంబరు 17, వుదయం:**

కష్టాన్ని నమ్ముకుని ఆ దంపతులు పొలం పనులకు వెళ్లారు.. కంటికి రెప్పలా దాచుకున్న సొమ్ముకు ఇంట్లోనే రక్షణ ఉంటుందనుకున్నారు. కానీ, ఆ నమ్మకాన్ని దొంగలు మిట్టమధ్యాహ్నమే లూటీ చేశారు. రైతులు పొలాల్లో శ్రమిస్తున్న సమయాన్ని ఆసరాగా చేసుకుని, తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేస్తూ దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ఆరేపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్న సమయంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఒక్కసారిగా రెండు ఇండ్లలో తాళాలు పగలగొట్టి సుమారు నాలుగున్నర తులాల బంగారం, 47 తులాల వెండి ఆభరణాలను అపహరించుకుపోయారు. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన లకిడి ప్రకాష్, వజ్జపల్లి నర్సింగరావు ఉదయం ఎప్పటిలాగే తమ ఇండ్లకు తాళాలు వేసి వ్యవసాయ పొలాల వద్దకు పనుల కోసం వెళ్లారు. మధ్యాహ్న సమయంలో భోజనం చేయడానికి ఇండ్లకు తిరిగి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉండటాన్ని చూసి వారు ఉలిక్కిపడ్డారు. ఇంటి లోపలికి వెళ్లి చూడగా బీరువాలు తెరిచి, దుస్తులు, సామాన్లు అస్తవ్యస్తంగా పడి ఉండటాన్ని గమనించారు. అప్పటికే జరగరాని నష్టం జరిగిందని గుర్తించారు.దుండగులు లకిడి ప్రకాష్ ఇంట్లో నుంచి మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, సుమారు 25 తులాల వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. అలాగే వజ్జపల్లి నర్సింగరావు ఇంట్లో నుంచి తులం బంగారం, 22 తులాల వెండి ఆభరణాలను లూటీ చేశారు. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాల్లో, దాచుకున్న బంగారు నగలు దొంగల పాలవడంతో బాధితులు కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు మిరుదొడ్డి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీమ్ సహాయంతో వేలిముద్రలను సేకరిస్తున్నారు. మధ్యాహ్న సమయంలో గ్రామంలో దొంగలు పడటంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు.

# ఆధ్యాత్మిక భావంతో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో గురువారం నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంకతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భం గా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమా న్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో వివిధ రంగాల అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సామాజిక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విశ్వకర్మలను దైవస్వరూ పంగా భావిస్తూ భక్తి శ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. కళలు, వృత్తులు, నిర్మాణ రంగాల్లో విశ్వకర్మలు అందించిన సేవలు, వారి నైపుణ్యం, కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్ర మంలో డీఆర్వో రాజేశ్వరి, పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీ ల్, డీ పీ ఆర్ వో రషీద్, విశ్వకర్మ సంఘ ప్రతిని ధులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సామాజిక వర్గ ప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

**నిమజ్జనంలో బీజేలను వాడితే కఠిన చర్యలు తప్పవు....**
**శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి......**

**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 17....**

శివ్వంపేట మండల వ్యాప్తంగా రాబోయే వినాయక నిమజ్జనోత్సవాలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని శివ్వంపేట సబ్ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని డీజే (DJ) మరియు సౌండ్ సిస్టమ్ నిర్వాహకులకు పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. అదేవిధంగా వారందరినీ బైండోవర్ చేయడం జరిగింది
ఉత్సవాలు, శోభాయాత్రల సమయంలో సుప్రీంకోర్టు మరియు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీజేల వినియోగంపై పూర్తి నిషేధం ఉందని ఎస్సై స్పష్టం చేశారు.

**ప్రధాన సూచనలు & హెచ్చరికలు:**

* డీజేల వాడకం నిషిద్ధం: వినాయక నిమజ్జన ఊరేగింపులలో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలకు అనుమతి లేదు. సాధారణ ధ్వని పరిమితికి లోబడి మాత్రమే సంప్రదాయ మైక్ సెట్లను ఉపయోగించాలి.
* ఆరోగ్య భద్రత: అధిక శబ్దాల వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గుండె జబ్బులు ఉన్న రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.
* చట్టపరమైన చర్యలు: నిబంధనలు ఉల్లంఘించి నిమజ్జన శోభాయాత్రలలో డీజేలు ఏర్పాటు చేస్తే సౌండ్ సిస్టమ్ సామగ్రిని సీజ్ చేయడంతో పాటు, నిర్వాహకులు మరియు సంబంధిత మండప నిర్వాహకులపై కఠిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం. * శాంతిభద్రతల పరిరక్షణ: గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలి.

గ్రామాల్లో యువత, ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటిస్తూ పండుగను ఆదర్శవంతంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఎస్సైమధుకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిజె సౌండ్ యజమాన్యం. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎస్.సి, ఎస్ టి .ల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి





**: రాష్ట్ర ఎస్ సి ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య***
**ఎస్.ఎస్.టి సబ్‌ప్లాన్ నిధులను నిర్దేశిత ప్రయోజనాలకే వినియోగించాలి**
**రోస్టర్, రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి**

భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎస్.సి.,ఎస్.టి సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగుల పదోన్నతులు, నియామకాల్లో రోస్టర్ పాయింట్ల అమలు, రిజర్వేషన్ల తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్.సి, ఎస్.టి.లకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, ముఖ్యంగా ఎస్.సి.ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను నిబంధనల ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్‌ప్లాన్ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా వారి ఆవాస ప్రాంతాలలోనే ఆయా సామాజిక వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ శాఖల్లో (Administrative Sanctions), ఇంజినీరింగ్ అనుమతులు తదితర ప్రక్రియల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పనుల అమలులో లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఆర్‌అండ్‌బీ, ఇంజినీరింగ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల పనులను నిర్దేశిత ప్రమాణాలు, నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా, మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు.ప్రజా సంక్షేమం, ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు పనిచేయాలని అన్నారు. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేద వర్గాల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు.

**సంక్షేమ మౌలిక వసతులకు ప్రాధాన్యత**

ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని చైర్మన్ సూచించారు. అవసరమైన చోట
అంగన్‌వాడీ భవనాలు, భవనాలు, మౌలిక వసతుల పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.వి.బి.జి రామ్ కింద చేపట్టే పనుల్లో
గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ కనెక్షన్, ఫ్యాన్లు, లైట్లు వంటి సౌకర్యాలు ఉండేలా చూడాలని ఆదేశించారు.
రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చేరేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**సివిల్ రైట్స్ డే సమావేశాలకు అధికారులు హాజరుకావాలి**

ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న ఎస్.సి.,ఎస్. టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) సమావేశాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీలను కమిషన్ చైర్మన్ అభినందించారు. అయితే సివిల్ రైట్స్ డే సమావేశాల్లో సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సివిల్ రైట్స్ డే సమావేశాలకు తహసీల్దార్లు, పోలీస్ శాఖ నుంచి సంబంధిత ఎస్ఐలు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా స్థాయిలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్, ఎస్పీలను కోరారు. సంబంధిత అధికారులు గైర్హాజరై వారి స్థానంలో కింది స్థాయి సిబ్బందిని పంపితే సమావేశాల ఉద్దేశం నెరవేరదని అన్నారు.
సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను కేవలం ఎస్సీ కాలనీలు, తండాలు లేదా ఒక వర్గానికే పరిమితం చేయకుండా గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉండే ప్రదేశాల్లో నిర్వహించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణ, సామాజిక గౌరవం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

**సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం**

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు అవగాహన కల్పించాలని కోరారు.విదేశీ విద్యా పథకం, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, భూమి కొనుగోలు పథకం తదితర పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. మూఢనమ్మకాలను విడనాడి విద్య, ప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి సాధించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

**రోస్టర్ విధానం తప్పనిసరిగా అమలు చేయాలి**

ప్రతి ప్రభుత్వ శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రోస్టర్ రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించి, రిజర్వేషన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని చైర్మన్ సూచించారు. నియామకాలు, పదోన్నతులు తదితర అంశాల్లో రిజర్వేషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని హెచ్చరించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో బ్యాక్‌లాగ్ ఖాళీలు ఉన్నట్లయితే వాటికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఆదేశించారు.

**పేద ఎస్సీల భూములకు మౌలిక వసతులు**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి అనుసూచిత్ అభ్యుదయ యోజన (PMAJAY) పథకం కింద పేద ఎస్సీ వర్గాలకు కేటాయించిన రెండు ఎకరాల వరకు ఉన్న భూమి కొనుగోలు పథకం కింద కొనుగోలు చేసిన భూములకు బోర్‌వెల్స్, పంపు సెట్లు, విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ఎం.పి.డి.ఓ ల ద్వారా ఎస్.సి.కార్పొరేషన్ ఈ.డి. కివెంటనే పంపించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.
ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ కేసులకు సంబంధించిన పరిహారం, అంతర్‌కుల వివాహ ప్రోత్సాహకం, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ తదితర పథకాలకు జిల్లాలో అవసరమైన నిధులు, పెండింగ్ అంశాల వివరాలను జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని రిపోర్ట్ పంపించాలని సూచించారు
సెప్టెంబర్ 22న ముఖ్యమంత్రితో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ అంశాలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.
ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరించాలిఎస్సీ, ఎస్టీల సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని చైర్మన్ కోరారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలతో మర్యాదగా, గౌరవంగా వ్యవహరించాలని ఎస్పీని కోరారు.
ఫిర్యాదుదారులను కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా తెలుసుకుని, చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటే బాధితుల్లో పోలీసు వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు.

**శాఖల వారీగా సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష**

సమావేశంలో ముందుగా వివిధ శాఖల జిల్లా అధికారులు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కమిషన్ సభ్యులకు వివరించారు.జిల్లా పోలీస్ శాఖ పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన 22 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. వాటిని వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల అడ్మిషన్లు, వారికి కల్పిస్తున్న వసతుల వివరాలను అధికారులు తెలిపారు.
జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్యలక్ష్మి పథకం, పోక్సో బాధితులకు అందిస్తున్న సహాయ సహకారాలు, వికలాంగులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి సంబంధిత అధికారి వివరించారు. జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి, ముఖ్య ప్రణాళిక అధికారి తమ శాఖల్లో ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తున్న పథకాలు, వాటి పురోగతిని కమిషన్ సభ్యులకు వివరించారు.
మెప్మా, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, వివిధ మున్సిపాలిటీల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కార్మికులకు అమలు చేస్తున్న బీమా సదుపాయాల గురించి చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కార్మికులకు వేతనాలను సకాలంలో చెల్లించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి.బి.జీ. రామ్‌జీ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు అందించిన జాబ్ కార్డులు, వారికి కల్పించిన పని దినాలకు సంబంధించిన వివరాలను అధికారులు వివరించారు. జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కూడా అధికారులు వివరించారు.

**డి.వి.ఎం.సి సభ్యుల సూచనలు**

సమావేశంలో పాల్గొన్న డీవీఎంసీ సభ్యులు ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమగ్ర చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అట్రాసిటీ కేసుల గణాంకాలు, పెండింగ్ పరిహారం, పోక్సో కేసుల వివరాలను 2014 నుంచి ప్రామాణిక రూపంలో అందించాలని కోరారు.
వైద్య విద్యలో నకిలీ ధ్రువపత్రాలు, కేటగిరీ మార్పులపై విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని, అట్రాసిటీ కేసులో మృతుడి కుటుంబానికి ఉద్యోగం కల్పించడం, ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణ సహాయం పెంపు, సబ్‌ప్లాన్ నిధుల సమర్థ వినియోగంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా పురోగతిపై తదుపరి సమావేశంలో నివేదిక సమర్పించాలని కోరారు.చివరగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమావేశానికి హాజరైన పిటిషనర్ల నుంచి వారి సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను స్వీకరించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో నిర్మల, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత,, జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్ లు,పబ్లిక్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు,ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, పిటిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా

**దౌల్తాబాద్, సెప్టెంబర్ 17 (వుదయం):**

విశ్వకర్మ జయంతి వేడుకలను రాయపోల్ మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొని విశ్వకర్మ భగవానుడిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. విశ్వకర్మ సంప్రదాయంలో మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అనే పంచబ్రహ్మలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. వీరికి అనుసంధానంగా విశ్వకర్మ సమాజంలో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, స్వర్ణకారి అనే ఐదు ప్రధాన వృత్తులు కొనసాగుతున్నాయని తెలిపారు.కమ్మరి ఇనుముతో వ్యవసాయ పనిముట్లు, ఇతర లోహ వస్తువులను తయారు చేస్తారని, వడ్రంగి కలపతో వివిధ రకాల వస్తువులు, నిర్మాణ సామగ్రిని రూపొందిస్తారని తెలిపారు. కంచరి రాగి, కంచు, ఇత్తడి వంటి లోహాలతో వస్తువులను తయారు చేస్తారని, శిల్పులు రాతితో విగ్రహాలు, శిల్పకళా రూపాలను చెక్కుతారని పేర్కొన్నారు. స్వర్ణకారులు బంగారంతో ఆభరణాలను తయారు చేస్తూ తమ కళానైపుణ్యాన్ని తరతరాలుగా కొనసాగిస్తున్నారని తెలిపారు.తరతరాలుగా సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజ నిర్మాణంలో విశ్వకర్మలు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సంప్రదాయ చేతివృత్తులను పరిరక్షించడంతో పాటు యువతకు ఆధునిక నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వకర్మల ఐక్యతను మరింత బలోపేతం చేసుకుని వృత్తుల అభివృద్ధికి, సమాజ ప్రగతికి సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు బ్రహ్మచారి, సంతోష్‌చారి, సుదర్శన్‌చారి, బాల్‌చారి, నరసింహ చారి, రాజుచారి పాల్గొన్నారు.




# సదాశివపేటలో వైభవంగా విశ్వకర్మ జయంతి: ఎమ్మెల్యే తనయుడు చింతా సాయినాథ్‌కు ఘన సన్మానం

**సృష్టికర్త విశ్వకర్మ భగవానుడి సేవలు చిరస్మరణీయం: చింతా సాయినాథ్**

**సదాశివపేట సెప్టెంబర్ 17 (వు దయం ):**

సదాశివపేట పట్టణంలో శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు చింతా సాయినాథ్ విచ్చేసారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చింతా సాయినాథ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



**ఈ సందర్భంగా చింతా సాయినాథ్ మాట్లాడుతూ:**

సృష్టికి మూలకారకుడైన విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.సమాజ నిర్మాణంలో శ్రమజీవులు, చేతివృత్తుల వారి కృషి ఎంతో కీలకమైనదని కొనియాడారు.
ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మెదక్ శ్రీనివాస్, అశోక్, నగేష్, స్వర్ణకారుల సంఘం సభ్యులతో పాటు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన సిరిసిల్ల రాజయ్య



**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 17 (వుదయం బ్యూరో):**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకమైన, సంక్షేమంతో కూడిన ప్రజా పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య అన్నారు.తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.
పతాకావిష్కరణకు ముందు తెలంగాణ తల్లి, మహాత్మా గాంధీ, డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వెనుక ప్రజల సుదీర్ఘ పోరాటం, ఉద్యమకారుల త్యాగాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువకూడదని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ మెరుగైన పాలన అందించడం ద్వారా అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో అమలు చేస్తూ తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి లబ్ధిదారుడి వరకు చేరినప్పుడే ప్రజా పాలనకు సార్థకత చేకూరుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ ల కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించాలని, ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికార యంత్రాంగానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.ఈ వేడుకల్లో తెలకపల్లి

# గూడెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ఎంబీబీఎస్ సీటు సాధించిన సలీమా



**గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి**

**చిన్నంబావి మండలం 17 ( వుదయం రిపోర్టర్ )**

చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన విద్యార్థి పింజరి సలీమ తండ్రి పింజరి పెద్ద ఖాసీం కూతురు నీట్ 2026 లో 421 మార్కులు సాధించి నోవ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ కాలేజీ హైదరాబాద్ నందు ఎంబీబీఎస్ సీటు సాధించడము జరిగింది. ఈ విద్యార్థిని గూడెం గ్రామ సర్పంచ్ కొత్త వెంకట్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి శాలువతో సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ మన గూడెం గ్రామానికి చెందిన పేద కుటుంబంలో పుట్టిన ఆడబిడ్డ పట్టుదలతో, స్వయం కృషితో ఎంబీబీఎస్ సీటు సాధించడము ఎంతో గర్వకారణం, అదే విధంగా మిగతా గ్రామంలోని విద్యార్థులకు ఆదర్శ ప్రాయం. ఇక ముందు కూడా గ్రామంలో సలీమ ను ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు శాలువా కప్పి సత్కరించారు.

# హమారా ప్రసాద్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి



**- రాయపోల్ పోలీస్‌స్టేషన్‌లో దళిత ప్రజా సంఘాల ఫిర్యాదు.**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 17 (వుదయం):**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ కార్యాలయం నచ్చిన పేరు పెట్టు అన్ని ప్రభుత్వం అంబేద్కర్‌ను కించపరిచేలా 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రచించిన హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోని దేశద్రోహం కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రాయపోల్ పోలీస్టేషన్‌లో ఎస్ఐ కె.మానసకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ దేశ ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అలాంటి మహానేతపై అభ్యంతరకరమైన రీతిలో పుస్తకం రాయడం, ప్రచారం చేయడం వల్ల దళిత, బహుజన వర్గాల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు. హమారా ప్రసాద్‌పై విచారణ జరిపి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, వివాదాస్పదంగా పేర్కొంటున్న పుస్తకంపై కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ చరిత్ర, రాజ్యాంగ విలువలను వక్రీకరించే ప్రయత్నాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు కొత్తపల్లి ఉపసర్పంచ్ స్వామి, సొక్కం స్వామి, బాలకృష్ణ, నవీన్, కరుణాకర్, మధుసూదన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాని పరామర్శ

**సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్**

**వెల్దండ సెప్టెంబర్ 17 (వు దయం):**

వెల్దండ మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన వసంత (40) అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి, పోతేపల్లి సర్పంచ్ తగుళ్ల కొండల్ యాదవ్ గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అధైర్య పడకూడదు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎగిరి శెట్టి పద్మ శివకుమార్, ఆంజనేయులు, వరుణ్ పాల్గొన్నారు.



# రాయపోల్ మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 17(వుదయం):**

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానం ఉందని పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైన చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తోంది.

ఈ సందర్భంగా రాయపోల్ మండల వ్యాప్తంగా గురువారం ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యం ప్రజల ఆకాంక్షలు, హక్కులు, సంక్షేమమే పాలనకు కేంద్రబిందువుగా ఉండాలనే భావనను ప్రజా పాలన దినోత్సవం చాటిచెబుతుందని అధికారులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేసిన మహనీయులు, చారిత్రక పోరాటాల్లో ప్రాణత్యాగం చేసిన యోధుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవడంతో పాటు ప్రజలకు జవాబుదారీగా పాలన అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రజా పాలన లక్ష్యాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణమోహన్, ఎస్ఐ కె. మానస, ఆయా గ్రామాల సర్పంచులు, ఉపాధ్యాయులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేటకు రైల్వే మోక్షం ఎప్పుడు....?

**దశాబ్దాల నిరీక్షణకు తెర ఎప్పుడు...?**
**రైల్వే కోసం పోరాడిన తరం వృద్ధాప్యంలోకి... మూడో తరం పట్టాల కోసం ఎదురుచూపుల్లో...**

**నారాయణపేట సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**



రైలు కోసం దరఖాస్తులు పెట్టిన చేతులు ఇప్పుడు కర్ర పట్టుకున్నాయి.. రైల్వే కోసం పోరాడిన యువకులు వృద్ధులయ్యారు.. అప్పట్లో విన్న హామీలనే నేటి తరం కూడా వింటోంది. తరాలు మారుతున్నా నారాయణపేట రైల్వే కోసం ఎదురుచూపులు మాత్రం మారడం లేదు. వికారాబాద్-పరిగి-కొడంగల్-నారాయణపేట-మక్తల్ మీదుగా కృష్ణా వరకు రైలు మార్గం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ దశాబ్దాలుగా కొనసాగుతోంది. రైల్వే వస్తే జిల్లా అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. అయితే ఇప్పటికీ ఆ ఆశ పట్టాలెక్కలేదు.

**సర్వేలు.. సమీక్షలు.. ప్రతిపాదనలు.. మరి పట్టాలు ఎప్పుడు..?**

వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్‌పై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రైల్వే అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. 2025 జూలైలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి వికారాబాద్-కృష్ణా మార్గానికి వందశాతం కేంద్ర నిధులు ఇవ్వాలని కోరారు. సుమారు 122 కిలోమీటర్ల ఈ మార్గానికి రూ.2,677 కోట్ల అంచనా వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తావించింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం రైల్వే అధికారులతో సమీక్షలు నిర్వహించి పనులను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించింది. 2025 నవంబర్‌లో కొడంగల్ పర్యటనలోనూ ఈ రైలు మార్గం దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, పనులు త్వరలో ప్రారంభం అవుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అయితే ప్రజల ఎదుట ఇప్పుడు నిలిచిన అసలు ప్రశ్న ఒక్కటే.. ఇన్ని ప్రకటనలు, సమీక్షలు, ప్రతిపాదనల తర్వాత ప్రాజెక్టు నిర్మాణం ఏ దశకు చేరింది? డీపీఆర్ ఎప్పుడు పూర్తవుతుంది? మంజూరు ఎప్పుడు లభిస్తుంది? నిధులు ఎప్పుడు విడుదలవుతాయి? పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి?

**రైల్వే కోసం పోరాడిన తరం వృద్ధాప్యంలోకి..**

నారాయణపేటకు రైల్వే కోసం ఎన్నో ఏళ్లుగా ప్రజా సంఘాలు, వివిధ వర్గాలు ఉద్యమాలు చేస్తూనే ఉన్నాయి. అప్పట్లో రైల్వే కోసం తిరిగిన పలువురు ఇప్పుడు వృద్ధాప్యంలోకి చేరుకున్నారు. మరి కొందరు తాము కలలుగన్న రైలు కూత వినకుండానే కాలం చేశారు. అయినా వారి ఆశ మాత్రం తర్వాతి తరాలకు బదిలీ అవుతూనే ఉంది. ఒకప్పుడు పెద్దల డిమాండ్‌గా ఉన్న రైల్వే.. ఇప్పుడు యువత భవిష్యత్తు ప్రశ్నగా మారింది. మా తరంలో రైలు వస్తుందని అనుకున్నాం.. రాలేదు. కనీసం మా పిల్లల తరంలోనైనా నారాయణపేట నుంచి రైలు ఎక్కాలి అనే భావన వృద్ధుల్లో కనిపిస్తోంది. మరోవైపు యువత మాత్రం ఇంకెంత కాలం?అంటూ ప్రశ్నిస్తోంది.

**పాలమూరులో మారుతున్న రైల్వే దృశ్యం.. పేటకు మాత్రం ఎదురుచూపులేనా..?**

తెలంగాణలో పలు జిల్లాలకు ఉన్న రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచే డబ్లింగ్, మల్టీట్రాకింగ్ పనులతో పాటు కొత్త మార్గాల కోసం సర్వేలు, ప్రతిపాదనలు కొనసాగుతున్నాయి. రైల్వే మౌలిక వసతుల విస్తరణకు సంబంధించిన చర్యలు వివిధ ప్రాంతాల్లో ముందుకు సాగుతున్న వేళ నారాయణపేటకు మాత్రం కొత్త మార్గం కోసం దశాబ్దాల నిరీక్షణ కొనసాగుతోంది. రైల్వే ప్రాజెక్టుల మంజూరులో ట్రాఫిక్ అంచనాలు, ఆర్థిక సాధ్యాసాధ్యాలు, కనెక్టివిటీ అవసరం, రద్దీ, సామాజిక-ఆర్థిక ప్రయోజనాలు, నిధుల లభ్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్రం చెబుతోంది. మరి ఈ ప్రమాణాల్లో నారాయణపేట అవసరానికి ఎంత ప్రాధాన్యం దక్కుతోంది? వెనుకబడిన ప్రాంతాలకు రవాణా కనెక్టివిటీ కల్పించడం ద్వారా కలిగే సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను ఎలా అంచనా వేస్తున్నారు? అనే ప్రశ్నలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

**రైల్వే వస్తే మారేది రవాణా మాత్రమే కాదు.. జిల్లా ఆర్థిక ముఖచిత్రం**

నారాయణపేటకు రైలు మార్గం ఏర్పడితే ప్రయాణ సౌకర్యంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, వాణిజ్యం, పరిశ్రమలు, విద్య, ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం పెరిగే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. మార్కెట్లకు చేరుకోవడం సులభమవడంతో రైతులకు ఉపయోగం కలుగుతుంది. సరుకు రవాణాకు కొత్త మార్గం ఏర్పడుతుందని వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి. పారిశ్రామిక అభివృద్ధికి రవాణా కనెక్టివిటీ కీలకమని రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు సందర్భాల్లో పేర్కొంది. అందుకే నారాయణపేట ప్రజలు రైల్వేను కేవలం ప్రయాణ సౌకర్యంగా కాకుండా రైలు ఎక్కేందుకు కావాల్సిన సౌకర్యం కాదు.. జిల్లా భవిష్యత్తుతో ముడిపడిన మౌలిక వసతి.

**వివక్ష ఎందుకు అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిందేనా..?**

నారాయణపేటకు రైల్వే ఆలస్యంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రాజెక్టు ఆలస్యానికి రాజకీయ కారణాలున్నాయని నిర్ధారించే ఆధారం లేకపోయినా.. వివిధ ప్రభుత్వాల హామీలు, వరుసగా జరుగుతున్న సర్వేలు, సమీక్షలు, ప్రతిపాదనల మధ్య నిర్మాణానికి స్పష్టమైన తేదీ లేకపోవడం వల్ల నారాయణపేటకు ప్రాధాన్యం ఎందుకు ఆలస్యం అవుతోంది? అనే ప్రశ్న మాత్రం బలంగా వినిపిస్తోంది. ఈ అనుమానాలకు కేంద్ర రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టు ప్రస్తుతం ఏ దశలో ఉంది? ఎక్కడ పెండింగ్‌లో ఉంది? తదుపరి నిర్ణయం ఎవరి పరిధిలో ఉంది? నిధుల విషయంలో ఏ నిర్ణయం జరిగింది? పనులు ప్రారంభించడానికి ఇంకా ఎలాంటి అనుమతులు అవసరం? వంటి అంశాలను ప్రజల ముందుంచాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**హామీలు కాదు.. కార్యాచరణ కావాలి..**

నారాయణపేట ప్రజలు మరోసారి కొత్త హామీ కోసం ఎదురుచూడడం లేదు. దశాబ్దాలుగా వింటున్న ప్రకటనలకు బదులుగా ప్రాజెక్టు పురోగతిపై స్పష్టమైన కార్యాచరణ కోరుతున్నారు. సర్వే ఎప్పుడు పూర్తవుతుంది, డీపీఆర్ ఎప్పుడు సిద్ధమవుతుంది, ప్రాజెక్టు మంజూరు ఎప్పుడు, నిధులు ఎప్పుడు, పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి అన్న దానిపై స్పష్టత రావాలని కోరుతున్నారు. ఎందుకంటే సర్వే రైలును నడపదు..డీపీఆర్ రైలును నడపదు. ప్రకటన రైలును నడపదు. పట్టాలే రైలును నడిపిస్తాయి. ఒక తరం ఎదురుచూసింది. మరో తరం వృద్ధాప్యంలోకి వెళ్లింది.. మూడో తరం ప్రశ్నిస్తోంది.

# ఇళ్ల స్థలాల సమస్యను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లిన సీనియర్ జర్నలిస్ట్



**నారాయణపేట టౌన్ సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కేంద్రం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కేటాయింపు అంశాన్ని మన తెలంగాణ దినపత్రిక సీనియర్ రిపోర్టర్ సంజీవ ప్రకాష్ మంత్రి వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇండ్ల స్థలాల సమస్యను ప్రధానంగా ప్రస్తావిస్తూ, ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు స్వంత ఇల్లు అనేది ఇప్పటికీ కలగానే ఉందని, ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇండ్ల స్థలాల కేటాయింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంజీవ ప్రకాష్ కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలతో పాటు వారు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.జర్నలిస్టుల సమస్యలను మంత్రి వాకిటి శ్రీహరి సానుకూలంగా విని, ఇండ్ల స్థలాల అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు సంజీవ ప్రకాష్ సీనియర్ జర్నలిస్ట్ తెలిపారు. అంతేకాకుండా త్వరలో హైదరాబాద్‌కు కలిసి రావాలని మంత్రి సూచించినట్లు పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో కోతుల బెడద తప్పిస్తున్న మాజీ జెడ్పిటిసి




**వుదయం న్యూస్ శివ్వంపేట సెప్టెంబర్ 17....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో నేటి నుండి కోతులను పట్టివేత. శివ్వంపేట మండల కేంద్రంలో రోజురోజుకు పెరిగిపోతున్న కోతుల బెడద వల్ల ప్రజలు ఎంతగానో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇట్టి విషయమై డైనమిక్ యంగ్ లీడర్ ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా చొరవతో తన సొంత కష్టార్జితంతో గ్రామంలోని కోతులని పట్టివేసి వాటిని 600 కిలోమీటర్ల దూరంలో అడవి ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ పబ్బ మహేష్ గుప్తా ఏ మాట అయితే ఇస్తారో మాట ప్రకారం తూచా తప్పకుండా పని అయి తీరుతుందని. నిత్యం ఆయన ప్రజలతో ఉంటూ ప్రజల కష్టాలలో భాగస్వామిగా అవుతూ సేవలందియడం ఆయనకి ఆయనే సాటి గత సర్పంచ్ ఎలక్షన్లో మన గ్రామంలో కోతుల బెడద లేకుండా చేస్తా అని చెప్పడం జరిగింది. అదే మాట ప్రకారం కోతులను పట్టియడం జరుగుతుందని మేము ఎల్లవేళలా ఆయనకు రుణపడి ఉంటామని వారు తెలిపారు. కోతుల వలన ప్రజలు ఇబ్బంది పడడం ఇంత అంత కాదని పొలాలలో పంట వేస్తే పంటను పాడు చేయడం. దుకాణానికి వెళ్లి సరుకులు తెస్తే చేతిలో నుండి లాక్కెళ్ళడం. పిల్లలను కలవడం ఇలా అనేక ఇబ్బందులు ఉండడం జరుగుతుందని ఇది గమనించి కోతులను మహేష్ గుప్తా ముందుకు వచ్చి పట్టియడం జరుగుతుందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజపేట వెంకటేష్. ఉప సర్పంచ్ ఈసు గారి మల్లేష్. మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్. గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గల లక్ష్మీ నరసయ్య. గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యు. బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం పి జి యువసేన సభ్యులు తదితరులు పాల్గొని కోతులను దగ్గరుండి పట్టియడం జరిగింది.

# ఉత్తనూరు పాఠశాలలో ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన



**అయిజ సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

ఉత్తనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛ హై సేవ, ఈకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. సోమశేఖర్ రెడ్డి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు వీరన్న విద్యార్థినీ విద్యార్థులకు ఘన వ్యర్థాలను వేరు చేసి, సక్రమంగా నిర్వహించే విధానాలను వివరించారు. తడి చెత్తను ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలో, పొడి చెత్తను నీలం రంగు చెత్త బుట్టలో, వైద్య సంబంధిత వ్యర్థాలను నలుపు రంగు చెత్త బుట్టలో, పారిశుధ్య వ్యర్థాలను ఎరుపు రంగు చెత్త బుట్టలో వేయాలని సూచించారు.

కార్యక్రమంలో భాగంగా వ్యర్థాల నిర్వహణ, ఓజోన్ పరిరక్షణ దినోత్సవం అంశాలపై విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల వేరు చేయడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.

# విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**పటాన్‌చెరు (వుదయం):**

పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ ఎమ్మెల్యేకు ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు సమర్పించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక సత్కారం నిర్వహించి అమ్మవారి దివ్య అనుగ్రహాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, కనకదుర్గమ్మ అమ్మవారి కృపాకటాక్షాలు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారి ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న ఆంజనేయులు గౌడ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



**సంగారెడ్డి వుదయం**

ఇటీవల అనారోగ్యానికి గురైన మరెపల్లి ఆంజనేయులు గౌడ్‌ను సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పరామర్శించారు.ఆంజనేయులు గౌడ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ఆయనను కలిసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులతో కూడా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ CDC చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మల్ల గౌడ్, అంజి రెడ్డి, అరవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాం రావు, ధనగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 18న గద్వాల గడ్డపై బీసీ సింహ గర్జన

**42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నా, దీక్ష**

**గద్వాల సెప్టెంబర్ 17 (వుదయం కరస్పాండెంట్)**



గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద ఈ నెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 9.30 గంటలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు చట్టసభల్లో కేంద్ర ప్రభుత్వం బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌తో ధర్నా, దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ బీసీ సంక్షేమం, అభివృద్ధి సలహాదారు వి. హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాజకీయ, సామాజిక స్థాయిలో డిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను శాసనసభలో ఆమోదించిన నేపథ్యంలో, వాటికి చట్టబద్ధత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా, దీక్ష చేపడుతున్నట్లు వెల్లడించారు.కార్యక్రమానికి గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు, శాసనసభ్యులు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, మున్సిపల్, మార్కెట్ యార్డు, పీఏసీఎస్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, బీసీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు



**నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి**

**చిన్నంబావి మండలం 17 ( వుదయం రిపోర్టర్ )**

చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండల యువకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రధాని మోదీ దేశ అభివృద్ధికి చేస్తున్న కృషిని మరియు వికసిత్ భారత నిర్మాణంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర చాలా ముఖ్యదాయకం, ప్రధాని నరేంద్ర మోదీని స్ఫూర్తిదాయకంగా తీసుకొని యువత దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కార్యక్రమంలో పాల్గొన్న యువకులు పిలుపునిచ్చారు. అనంతరం దేశ ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, కన్వీనర్ సంపత్ కుమార్, కో కన్వీనర్ గోపి నాయుడు, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జింకల కిరణ్ కుమార్, మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి భగవాన్, సీనియర్ నాయకులు డి నారాయణ, కోళ్ల అంజనేయులు బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగూర్ కెనాల్ , పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17:వుదయం.**

జిల్లాలో నీటిపారుదల పనులు, వ్యవసాయ రంగానికి నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, సంక్షేమ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం ,సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత శాఖల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులు, డ్యామ్‌ల భద్రత, తనిఖీ నివేదికలు, నేషనల్ డ్యామ్ సేఫ్టీ నివేదికలపై సమీక్షించారు. సింగూర్ కెనాల్, పెద్దరెడ్డిపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పంటలు సాగు చేసిన రైతులకు సాగునీటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.నీటిపారుదల పనులకు ఇసుక కొరత రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే సమస్యలను ముందుగానే అంచనా వేసి జిల్లాలో అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ కొరత తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సాగునీరు, తాగునీరు, నీటి నిల్వలు, చేపట్టిన పనుల పురోగతికి సంబంధించిన అంశాలపై శాఖల వారీగా సమగ్ర నివేదికలు సమర్పించాలని సూచించారు. అందోల్ నియోజకవర్గంలో పోస్ట్ మెట్రిక్ కళాశాల బాలికల వసతిగృహం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు అవసరమైన అదనపు సౌకర్యాలు, వసతిగృహాల పరిస్థితులను పరిశీలించి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు విద్యావతి, జైభీమ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ అఖిలేష్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రైతులకు మొదలైన కరెంట్ కష్టాలు



**సబ్ స్టేషన్ వద్ద రైతుల మహా ధర్నా................**
**రైతులకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి.............**

**పెద్ద శంకరంపేట సెప్టెంబర్ 17 (వుదయం ) ప్రతినిధి**

మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ మండలంలో వ్యవసాయానికి విద్యుత్ కోతలు తీవ్రం కావడంతో గురువారం నాడు రైతన్నలు తీవ్ర ఆగ్రహంతో రోడ్డెక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని, కొన్ని గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తుండడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పేటలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నాలు, రోడ్డు దిగ్బంధనలు చేపట్టారు. ప్రస్తుతం వరి, పత్తి తదితర పంటలకు నీళ్లు తీవ్రంగా అవసరమున్న సమయమని అయితే అధికారులు ముందస్తు సమాచారం లేకుండానే గంటల తరబడి విద్యుత్ కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు .రాత్రి వేళలో ఎప్పుడు కరెంటు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక పొలాల వద్ద పాములు ,తేళ్లకు భయపడుతూ జాగారాలు చేయాల్సి వస్తుందని రైతులు వాపోయారు. తక్కువ వోల్టేజి రావడం వల్ల మోటార్లు స్టార్టర్లు కాలిపోయి వేల రూపాయల నష్టం వాటిల్లోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చినా తీరా అధికారంలోకి వచ్చాక కనీసం 8 నుంచి 10 గంటల వరకు కూడా సరిగ్గా కరెంటు ఇవ్వడం లేదని బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. ధర్నా ప్రదేశాలకు చేరుకొని రైతులకు మద్దతు తెలిపిన ప్రతిపక్ష నేతలు తక్షణమే 24 గంటల ఉచిత విద్యుత్తు పునరుద్ధంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పేట విద్యుత్ అధికారి శ్యాంసుందర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**



మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గురువారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజా పాలనలో పారదర్శకత, సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ, సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 50,314 మంది లబ్ధిదారులు శస్త్రచికిత్సల ద్వారా ప్రయోజనం పొందగా, ఇందుకోసం ప్రభుత్వం రూ.145.79 కోట్లు ఖర్చు చేసిందన్నారు.చేయూత పింఛన్ల కింద వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు తదితరులకు జిల్లాలో 94,176 మందికి ప్రతి నెల రూ.23 కోట్ల పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు.

# రామ్ మందిర్ గణపతి వేడుకల్లో అలరించిన సంగీత విభావరి



**భక్తి గీతాలతో ఆకట్టుకున్న సినీ నేపథ్య గాయకులు**
**డోలక్ వాయిస్తూ భజన పాటలు పాడిన జగ్గారెడ్డి**

**సంగారెడ్డి వుదయం :**

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి రాంనగర్ రామ్ మందిర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన సంగీత విభావరి భక్తులను విశేషంగా అలరించింది. ప్రముఖ సినీ నేపథ్య గాయకులు భక్తి గీతాలు ఆలపించడంతో రామ్ మందిర్ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి. గురువారం తెల్లవారుజాము వరకు సంగీత విభావరి అట్టహాసంగా కొనసాగింది. కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి గీతాలను ఆస్వాదించారు. కార్యక్రమంలో జగ్గారెడ్డితో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, జయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తండాలను అభివృద్ధి చేసింది భారాస ప్రభుత్వమే

**తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

**(సెప్టెంబర్ 17, బషీరాబాద్, వుదయం)**

గిరిజన తండాలను గుర్తించి, అభివృధి చేసినా ఘనత తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. గురువారం బషీరాబాద్ , తౌర్య నాయక్ తండాలను పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఉన్నతీకరించింది భారాస ప్రభుత్వమేనని గుర్తు చేశారు. తండాల అభ్యున్నతే లక్ష్యంగా నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రోడ్లు, తాగునీటి సదుపాయాలు కల్పించానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి చందర్, మండల అధ్యక్షులు రాజు ( నర్సిరెడ్డి),మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్,సర్పంచ్ పాండురంగ రెడ్డి,ఉలగప్ప, అనంతయ్య గౌడ్ మధుసూదన్ రెడ్డి,శివ నాయక్,శ్రీనివాస్ చవన్, ప్రవీణ్ కుమార్,ఎండి బాలసాబ్,జమీర్, నర్సింలు,తహేర్ బాండ్.,అనంతయ్య,మహిళలు తాండ వాసులు పాల్గొన్నారు.



# ఈనాడు ప్రతిభా పాటవ పోటీల్లో యశ్మిత సత్తా



**కోహీర్ , సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

ఈనాడు నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో.కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామానికి, చెందిన. బడే . యశ్మిత ప్రతిభ చాటింది.వ్యాసరచన విభాగంలో ప్రథమ స్థానాన్ని సాధించి మొదటి బహుమతిని కైవసం చేసుకుంది."సమాజంపై ఎల్‌నినో ప్రభావం" అనే కీలక అంశంపై యశ్మిత వ్యాసాన్ని రచించింది.ఎల్‌నినో ప్రభావం సమాజం, వాతావరణం, వ్యవసాయంపై చూపే ప్రభావాలను వివరించింది. అంశంపై అవగాహనతో పాటు తన రచనా ప్రతిభను చక్కగా ప్రదర్శించింది.పోటీలో పాల్గొన్న పలువురు విద్యార్థుల నుంచి యశ్మితకు గట్టి పోటీ ఎదురైంది.అయినప్పటికీ తన ప్రతిభతో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది.

ఈ విజయం పట్ల విద్యార్థిని యశ్మిత ఆనందం వ్యక్తం చేసింది.యశ్మితను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు అభినందించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఇలాంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.యశ్మిత సాధించిన ఈ విజయం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచింది.ప్రతిభతో పాటు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా యశ్మితకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తా



*** వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
*** ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు**

**తాండూరు సెప్టెంబర్ 17 వుదయం ప్రతినిధి**

విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తానని, వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని బ్రహ్మంగారి గుట్టలో నిర్వహించిన శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వకర్మ సమాజ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సమాజం అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సమాజ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు, నాయకులు, సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల అభ్యున్నతికి అండగా ఉంటా



**తాండూరు సెప్టెంబర్ 17వుదయం ప్రతినిధి:**

విశ్వకర్మల అభ్యున్నతికి, వారి ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం తాండూరులో శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ సమాజ సోదరులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. దేవాలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారంఅనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో విశ్వకర్మల కోసం మూడు ఎకరాల స్థలాన్ని రూ.10 లక్షల సొంత నిధులతో ఇప్పించినట్లు గుర్తు చేశారు. విశ్వకర్మ దేవాలయ నిర్మాణంతో పాటు ప్రధాన రహదారి నుంచి దేవాలయం వరకు రోడ్డు నిర్మాణం, అవసరమైన ప్రహరీ గోడ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు తాను ఎల్లవేళలా ముందుంటానని హామీ ఇచ్చారు.విశ్వకర్మలు రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గత సేవలను కొనియాడిన సంఘం నాయకులుతాండూరు విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షుడు కరణం పురుషోత్తం రావు, సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి మాట్లాడుతూ.. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి విశ్వకర్మ సమాజానికి అందించిన సేవలను కొనియాడారు. దేవాలయ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, రాజకుమార్, శ్రీనివాసచారి, మధులత తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ సాగుపై దృష్టి పెట్టాలి



**బిజినపల్లి, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి):**

ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు తక్కువగా ఉన్నాయని, దీంతో రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, ఆ సమయంలో ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని రావె విద్యార్థులు సూచించారు.గురువారం మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో రావె విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల పంటలపై దృష్టి పెట్టాలని, అదేవిధంగా సోలార్ యూనిట్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం వంటి వాటిపై దృష్టి సారించడం ద్వారా లాభాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరా వెంకట రాములు గౌడ్, పంచాయతీ కార్యదర్శి పవిత్ర, మాజీ సర్పంచ్ కావలి వెంకటయ్య, వార్డు మెంబర్ శ్రీకాంత్, రావె విద్యార్థులు అఖిల, ఆసియా, భవాని, పుష్పలత, సౌజన్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**



భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎస్.సి.,ఎస్.టి సబ్‌ప్లాన్ నిధుల వినియోగం, ఉద్యోగుల పదోన్నతులు, నియామకాల్లో రోస్టర్ పాయింట్ల అమలు, రిజర్వేషన్లు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్,కొంకటి లక్ష్మీనారాయణలతో కలిసి జిల్లా అధికారులతో ఎస్.సి, ఎస్.టి.లకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్.సి.ఎస్.టి సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను నిబంధనల ప్రకారం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సబ్‌ప్లాన్ నిధులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు మళ్లించకుండా వారి ఆవాస ప్రాంతాలలోనేఆయా సామాజిక వర్గాల సంక్షేమం, అభివృద్ధికే వినియోగించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఇంజినీరింగ్ అనుమతులు తదితర ప్రక్రియల్లో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.పనుల అమలులో లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు చోటుచేసుకుంటే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు ఇంజనీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఆర్అండ్‌బీ, ఇంజినీరింగ్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ తదితర శాఖల పనులను నిర్దేశిత ప్రమాణాలు, నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు సానుకూలంగా, మానవతా దృక్పథంతో స్పందించాలని కోరారు. ప్రజా సంక్షేమం, ప్రజా సేవకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అధికారులు పనిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి. జానకి, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, డీఆర్వో నిర్మల, జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి సునీత,, జిల్లా అధికారులు, ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు,మున్సిపల్ కమిషనర్ లు,పబ్లిక్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు,ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, పిటిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని

*** తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**
*** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా**

*** యాలాల సెప్టెంబర్ 18 వుదయం ప్రతినిధి :-**



వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని వినాయక నిమజ్జనం చేయడానికి యాలాల మండల పరిధిలోని కోకట్ గ్రామ సమీపంలో గల కాగ్న నది ప్రాంతాన్ని గురువారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రాతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ సంవత్సరం వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జనం చేసే స్థలంలో గట్టి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చిన్నపిల్లలను వాగువద్దకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలురు నిమజ్జన స్థలానికి రాకుండా అధికారులే వినాయకుల నిమజ్జనం చేయాలని తెలిపారు. విద్యుత్ అధికారులు నిమజ్జనం అయిపోయేంతవరకు నిరంతరం విద్యుత్ ఉండే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ సిబ్బంది నిమర్జనం ఏర్పాట్లను చూడాలన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం స్థలంలో గుంపులు గుంపులుగా ఉండకుండా నిమర్జనం చేసిన వెంటనే పక్కకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ తాండూరు ఆర్డీవో అనిత, తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య, పట్టణ సీఐ యాలాల ఎస్సై విటల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బీసీ హక్కుల కోసం గద్వాలలో సమర శంఖం!

*** 42 శాతం రిజర్వేషన్ల కోసం 18న భారీ ధర్నా, దీక్ష**

**గద్వాల సెప్టెంబర్ 17 (వుదయం బ్యూరో)**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 18న గద్వాల గడ్డపై భారీ ధర్నా, దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి తెలిపారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. ఈ నెల 18న ఉదయం 9.30 గంటలకు గద్వాల పట్టణంలోని వైఎస్ఆర్ చౌరస్తా వద్ద బీసీ హక్కుల కోసం ధర్నా, దీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు చట్టసభల్లో బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.42 శాతం రిజర్వేషన్ల కోసం గళం తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై రాజకీయ, సామాజిక స్థాయిలో డిమాండ్ కొనసాగుతున్న నేపథ్యంలో గద్వాల వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. బీసీలకు సామాజిక న్యాయం, సముచిత ప్రాతినిధ్యం దక్కాలనే డిమాండ్‌ను ఈ కార్యక్రమం ద్వారా బలంగా వినిపించ నున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులను శాసనసభలో ఆమోదించిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రిజర్వేషన్ల అమలు, బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై ఈ కార్య క్రమంలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్య అతిథిగా వి.హనుమంత రావు గద్వాల వైఎస్ఆర్ చౌరస్తా వద్ద నిర్వహించనున్న ధర్నా, దీక్ష కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమం, అభివృద్ధి సలహాదారు వి.హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు రాజీవ్ రెడ్డి తెలిపారు. బీసీల రిజర్వేషన్లు, హక్కులు, చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలపై కార్యక్రమంలో నాయకులు తమ గళాన్ని వినిపించనున్నట్లు పేర్కొ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డీసీసీ కమిటీ సభ్యులు, మున్సిపల్, మార్కెట్ యార్డు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, బీసీ కుల సంఘాల నాయకులు, మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజీవ్ రెడ్డి పిలుపునిచ్చారు. బీసీల హక్కుల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ ధర్నా, దీక్ష కార్యక్రమానికి బీసీ వర్గాల నాయకులు, సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

# ప్రజాపాలనతోనే ప్రజలకు మెరుగైన సేవలు

**గద్వాల, సెప్టెంబర్ 17 (వుదయం కరస్పాండెంట్)**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగుళాంబ గద్వాల్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని గుర్తుచేశారు. అనంతరం కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు.ప్రజాపాలన ప్రాముఖ్యతను వివరిస్తూ పారదర్శకమైన పరిపాలన ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు, సంక్షేమ ఫలాలు మరింత సమర్థవంతంగా అందుతాయని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, కార్యాలయ ఏవో సాయికృష్ణ, డీఎస్పీలు వై. మొగిలయ్య, నరేందర్‌రావు, గద్వాల సీఐ శ్రీను, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ టాటాబాబు, ఆర్ఐలు వెంకటేష్, నరేష్, హరీష్‌తో పాటు జిల్లా పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాల ఎస్ఐలు, ఎస్‌బీ, డీసీఆర్‌బీ, ఐటీ, పరిపాలనా విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలలకు వచ్చిన నిధులను సక్రమంగా వినియోగించాలి

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 17:**



పాఠశాలలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందుతున్న పీఎం శ్రీ నిధులను సక్రమంగా, పారదర్శకంగా వినియోగించి, నిర్దేశించిన ఇంటర్వెన్షన్‌స్‌ను సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం కలిగేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ మధుసూదన్ నాయక్ సూచించారు.

గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రధానోపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. పీఎం శ్రీ కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి వివిధ రూపాల్లో నిధులు అందుతున్నాయని, వాటిని నిబంధనల ప్రకారం సద్వినియోగం చేసి పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు, విద్యా సంబంధిత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాఠశాలల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రశస్త్ (PRASTH)కు సంబంధించిన వీడియోలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులందరూ వీక్షించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే స్వచ్ఛ విద్యాలయ రేటింగ్స్ వివరాలను యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.ప్రతి విద్యార్థికి ఆధార్ సీడింగ్ పూర్తి చేయడంతో పాటు APAAR IDలను జనరేట్ చేయాలని అధికారులకు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఏక్ పేడ్ మాకే నాం కార్యక్రమంలో ప్రతి పాఠశాల రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా దశముక్తి విద్యాలయ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి పాఠశాలను DrugFree Campusగా ప్రకటించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రయోజనం, ప్రభుత్వ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల హక్కులపై బాలస్వామి ప్రశ్నలు



**బిజినపల్లి, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ శిఖం భూములు కలిగిన చెరువులు, కుంటల్లో మాత్రమే మత్స్యకారులకు చేపలు పట్టుకునేందుకు అనుమతులు ఉన్నాయని, ప్రైవేటు భూముల్లో చేపల వృత్తిని ఎలా సాగిస్తారని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలస్వామి ప్రశ్నించారు.మండల పరిధిలోని మంగనూరు గ్రామంలో గత కొద్ది రోజులుగా మత్స్యకారులకు, ప్రైవేటు భూ యజమానులకు మధ్య ఘర్షణ జరుగుతుందని, దీనిపై గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.16 ఎకరాల పట్టా భూమిలో మంగనూరు గ్రామంలో కొందరు ప్రైవేటుగా కుంటను తవ్వుకున్నారని, అందులో తమకు హక్కు ఉందంటూ మత్స్యకారులు రావడం ఏంటని ప్రశ్నించారు. అమాయక మత్స్యకారులను గ్రామంలోని కొందరు అధికార పార్టీ నాయకులు మాయమాటలు చెప్పి ఉద్దేశపూర్వకంగా రెచ్చగొడుతున్నారని విమర్శించారు.16 ఎకరాల భూమి పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, అందుకు సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అధికార పార్టీకి చెందిన కొందరు ఎస్సీ, బీసీల మధ్య చిచ్చు పెడుతున్నారని, దమ్ముంటే మత్స్యకారులను ముందుకు తోయకుండా వెనుక ఉండి నడిపించే నాయకులు తమ ముందుకు రావాలని సవాల్ చేశారు. సొంత పట్టా భూముల వైపు వస్తే ఊరుకునేది లేదని, మత్స్యకారులు లేనిపోని మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.సమావేశంలో మంగనూరు ఉపసర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంకల్ప దీపాలతో ప్రధాని మోదీకి జన్మదిన వేడుకలు



**ఐజ, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి గ్రామంలో 'సేవా సంకల్ప దీపం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో దీపాలు వెలిగించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ ఐజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం ప్రజాసేవలో నరేంద్ర మోదీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సేవా సంకల్ప దీపాలను వెలిగిస్తున్నట్లు తెలిపారు. దేశ భద్రత, విద్య, వైద్య రంగాలతో పాటు వివిధ రంగాల్లో దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా మోదీ నాయకత్వంలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రతి భారతీయుడు ఒక దీపాన్ని వెలిగించి దేశ సేవ పట్ల తన సంకల్పాన్ని చాటుకోవాలనే పిలుపులో భాగంగా బింగిదొడ్డిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ప్రదీప్ స్వామి, ప్రభాకర్, కిష్టన్న, పరశురాముడు, వెంకటేష్, కాస్మన్న, రామకృష్ణ, నంద వర్ధన్‌తో పాటు గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువకులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేట మండలంలో ఘనంగా విశ్వకర్మ జయంతి

**పెద్ద శంకరంపేట: సెప్టెంబర్ 17 (వూదయం )**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో గురువారం అత్యంత వైభవంగా, నిర్వహించారు. పురవీధుల గుండా విశ్వకర్మలు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి, ప్రత్యేక పూజలు చేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి విశ్వకర్మ సంఘం ప్రతినిధులు ముఖ్య అతిథిగా పట్లలోల చంద్రశేఖర్ రెడ్డిని ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరైన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సృష్టి నిర్మాణానికి మూలకారకుడైన విశ్వకర్మ భగవానుడి సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సమాజంలో చేతి వృత్తుల వారి పాత్ర కీలకమైనదని, వారి శ్రమను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పేర్కొన్నారు. తమను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి సత్కరించిన విశ్వకర్మ సంఘం నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాదంపల్లి నారా గౌడ్,మురళి పంతులు,పెరుమాల్ గౌడ్,ఈరోజు పల్లి సంగమేశ్వర్, విశ్వకర్మ సంఘం మండల నాయకులు, ప్రతినిధులు, వివిధ చేతి వృత్తుల సంక్షేమ సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశ్వకర్మ జయంతిలో కలెక్టర్ ఖుష్బూ

**మహబూబ్ నగర్**



జిల్లా బి . సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ బంగ్లా సమీపంలోని విశ్వకర్మ దేవాలయంలో నిర్వహించిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ చేతివృత్తులు, కళలు, శిల్పకళ, వాస్తుకళ, నైపుణ్యాలకు ఆద్యుడని అన్నారు. తరతరాలుగా తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న చేతివృత్తిదారులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.యువత సంప్రదాయ వృత్తుల్లోని నైపుణ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. చేతివృత్తిదారుల సంక్షేమం, వృత్తుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో మేయర్ జి. మమత, జిల్లా బి.సి సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి విష్ణునందన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసినందుకే తప్పుడు ఆరోపణలు

**నారాయణపేట సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**




పగిడిమారి గ్రామంను అభివృద్ధి చేస్తున్నందుకే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ జాఫర్ అన్నారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్త నుతను కొట్టలేదని తెలిపారు. గురువారం బిజెపి పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల కొరకు వచ్చి ఉద్దేశపూర్వకంగా తన దగ్గర గొడవకు దిగి వీడియోని తీశారన్నారు. అయితే ఆ యువకుడుని కొట్టలేదని వీడియో ఎందుకు తీస్తున్నారని ఫోన్ మాత్రమే లాక్కున్నానని సర్పంచ్ జాఫర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తుండటంతో స్థానికంగా తనను దెబ్బ కొట్టేందుకే ఒక నాయకుడు రెచ్చగొట్టారని ఆరోపించారు. గతంలో 29 ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయగా.. కొత్తగా మళ్లీ 20 ఇండ్ల ప్రొసీడింగ్లను త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గని, వార్డు సభ్యుడు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఎమ్మెల్యే హామీ.



**నర్సంపేట సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :**

గతంలో బేస్‌మెంట్ స్థాయి వరకు ఇళ్లు నిర్మించుకుని ఆగిపోయినవారితో పాటు స్థలాలు ఉన్న నిరుపేదలకు త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చినట్లు మాజీకౌన్సిలర్ దేవోజుతిరుమల సదానందం తెలిపారు. 18వ వార్డులో రూ.36 లక్షలతో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయని, బ్రహ్మంగారి ఆలయం ముందు దెబ్బతిన్న బీటీ రోడ్డును పూర్తి చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వార్డు తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్కర్స్ రమేష్, వార్డు అధ్యక్షులు బీట్ల మనోహర్, ఉపాధ్యక్షులు నకినబోయిన మహేష్, కాంగ్రెస్ నేతలు కందకట్ల వీరేశం, యూత్ అధ్యక్షులు బత్తుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**ప్రజలకు అద్భుతమైన పాలన అందించిన మాజీసీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.**
**ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ రామస్వామినాయక్.**

**ఖానాపురం, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అద్భుతమైన పాలన అందించి తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని ఉమ్మడి జిల్లా ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ రాష్ట్ర జిల్లా మండల గ్రామ తండాల ప్రజలకు తెలిపారు. మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పాలన అందించిన మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, సర్పంచ్ బానోత్ వీరన్న, మాజీ జడ్పిటిసి గుగులోత్ బాలునాయక్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ బాలునాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్ గౌడ్, తేజావతు బాలు,నేతలు బాదావత్ బాలకిషన్, భూక్య వెంకన్న, ఎస్.కె మౌలానా, జాటోత్ సదర్ లాల్, నేలమర్రి నాగరాజు, మర్రి రామస్వామి, బానోత్ శ్రీనివాస్, బానోతు రాజు, ప్రవీణ్, రాము, బాలు, రమేష్, భూక్య రమేష్ పాల్గొన్నారు.

## విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాల, జెండా ఆవిష్కరణ



**విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు యాకన్నాచారి.**

**ఖానాపురం, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని బుధరావుపేట గ్రామంలోని విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు నేలకొండ యాకన్నాచారి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా జయంతిని నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు బెజ్జంకి బ్రహ్మాచారి, కర్ణోజు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు పోతుగంటి యోగానందచారి, ప్రధాన కార్యదర్శి అలుగోజు రవి, కోశాధికారి సోల్లేటి భార్గవ చారి, సహాయ కార్యదర్శి బెజ్జంకి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు రాజయ్య, పైడిశెట్టి, ఆచారి, శ్రీకాంత్, ఉపేంద్రచారి, మదనాచారి, నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని చిత్రపటానికి పూలమాలవేసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు



**ఖానాపురం, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని అశోక్ నగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దండు బుచ్చయ్య ఇటీవలె అనారోగ్యంతో మృతిచెందగా మృతుని చిత్రపటానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్యలు పూలమాలవేసి నివాళులర్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ యాదగిరిరావు, నాయకులు కాస లింగమూర్తి, పిన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, ఆకోజు అశోక్ యాదవ్, కాట్రాల రమేష్, సోమల నరేష్, రావాక సురేష్ పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబానికి రూ.25 వేల సాయం చేసిన నాలం విజయ్



**నర్సంపేట సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

నర్సంపేట పట్టణంలోని చెందిన మీర్జా యాకుబ్, రహమత్ ల తండ్రి కే. మీర్జా సుభాన్ బేగ్ జబ్బు అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న నాళ్లం విజయ్ కుమార్ వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, కుటుంబానికి అండగా ఉంటామని నాళ్లం విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాళ్లం రవికిషన్, చేపూరి నాగరాజు, షేక్ హుసేన్, పయ్యావుల యాకయ్య, విద్యాసాగర్ శ్రీను, ఎండీ పాషా, ముత్యాల రమేష్, దూదిమెట్ల కుమార్, తడబోయిన ప్రశాంత్, విద్యాసాగర్ రాజు, షేక్ బబ్లు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన కేసీఆర్‌కు పాలాభిషేకం



**నర్సంపేట సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

నర్సంపేట మండలం గుంటూరుపల్లిగిరిజనుల ఎన్నో ఏళ్ల ఆరాటం, పోరాటానికి ప్రతిఫలంగా తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు (కేసీఆర్)కు గుంటూరుపల్లి గ్రామంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోతు కవిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రత్యేక గ్రామపంచాయతీల ఏర్పాటుతో తండాల్లో అభివృద్ధి వేగవంతమైందని పేర్కొన్నారు. గిరిజనులు కేసీఆర్ కృషిని ఎల్లవేళలా గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూగులోతు శ్రీను, మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రీ కుమారస్వామి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్‌తో పాటు చుండు ప్రశాంత్, బాణోత్ స్వామి, కొర్ర వ్యాగ్య, బిక్కి వెంకన్న, బుర్రి సాంబయ్య, చిన్నపెల్లి పూర్ణకుమార్, రాంపాక నాగేష్, బాణోతు అనీల్, బాణోతు ద్వాలి, బానోతు యాకమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



**పర్వతగిరి , సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి ):**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన వీరుల త్యాగాలను స్మరిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పర్వతగిరి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు హార్కవత్ వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కూడికల శ్రీధర్ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, హక్కుల కోసం ఎంతోమంది త్యాగాలు చేశారని, వారి స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, తెలంగాణ రాష్ట్రం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బత్తిని దేవేందర్, జాటోత్ రవి నాయక్, మండల ఉపాధ్యక్షుడు తౌర్రి లక్ష్మణ్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఏదెల్లి సుధాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ముంజాల రాజ్‌కుమార్, ఐటీ సెల్ ఇన్‌చార్జి పెండ్యాల వంశీకృష్ణ, పర్వతగిరి బీజేవైఎం అధ్యక్షుడు గొల్లపల్లి సంతోష్, సీనియర్ నాయకులు విరారపు పిచ్చిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాంబయ్య, బొల్లం రాజారామ్, చీమల చంద్రయ్య, వడ్లకొండ నవీన్, పాయిలి యాకయ్య, తోట రాజు, దేవేందర్, గొర్ల రాములు, దేసు రామ్, ఇర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు కృషి

**– మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :**

సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గౌడ హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని గౌడ ఫంక్షన్ హల్ లో మోకుదెబ్బ హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసం గించడం జరిగింది.మొదట మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ కుమారుడు సిద్దార్థ గౌడ్ మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించడం జరిగింది.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజకీయంగసామాజికంగా, ఆర్థికంగా ఎదగాలన్నారు. ఏజెన్సీప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్నటి సిఎస్,టిఎఫ్టి లైసెన్సులను తక్షణమేమంజూరు చేయాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు.సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన అర్హులైన గీత కార్మికులకు పెన్షన్, ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, బీమా, కుటుంబ పెన్షన్, గాయపడిన వారికి ఉచిత వైద్యం, వికలాంగ పెన్షన్ అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.అనంతరం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గా ఎన్నికైన వల్లాల సదా నందం గౌడ్ ను శాలువా తో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లాల సదా నందం గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు గొపగాని వెంకట్ గౌడ్,జిల్లా కార్యదర్శి మదూరి సోమన్న గౌడ్,హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీరాం గౌడ్, అధికార ప్రతినిధి బత్తిని వెంకట్ గౌడ్,హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మగాని శ్యామ్ గౌడ్, హన్మకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు టి వి రాజు గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి గడ్డమీది అశ్విన్ గౌడ్,పట్టణ అధ్యక్షులు తండ విజయ్ కుమార్ గౌడ్, పట్టణ ప్రధానకార్యదర్శి జక్కి రమేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

## భారీ అంతర్రాష్ట్ర సైబర్ ముఠా గుట్టురట్టు, 22 మంది అరెస్ట్



**వరంగల్ క్రైమ్, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :**

దేశవ్యాప్తంగా సాగుతున్న సైబర్ నేరాలకు సంబంధించిన నగదును మళ్లించేందుకు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు, సిమ్ కార్డులు సమకూరుస్తున్న భారీ అంతర్రాష్ట్ర సైబర్ ముఠాను వరంగల్ పోలీసులు ఛేదించారు. ఈ వ్యవహారంలో 22 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

ప్రధానాంశాలు:

మోసం తీరు: ప్రధాన్ మంత్రి ముద్ర యోజన కింద రూ. 50,000 రుణం ఇప్పిస్తామని నమ్మించి, అమాయకుల పేర్లతో డీసీసీబీ (నక్కలగుట్ట) సహా పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిపించారు. రూ. 6,000 నుండి రూ. 8,000 కమిషన్ ఇచ్చి వారి పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు, సిమ్‌లను ఏజెంట్లు సేకరించారు.

క్రిమినల్ నెట్‌వర్క్: స్థానిక షాపుల్లో దాచిన ఈ బ్యాంకింగ్ కిట్లను ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, హర్యానా రాష్ట్రాల్లోని హ్యాండ్లర్లకు చేరవేశారు. బ్యాంక్ మార్కెటింగ్ ఏజెంట్ రమేష్ నాయక్, బ్రోకర్ వెంకటేశ్వర్లు తప్పుడు పత్రాలతో ఖాతాలు తెరిపించడంలో కీలక పాత్ర పోషించారు. స్వాధీనం చేసుకున్న సొత్తు: 216 బ్యాంకు పాస్‌బుక్‌లు, 22 ఏటీఎం కార్డులు,

8 చెక్‌బుక్‌లు, 2 కార్లు, హార్డ్ డిస్క్‌లు, స్మార్ట్‌ఫోన్లు, బ్యాంకింగ్ కిట్లు, క్యూఆర్ కోడ్ స్కానర్లను స్వాధీనం చేసుకున్నారు. 185 సైబర్ లింకులు: ఈ కేసు దర్యాప్తులో దేశవ్యాప్తంగా 185 సైబర్ నేరాల లింకులను గుర్తించారు.

సీపీ శ్వేత హెచ్చరిక:

కమిషన్ల ఆశకు లోబడి మీ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, పాస్‌బుక్‌లు లేదా సిమ్ కార్డులను ఇతరులకు ఇవ్వవద్దని సీపీ విజ్ఞప్తి చేశారు.

అలా చేస్తే నేరంలో భాగస్వాములుగా భావించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తక్కళ్లపెల్లి సమ్మారావు మృతి

**మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన.. ఆరూరి రమేష్..**



**పర్వతగిరి సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు తక్కళ్లపెల్లి సమ్మారావు అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాన్ని వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మృతదేహాన్ని సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి మృతుడు సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.అనంతరం అన్నారం గ్రామానికి చెందిన అడ్వకేట్ గౌడుగు నీకేష్ అనారోగ్యం తో మరణించగా అంతిమయాత్రలో పాల్గొని నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ ఎం మనోజ్ కుమార్ గౌడ్ , పర్వతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర రావు , మాజీ ఏఎంసీ డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు , బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు చీమల బిక్షపతి , కరిమిళ్ల దుర్గారావు , కాట్రోజు రాజు ,గుర్రం యాదగిరి , దామెర రజనీకాంత్ , దామెర ఆగయ్య , మట్టపెల్లి వంశీ రావు ,తోట స్వామి , భాదవత్ వెంకన్న అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర యాకయ్య , మాజీ ఎంపీటీసీ ఈరగాని రాధిక మనోహర్ , మాజీ మండల కో. ఆప్షన్ సభ్యులు ఎస్ కే. షబ్బీర్ ,వార్డు సభ్యులు నాగరాజు , సుధాకర్ , రాపోలు యాకయ్య , ఇష్మాయిల్ , యూత్ అధ్యక్షులు విశాల్ యశ్వంత్ , కర్ణాటక నర్సింగం , అబర్ల రాజ్ కుమార్ ,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిట్యాలలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**చిట్యాల: సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ విమోచన ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణకు రాలేదని, అప్పుడు మనం నిజాం పాలనలో ఉన్నామని గుర్తు చేశారు. హైదరాబాద్ సంస్థానాన్ని భారత్ లో కలపడానికి నిజాం ఒప్పుకోలేదని, రజాకార్లు గ్రామాల్లో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో 1948 సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు సైన్యాన్ని పంపారని, కేవలం 5 రోజుల్లో నిజాం లొంగిపోయాడని తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్ లో కలిసిందని, అదే రోజున తెలంగాణకు నిజమైన విమోచన లభించిందని అన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటోందని పేర్కొన్నారు.నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు విముక్తి పొందిన ఈ చారిత్రాత్మక రోజున స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ పింగిలి జ్యోతి, జిల్లా స్పోక్స్ పర్సన్ దొడ్డి కిష్టయ్య, మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్, మాజీ సర్పంచ్ లు చిలుకల రాయకోమురు, కొక్కుల సదానందం, మాజీ ఎంపీటీసీలు గుర్రపు సునీత, తిరుపతి, కట్కూరి పద్మ, నరేందర్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేగూరి సమ్మిరెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం కొమురయ్య, అరెపెల్లి నర్సింహా రాములు, బొంపెల్లి కిషన్, శనిగరపు మొగిలి,

కొక్కుల రమేష్, కోర్రి సాంబశివుడు, కొర్రి మైసయ్య, సరిగొమ్ముల సదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు గుండా దినేష్, తీగల నాగరాజు, కంచర్ల రాంబాబు, కట్కూరి సుమన్, బలుగు నీలేష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్యాగల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానాం.**



**నర్సంపేట సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :**

నర్సంపేట పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను బీసీ సంక్షేమ సంఘం, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ గోవిందు కుమారస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నర్సంపేట ఎస్సై రాజన్ బాబు, ఫౌండేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్. దళపతి, అంతర్జాతీయ వన ప్రేమ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. జన్మదినం సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని ఎస్సై రాజన్ బాబు అన్నారు. సమాజంలో అవయవ దానంపై మరింత అవగాహన కల్పించాలని సూచించారు. ఫౌండేషన్ అవగాహన కార్యక్రమంతో శ్రీనివాస్‌తో పాటు చింతల కళావతి, పిట్టల కవితలు నేత్రదానానికి ముందుకు వచ్చారు. వారికి ఎస్సై రాజన్ బాబు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రశంసాపత్రాలు, ఐడీ కార్డులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బీసీ నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ(విమోచన) ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**భూపాలపల్లి సెప్టెంబర్ 17 వుదయం ప్రతినిధి.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోస ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నం రవి పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని, వారి త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.

తెలంగాణ (విమోచన) ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని రేగొండ మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ కూడలి వద్ద పున్నం రవి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజా సంక్షేమం మరియు తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, రేగొండ టౌన్ అధ్యక్షుడు ఏనుగు రవీందర్ రెడ్డీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల బిక్షపతి, రేగొండ మాజీ ఎంపీటీసీలు మైస బిక్షపతి, పట్టెం శంకర్, ముడతనపల్లి శంకరయ్య, జిల్లా కార్యదర్శి గంగుల రమణారెడ్డి,కటంగూరి మనహోరు రెడ్డి, కోలేపాక సాంబయ్య,ఎడ్ల మల్లారెడ్డి,క్యాతం సదయ,వెంకటస్వామి చిలువేరు సాంబయ్య, పెండల ఉపేందర్ ముద్దమాళ్ళ రవి, మేకల రవికుమార్ చుక్క జనార్ధన్,జున్ను సదయ్య,బండి శ్రీనివాస్, నిమ్మల విజేందర్, మాటూరి తిరుపతి, సంజీవరెడ్డి,కొసరి నరేందర్,

దాసరి మహేందర్ రెడ్డీ, నారాయణ రెడ్డీ ఆకుల రఘు, తోట రఘు, నడిపెల్లి కిషన్ రావు,రాజబాబు, పైండ్ల శ్రావణ్, రఘుపతి,తోట రఘు దాట్ల నగేష్, గుర్రం జగన్ యాత్ నాయకులు పున్నం ప్రవీణ్, సాయి, కొముర్రాజు భాస్కర్,రేగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## విమోచన దినం కాదు - ఇది వీలీన దినమే..



**ఏ.ఐ.కే.ఎస్.జిల్లా సహాయ కార్యదర్శి పోలం. రాజేందర్.**

**భూపాలపల్లి సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సెప్టెంబరు 17 1948 లో భారత యూనియన్లో హైదరాబాద్ సంస్థానం కలిసిందని ఇది విలీన దినమే తప్ప విమోచనం కాదని తెలంగాణ రైతు సంఘం(ఏ ఐ కె ఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణలో దేశ్ముకులు దేశ్పాండేలా జమీందారులు జాగీర్దారుల అరాచకాలకు పీడనకు వ్యతిరేకంగా 1946 నుండి 1951 వరకు వీర తెలంగాణ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిందని, ఈ పోరాట ఫలితంగా 3000 గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని 10 లక్షల ఎకరాలు భూమిని కమ్యూనిస్టులు పంచారని వారన్నారు ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులయ్యారని వారిలో ముఖ్యంగా నైజాం సర్కారుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సోయాబుల్లాఖాన్, షేక్ బందగి, ముగ్ధం మయుద్దీన్ ముస్లింలు కూడా ఈ పోరాటంలో తమ ప్రాణాల ఆర్పించారని వారు తెలియజేశారు కానీ ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ పోరాట వారసత్వం లేని చరిత్ర తెలియని సన్యాసులు రాజు ముస్లిం కాబట్టి ముస్లిమ్స్ కు వ్యతిరేకంగా జరిగిన పోరాటం అంటే హిందువులు ముస్లింలపై చేసిన పోరాటంగా చిత్రీకరిస్తా ఉన్నారు అని, బిజెపి పార్టీ విభజించు పాలించు అనే పద్ధతిని అవలంబిస్తూ ఈ తెలంగాణలో కులాల మధ్యల మతాల మధ్య వైశాల్యాలు సృష్టించి మత కల్లోలు రేపి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అశాంతిని సృష్టిస్తున్నారని వారు మండిపడ్డారు బిజెపి పార్టీ అన్నట్టు విమోచన దినమే అయితే భారత సైనికులు నిజాం సర్కార్ని లొంగదీసుకున్న తర్వాత నైజాం రాజుని (మీర్ ఉస్మాన్ అలీ ఖాన్) జైల్లో బంధించి శిక్షించాల్సిన అవసరం ఉండే, కానీ తెలంగాణ రాష్ట్రానికి రాజు ప్రముక్‌గా మళ్ళీ అధికారం ఇవ్వడమంటే మరి ఏ రకంగా విమోచనం జరిగిందని వారు ఎద్దేవా చేశారు, కాబట్టి ఇది విమోచన దినం కాదని, వీలీన దినమే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గుండపు. శ్రీను,సల్లూరి.శంకర్,అశోక్,రాజబాబు,గుండపు.రాజయ్య,రమినేని.మల్లయ్య,చిరంజీవి, బద్ధి. మధుకర్,పోలం. శివ,రాజు రైతులు తదితరులు ఉన్నారు.

## ఉప్పరపెల్లిలో జాతీయ జెండా ఆవిష్కరించన బిజెపినేతలు



**చెన్నారావుపేట సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి )**

చెన్నారావుపేట మండల లోని ఉప్పరపల్లి గ్రామంలో ఈ జాతీయ జెండా విష్కరణ బూత్ అధ్యక్షులైన కాసాని కరుణాకర్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం మోడీ జన్మదిన వేడుకలను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సంగెం శంకర్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి జీడిగడ్డ తండా ఉప సర్పంచ్ బుక్యా హరీష్ భూత అధ్యక్షులు నవీన్ల రాజు గుల్లపల్లి రాజు మడి మల్లేశం సీనియర్. మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు అమ్మనాయక్ మెరుగు కుమారస్వామి గుల్లపల్లి వెంకన్న భూక్య వినోద్ ధర్మ నిర్మల్ కుమార్ నాగరాజు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు

## ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జెండాల ఆవిష్కరణ



**ఖానాపురం, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజాపాలన జండాలను ఘనంగా ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వనపర్తి అద్వైత, స్థానిక పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ జంపయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, రైతు వేదికలో ఏవో భోగ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, తోపాటు 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ఆయా గ్రామాల సర్పంచులు వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల మండల గ్రామ అధ్యక్షులు తెలంగాణ విమోచన దినోత్సవ ప్రజాపాలన జెండాలను ఆవిష్కరించారు.

## వడ్లకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ



**గ్రామ సర్పంచ్ డెక్క సునీత - కుమారస్వామి**

**పర్వతగిరి , సెప్టెంబర్ 17 ( వుదయం ప్రతినిధి ):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా వడ్లకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ డెక్క సునీత కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విముక్తి కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడిన వారి స్ఫూర్తితో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్లే రాజు , వార్డు సభ్యులు , నర్కుడు సాంబరాజు , పల్లె రజిత , ఎండీ. యాకుబ్ పాషా , ఊరుగొండ సతీష్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి వి.వాణి , జీపీఓ ఎల్.వెంకటయ్య , ఫీల్డ్ అసిస్టెంట్ ఎన్. రజిత , గ్రామపంచాయతి సిబ్బంది కారోబార్ సీ ఎచ్ రమేష్, డి. కనుకయ్య , ఎం. దినమ్మ , ఎన్. కవిత , ఎన్. అమరేందర్ , గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నివాళులు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

సృష్టికి మూలకర్త, దేవ శిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలను గురువారం సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొని భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భగవాన్ విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని, ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని తెలిపారు. ఇంజనీర్లు, చేతివృత్తులవారు, మెకానిక్ లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. పరిశ్రమలు, వర్క్ షాప్ లు, వివిధ సంస్థల్లో ఉపయోగించే యంత్రాలు, వాహనాలు, పనిముట్లను శుభ్రం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ అని, సాంకేతిక రంగం, చేతి వృత్తుల అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరూ వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, బీసీ సంక్షేమ అధికారి విశాల్ ధార, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు పోతుగంటి వీరాచారి, సీనియర్ నాయకులు బండపల్లి పాండురంగాచారి, శ్రీపాద భాస్కరాచారి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, శ్యాంసుందర్, ఉపేంద్రచారి, మైసూర్ మదన్, కిరణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ రైతాంగ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు**

**మునగాల, సెప్టెంబర్ 17 (వుదయం):-**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామ సీపీఎం శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వాతంత్ర్య సమర యోధులు, సీపీఎం సీనియర్ నాయకులు పోటు పుల్లయ్య, సీనియర్ నాయకులు దేవర ముక్కంటిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటం భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన చారిత్రాత్మక పోరాటమని అన్నారు. నాటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను, సీపీఎం మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, రేఖ లింగయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, పార్టీ సభ్యులు ములకలపల్లి సైదులు, వట్టెపు చిన్న సైదులు, పార్టీ సానుభూతిపరులు రావులపెంట సైదులు, గడ్డం సైదులు, కోటయ్య, సైదులు, రావులపెంట శ్రీను, మహిళలు సైదమ్మ, గంగమ్మ, రాంబాయి, పద్మ, సరోజనమ్మ, తేరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వనసిద్ధి వినాయక మహోత్సవంలో అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం 17/9/26 వుదయం ప్రతినిధి:**

భద్రాచలం పట్టణంలోని కునవరం రోడ్‌లో ఏర్పాటు చేసిన శ్రీ వనసిద్ధి వినాయక మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవంలో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యఅతి... చారు. అనంతరం ... స్వామివారిని దర్శిం... ప్రత్యేక పూజలు ... కలగకుండా నిర్వా... ప్రసాద కార్యక్రమా... సద్దించడంతో పాటు ...డా అందుబాటులో... ర్ తెల్లం వెంకట్రావు ... భక్తిశ్రద్ధలతో నిర్వ... ం నెలకొంటుందని, ఇటువంటి కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. స్వామివారి ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న భక్తులతో ఎమ్మెల్యే మాట్లాడి కార్యక్రమ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్రా రాము, 12వ వార్డు మెంబర్ కారం దుర్గారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. శ్రీ వనసిద్ధి వినాయక మహోత్సవంలో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.



## భద్రగిరి మార్ట్ సృష్టిపై ప్రశంసల జల్లు..!

**ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్‌కు టూరిజం డైరెక్టర్ రంజిత్ రాథోడ్ ఐఎఫ్ఎస్ అభినందనలు**

**భద్రాచలం 17/9/26 వుదయం ప్రతినిధి:**



భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ఎంతో ప్రయోజనకరమైన కార్యక్రమమని, దీని ఏర్పాటులో విశేషంగా కృషి చేసిన భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ అభినందనీయులని టూరిజం డైరెక్టర్ రంజిత్ రాథోడ్ ఐఎఫ్ఎస్ ప్రశంసించారు. స్థానిక గిరిజన ఉత్పత్తులకు విలువను జోడించి, వాటికి ప్రత్యేక బ్రాండింగ్ కల్పిస్తూ భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమైన చొరవ అని ఆయన పేర్కొన్నారు. ఈ విధమైన కార్యక్రమాలు గిరిజన వర్గాల ఆదాయాన్ని పెంచడమే కాకుండా, వారు తయారు చేస్తున్న ఉత్పత్తులకు విస్తృత మార్కెట్లో అవకాశాలను సృష్టించడంలో దోహదపడతాయని, తద్వారా గిరిజన మహిళలు, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. అలాగే గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం ద్వారా వారి జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు సమగ్ర అభివృద్ధికి ఇది ఎంతో తోడ్పడుతుందని రంజిత్ రాథోడ్ పేర్కొన్నారు. గురువారం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆదేశాల మేరకు భద్రగిరి మార్ట్‌ను మరింత అభివృద్ధి చేసి టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూపొందించిన ప్రతిపాదనలను హైదరాబాద్‌లోని టూరిజం కార్యాలయంలో డేవిడ్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి రంజిత్ రాథోడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా భద్రగిరి మార్ట్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయనకు వివరించారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సుమారు 70 స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆదివాసీ గిరిజన మహిళలు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలను స్థాపించుకొని తయారు చేస్తున్న వివిధ రకాల ఉత్పత్తులను భద్రగిరి మార్ట్ ద్వారా మార్కెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మిల్లెట్ బిస్కెట్లు, ఇప్పపువ్వు లడ్డూలు, వివిధ రకాల పచ్చళ్లు, తృణధాన్యాలు, గిరిజన రైతుల నుంచి సేకరిస్తున్న వ్యవసాయ ఉత్పత్తులు, జీసీసీ అటవీ ఉత్పత్తులతో పాటు అడవుల్లో నివసించే ఆదివాసీ గిరిజన మహిళలు, రైతులు, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు తయారు చేస్తున్న అనేక రకాల ఉత్పత్తులను భద్రగిరి మార్ట్‌లో అందుబాటులో ఉంచుతున్నట్లు వివరించారు. ఉత్పత్తులను తయారు చేస్తున్న వారికి సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తున్న పరిస్థితులను గమనించి, వారి ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేసే మార్కెట్ కల్పించడం ద్వారా గిరిజన మహిళలు, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో భద్రాచలంలో భద్రగిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం వల్ల ఉత్పత్తిదారులకు మెరుగైన ఆదాయం లభించే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. అంతేకాకుండా భద్రగిరి మార్ట్‌లో పనిచేసేందుకు పది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. భద్రగిరి మార్ట్‌ను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయడం ద్వారా భద్రాచలానికి వచ్చే భక్తులు, పర్యాటకులకు స్థానిక గిరిజన ఉత్పత్తులను పరిచయం చేయడంతో పాటు గిరిజన ఉత్పత్తులకు మరింత విస్తృత మార్కెట్ లభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులు, స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు మరిన్ని అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఐటీడీఏ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. భద్రగిరి మార్ట్‌ను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు సమర్పించిన ప్రతిపాదనలను పరిశీలించిన టూరిజం డైరెక్టర్ రంజిత్ రాథోడ్ ఐఎఫ్ఎస్, ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఐఏఎస్ తీసుకుంటున్న చొరవను అభినందిస్తూ, గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించే ఈ ప్రయత్నం ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో భద్రగిరి మార్ట్ మరింత అభివృద్ధి చెంది గిరిజన ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు గిరిజన మహిళలు, రైతుల ఆర్థికాభివృద్ధికి మరింత దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తమైంది.



## రూ.18 వేల కనీస వేతనం కోసం ఆశాల చలో అసెంబ్లీ

**అనుమతి కోరినా పట్టించుకోలేదు.. మహిళలపై పోలీసుల దౌర్జన్యం**

**ఆశాలపై మగ పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారంటూ BRTU ఆగ్రహం**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 11 (వుదయం):**

కనీస వేతనం రూ.18 వేలకు పెంచాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్లు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చిన ఆశా వర్కర్లు సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ర్యాలీ నిర్వహించేందుకు ముందుగానే పోలీసులకు అనుమతి కోరుతూ వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని BRTU నాయకులు ఆరోపించారు.

అయితే ఇదే సమయంలో CITU, కొన్ని BC సంఘాలకు ధర్నాలకు అనుమతి ఇచ్చి, BRS-BRTU అనుబంధ సంఘాల కార్యక్రమాల పట్ల ప్రభుత్వం వివక్ష చూపుతోందని BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్ మండిపడ్డారు. "హామీలు అమలు చేయాలి.. రేవంత్ రెడ్డి గద్దె దిగాలి" అంటూ ఆశా వర్కర్లు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ అసెంబ్లీ ముట్టడికి కదిలారు.

ఈ క్రమంలో పోలీసులు ఆశా వర్కర్లను అడ్డుకుని అరెస్టులు చేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమైంది. మహిళా కార్యకర్తలని కూడా చూడకుండా కొందరు పురుష పోలీసులు దురుసుగా వ్యవహరించారని, ఇష్టారీతిన దుర్భాషలాడుతూ ఎక్కడపడితే అక్కడ పట్టుకుని అరెస్టు చేశారని BRTU నేతలు ఆరోపించారు. పోలీసుల తోపులాటలో పలువురు మహిళలకు గాయాలయ్యాయని, కొందరి దుస్తులు చిరిగిపోయాయని తెలిపారు. పోలీసుల చర్యలతో ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి సొమ్మసిల్లి పడిపోయారని నాయకులు పేర్కొన్నారు. ఆయా ... మహిళలపై ఇలాంటి వ్యవహారం గతంలో ... ఎన్నడూ చూడలేదని రాంబాబు యాదవ్ ... ఆగ్రహం వ్యక్తం చేశారు. ... చేసిన ఆశా వర్కర్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు ఏళ్లుగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్నారని, కనీస వేతనం రూ.18 వేలు చెల్లించడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులపై పోలీసుల దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, BRTU రాష్ట్ర అధ్యక్షుడు G. రాంబాబు యాదవ్, ఆశాల రాష్ట్ర అధ్యక్షురాలు R. సంతోష, P. నారాయణ, V. మారయ్య, వాణి, యాదమ్మ, మంజుల, శైలజ, సమత, స్వరూప, రేణుక, మహేష్ దేశ్‌పాక్, నర్సింగం, రమేష్, సాయి, నగేష్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ...కు శ్రీ ఆదర్శ విద్యార్థుల ఘన నివాళి

**...దయం)**

...శిష్టాత్మకంగా నెలకొ... న్ని నాగులవంచ శ్రీ ... రం సందర్శించారు. ... లంగాణ అఫీషియల్ ... మార్ పాల్గొని దేశ ... రించి వివరించారు. ... రక్షణకు ఏ విధంగా పాటు పడతారో విద్యార్థులకు వివరించారు. విద్యార్థులలో దేశభక్తి, జాతీయ సమైక్యత పెంపొందించటానికి ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తిని కలిగి ఉండాలని, అత్యుత్తమ క్రమశిక్షణను అవలంబించాలని ఆయన సూచించారు. అవసరమైతే దేశం కోసం పోరాడేందుకు ప్రతి ఒక్కళ్ళు సిద్ధంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. స్మారక స్థూపం వద్ద అమర జవానులకు విద్యార్థులు అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మద్యం మత్తులో హంగామా..

**పోలీసుల విధులకు ఆటంకం - వ్యక్తి అరెస్ట్**

**చివ్వెంల, సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి):**

చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని దూరాజ్ పల్లి వద్ద మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ, పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దూరాజ్ పల్లిలో ఒక వ్యక్తి మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాడని డయల్ 112 కు సమాచారం అందింది. దీంతో విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశారు. అదే గ్రామానికి చెందిన షేక్ మునీర్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించాడు. దీంతో చివ్వెంల ఎస్ఐ వి. మహేశ్వర్ కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ నేతాజీ

**నేరడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా పర్యటించిన సర్పంచ్**

**చింతకాని: (వుదయం )**

మండల పరిధిలో నేరడ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను గ్రామ సర్పంచ్ నేతాజీ సందర్శించారు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆయన, భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడిన సర్పంచ్ నేతాజీ "భోజనం ఎలా ఉంది? రుచిగా ఉందా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా?" అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ స్కూల్ సందర్శించిన వారిలో ఉపసర్పంచ్ కోట బాలఏసు గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు చెవుల తిరుపతి రావ్ పాల్గొన్నారు.



## భద్రాచలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**భద్రాచలం 17/9/26 వుదయం ప్రతినిధి:**

జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నేమూరి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్, ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. గడల శ్రీనివాస్ ఆదేశాల మేరకు భద్రాచలం జనసేన పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన పోరాట యోధులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బండి రాంప్రసాద్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం అప్పటి హైదరాబాద్ సంస్థానంలో నిజాం పరిపాలనలో కొనసాగిందని తెలిపారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రజాకారుల దౌర్జన్యాలు, దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బందారు శ్రీకాంత్, పొంది వంశీ, గొల్ల శంకర్, నాచుపల్లి వెంకటేశ్వరరావు, నకిరేకంటి సాయి, దుర్గాప్రసాద్, పృథ్వీ, పాల్గొన్నారు.



## మధిర కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలు

**మధిర, సెప్టెంబర్ 17, వుదయం, ప్రతినిధి:**

మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ విలీన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణఅమరవీరులకునివాళులర్పించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమై ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిందని నాయకులు తెలిపారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, ఆత్మగౌరవం కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి రామారావు, సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రామన్నపాలెంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి సెప్టెంబర్ 17 ( వుదయం ప్రతినిధి)**



వేంసూరు మండల పరిధి లోని రామన్నపాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో ఒడ్డుమీద ఉన్న శ్రీ లక్ష్మీ తిరతమ్మ అమ్మవారి దేవాలయంలో వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణకుమారి, ఉపసర్పంచ్ & గ్రామశాఖ అధ్యక్షులు పుచ్చకాయల శంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డ వెంకట కృష్ణారెడ్డి గాదె శ్రీనివాసరావు కంటే వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, మండల నాయకులు, యువత, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దేవుడి పేరు మీద మనువాదులు చేస్తున్న మోసాలను ప్రతిఘటించిన సామాజిక విప్లవకారుడు పెరియార్

**భద్రాచలం 17/9/26 వుదయం ప్రతినిధి:**

భద్రాచలం పట్టణంలోని స్థానిక సిద్ధార్థ కళాశాలలో స్వయం గౌరవ ఉద్యమ వేదిక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సామాజిక విప్లవకారుడు, స్వయం గౌరవ ఉద్యమ నాయకుడు పెరియార్ 147వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు, స్వయం గౌరవ ఉద్యమ నేత డాక్టర్ భాను ప్రసాద్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, మహాజన మహిళా మండలి తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మేకల లత తదితరులు పాల్గొని పెరియార్ సామాజిక ఉద్యమ ప్రస్థానం, సమాజంలో సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాలను వివరించారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంటరానితనం, అవమానం, వివక్షత వంటి సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పెరియార్ నిరంతరం పోరాడారని అన్నారు. మనిషిని మనిషిగా చూడలేని కుల వివక్షతో కూడిన వ్యవస్థను ప్రశ్నిస్తూ, సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం, స్వేచ్ఛ, హక్కులు ఉండాలని పెరియార్ తన జీవితాంతం ఉద్యమించారని పేర్కొన్నారు. కుల వ్యవస్థలోని అసమానతలను, మూఢనమ్మకాలను, సామాజిక వివక్షను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఆయన చేసిన కృషి సామాజిక చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. పెరియార్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెరియార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఐక్యంగా పనిచేయాలని ప్రతినబూనారు. కార్యక్రమంలో పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, మర్కం చిట్టిబాబు, అర్జున్, శివ, మురళి, విద్యార్థినీ విద్యార్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, సామాజిక ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ కార్యాలయంలో 'ప్రజా పాలన దినోత్సవం'

**చండూరు, సెప్టెంబరు 17(వుదయం):**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం రాష్ట్ర చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రోజని, ప్రజల ఆకాంక్షలకు, ప్రజాస్వామ్య విలువలకు ఇది ప్రతీకగా నిలుస్తుందని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం' సందర్భంగా గురువారం ఉదయం 9:30 గంటలకు చండూరు మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో ఆయన జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందాలన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి చండూరు పట్టణాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, సామ సుజాత యాదవరెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు. అలాగే కో–ఆప్షన్ సభ్యులు షేక్ ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్, మేనేజర్ జి. రాములు, సీనియర్ అసిస్టెంట్ ఎ. సాయిభరద్వాజ్, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, ఎ. జగన్, బి. సాయిరాం, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






## ఘనంగా విశ్వకర్మ జయంతి

**మునగాల, సెప్టెంబర్ 17 (వుదయం):-**

మునగాల మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో గురువారం విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ వ్యవస్థాపకులు ముత్యాల సత్యనారాయణ చారి మాట్లాడుతూ సృష్టికర్త, విశ్వ నిర్మాణకర్తగా విశ్వకర్మ భగవానుడిని కొలుస్తారని తెలిపారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలిపారు.

కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు ఇనుగుర్తి వీరాచారి, పురోహితుడు బాణాల లక్ష్మణాచార్యులు, వేలది వెంకటప్ప చారి, కాశి నాగార్జున చారి, బంగారపు శ్రీనివాస్, ముత్యాల శివ, ముత్యాల వెంకటేశ్వర్లు, నాగమణి, ముత్యాల మంగమ్మ, సంధ్య, సుజాత, నాగార్జునపు బ్రహ్మచారి, సొల్లేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలి

**సీపీఎం మండల కమిటీ నాయకులు**

**చర్ల, సెప్టెంబర్ 17: (వుదయం ప్రతినిధి)**

భూమి, భుక్తి, విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం మండల కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఐలమ్మ పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ పేదలు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళల హక్కుల కోసం పోరాటాలను బలోపేతం చేయాలని అన్నారు. చర్లలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం మండల కమిటీ నాయకులు నవీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు చింతూరు వెంకట్రావు, మండల కార్యదర్శి మచ్చా రామారావు, మండల నాయకులు పొదుపుగంటి సమ్మక్క, బందెల చంటి, వరదల వరలక్ష్మి , నవీన్, శ్యామల, చంద్రం, తెలంగాణ రైతు సంఘం చర్ల మండల కార్యదర్శి నల్లగట్ల మూర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాజిక అసమానతలు, దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, తెగువ తెలంగాణ ప్రజా ఉద్యమాలకు చిరస్మరణీయ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటాన్ని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న భూమి, ఉపాధి, విద్య, వైద్యం, ఇళ్లు, పెన్షన్లు, రైతుల సమస్యలపై ప్రభుత్వాలు బాధ్యతగా స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కట్టం స్పందన, శ్యామల.కాంతయ్య, ముత్తయ్య, పర్సిక ఆదిలక్ష్మి , భోడిక ధనలక్ష్మి , కుంజా సమ్మక్క, రాధా, పండా లక్ష్మీకాంత్, రాజేష్, పర్సిక జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు

**రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న ఈ శుభసందర్భంగా, రాచరిక వ్యవస్థ నుండి ప్రజాపాలన వ్యవస్థ వైపు ర్యాదాన్ని నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు నా జోహార్లు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక కీలకమైన రోజు. హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్లో విలీనమై 78 సంవత్సరాలు పూర్తిచేసుకుని 79వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రజాపాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థినీ విద్యార్థులు, మేధావులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. సెప్టెంబర్ 17 అనేది కేవలం ఒక తేదీ కాదు. ఇది ఒక చరిత్ర, ఒక పోరాటం, ఒక త్యాగం, ఒక స్ఫూర్తి. ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం సాగిన మహత్తర ఉద్యమానికి ఇది ప్రతీక. ప్రజలను చైతన్యవంతులను చేయడంలో గ్రంథాలయ ఉద్యమం, పత్రికలు, ఆంధ్ర మహాసభలు కీలక పాత్ర పోషించాయి. కొమర్రాజు వెంకట లక్ష్మణరావు గారి కృషితో 1901లో హైదరాబాద్లో శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం స్థాపించబడింది. గోల్కొండ, నీలగిరి వంటి పత్రికలు ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. 1930లో జోగిపేటలో జరిగిన ఆంధ్ర మహాసభతో తెలంగాణలో ప్రజా చైతన్యానికి మరింత బలం చేకూరింది. 1930 నుంచి 1946 వరకు జరిగిన ఆంధ్ర మహాసభలు తెలంగాణ జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర పోషించాయి. 1944లో భువనగిరిలో జరిగిన 11వ ఆంధ్ర మహాసభకు భువనగిరి ముద్దుబిడ్డ శ్రీ రావి నారాయణరెడ్డి గారు అధ్యక్షత వహించడం మన ప్రాంతానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చింది. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో శ్రీ మగ్దూం మోహియోద్దీన్, రాజ్ బహదూర్ రామానందతీర్థ, మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకట రంగారెడ్డి, రావి నారాయణరెడ్డి తదితరులు ప్రజలను చైతన్యపరిచారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఈ ప్రజా పోరాటంలో కీలక పాత్ర పోషించింది. రావి నారాయణరెడ్డి, భీంరెడ్డి నర్సింహారెడ్డి, బొమ్మగాని ధర్మభిక్షం, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం తదితరులు ప్రజా ఉద్యమానికి విశేష సేవలు అందించారు.

**దొడ్డి కొమురయ్య అమరత్వంతో**

దొడ్డి కొమురయ్య అమరత్వంతో తెలంగాణ సాయుధ పోరాటం మరింత ఉధృతమైంది. బండి యాదగిరి రచించిన "బండెనక బండి కట్టి వంటి పాటలు ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించాయి. కొలనుపల్లి, కడవెండి, రావులపెంట వంటి ప్రాంతాలు ఉద్యమానికి కేంద్రాలుగా నిలిచాయి. 1948 ఆగస్టు 27న జరిగిన బైరాన్పల్లి కాల్పుల సంఘటన తెలంగాణ పోరాట చరిత్రలో మరచిపోలేని విషాద ఘట్టం. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి మరియు ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు




తీసుకెళ్లడం మనందరి బాధ్యత.

యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి, అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ భాస్కర్ రావు మరియు జిల్లా SP అక్షాంశ్ యాదవ్ గారికి ఇతర జిల్లా అధికారులకు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాం. ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదాం ఆయన తెలిపారు.

## అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 17, (వుదయం ప్రతినిధి)**



అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ప్రజా పాలన దినోత్సవాన్ని దేశభక్తి భావంతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మరియు ఒఎస్ఏ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. జి. హేమంత కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కోసం పోరాడిన, త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరిని ఆయన స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. తెలంగాణ భారత యూనియన్లో విలీనం కావడానికి జరిగిన చారిత్రక పోరాటాలను ఆయన గుర్తు చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన వృత్తి నిపుణులుగా, బాధ్యత కలిగిన పౌరులుగా తమ బాధ్యతలను అర్థం చేసుకుని సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆయన సూచించారు. వినూత్నమైన, సుస్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులను తీసుకురావాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. వ్యవసాయ అభివృద్ధికి విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని, తద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశ సమగ్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డా. హేమంత కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది వ్యవసాయ రంగ అభివృద్ధికి, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి, దేశ అభ్యున్నతికి తమ వంతు కృషి చేయాలనే నూతన సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## జగదాంబ దేవాలయాన్ని ఎండోమెంట్లో చేర్చడంపై గ్రామస్తుల అభ్యంతరం

**కలెక్టర్, ఎస్పీకి వినతిపత్రం అందజేసిన రాఘవాపురం గ్రామస్తులు**

**మేళ్లచెరువు సెప్టెంబర్ 17 (వుదయం విలేఖరి):**



మేళ్లచెర్వు మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఉన్న జగదాంబ తల్లి దేవాలయాన్ని గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, సమగ్ర విచారణ నిర్వహించకుండానే ఎండోమెంట్ పరిధిలోకి చేర్చారని ఆరోపిస్తూ గ్రామ పెద్దలు, రైతులు గురువారం కలెక్టర్, ఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఒక కుటుంబానికి చెందిన సాతులూరి చిన శంబయ్య మరియు అతని వారసులు స్వయంగా నిర్మించుకుని, తమ కుటుంబ ఆచారాల ప్రకారం పూజలు నిర్వహించుకుంటున్న దేవాలయాన్ని కొంతమంది కావాలనే అధికారులతో కుమ్మక్కై ఎండోమెంట్ పరిధిలోకి చేర్చారని ఆరోపించారు. దేవాలయంలోగానీ, గ్రామంలోగానీ ఎలాంటి నోటీసులు ఏర్పాటు చేయలేదని తెలిపారు.అలాగే జగ్గుతండా గ్రామ పంచాయతీ కార్యదర్శికి, సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు సైతం ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకోకుండా ఈ ప్రక్రియ చేపట్టారని వారు పేర్కొన్నారు. దేవాలయానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అలాగే కొంతమంది సోషల్ మీడియా వాట్సాప్ గ్రూప్ లల్లో తప్పుడు ప్రచారాలు చేసి దేవాలయ ప్రతిష్ట దెబ్బతినేలా మాట్లాడుతూ రెచ్చ గోడుతున్నారని వీరిపై కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మరియు ఎస్పీని కోరారు.ఈ కార్యక్రమంలో సాతులూరి వెంకటయ్య,సాతులూరి బాబు, సాతులూరి వెంకట్రావు,సాతులూరి మాధవరావు, కోడె సుబ్బారావు, భారి కృష్ణయ్య, చలకపల్లి రామారావు, దేవానబోయిన సత్యం, సూరయ్య, నర్సయ్య, శేషగిరి,పాటు రాఘవాపురం గ్రామానికి చెందిన దాదాపు 50 మంది గ్రామస్తులు పాల్గొని తమకు న్యాయం చెయలని కోరారు.

## కోదాడ మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

**అనంతగిరి సెప్టెంబర్ 17 వుదయం**




ఈ నెల 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ను అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనున్న ఈ మెగా జాబ్ మేళా ద్వారా యువతకు అందుబాటులోకి రానున్న ఉద్యోగ అవకాశాలను ప్రతి గ్రామంలోని నిరుద్యోగ యువతకు చేరవేసేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు బాబు నాయక్, మొగలాయి కోట గ్రామ శాఖ అధ్యక్షులు సింగారెడ్డి కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## చనుపల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**అనంతగిరి సెప్టెంబర్17 వుదయం**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని అనంతగిరి మండలం చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ నల్లా భూపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజా పాలన స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం గ్రామంలోని చౌకధరల దుకాణం వద్ద లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి తో పాటు కలిసి పంపిణీ చేశారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసి నాగరాజు,మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పిహెచ్సీ చర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ డైరెక్టర్ డా. పద్మజ



**చర్ల, సెప్టెంబర్ 17: (వుదయం ప్రతినిధి)**

చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హైదరాబాద్కు చెందిన అడిషనల్ డైరెక్టర్ (ఎం&ఎఫ్) డాక్టర్ పద్మజ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్సీలోని వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, సిబ్బంది నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాలపై ఆరా తీశారు. మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ పాజిటివ్గా నమోదైన కేసులను తప్పనిసరిగా పరిశీలించాలని డాక్టర్ పద్మజ సూచించారు. మలేరియా కేసులు పెరగకుండా యాంటీ లార్వా కార్యక్రమాలు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ నుంచి చర్ల ప్రాంతానికి వచ్చే జ్వరపీడితులను తప్పనిసరిగా పరీక్షించాలని, వారి వివరాలతో కూడిన జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపించాలని సూచించారు. అనంతరం పిహెచ్సీ ఆవరణలో మొక్కలు నాటారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ, పీఓ మలేరియా డాక్టర్ శ్రీధర్, పిహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక, హోమియో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డీపీఎంఓ పాయం శ్రీనివాసరావు, సీహెచ్ఓ రమాదేవి, ఏఎంఓ కృష్ణయ్య, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రాధాకృష్ణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ స్కూల్ గణేష్ నిమజ్జనం

**కోదాడ సెప్టెంబర్ 17(వుదయం)**



విద్యార్థినులు విద్యతో పాటు చిన్నతనం నుంచే భక్తిభావాలు అలవర్చుకోవాలని హైదరాబాద్ ప్రైడ్ పబ్లిక్ స్కూల్, గర్ల్స్ కళాశాల ప్రిన్సిపాల్ పుల్లూరి వెంకట నారాయణ అన్నారు. గురువారం పాఠశాల ప్రాంగణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మేళతాళాల నడుమ గణేష్ మహారాజ్ కి జై అనే నినాదాలతో పట్టణంలోని ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో విద్యార్థినులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ గోవర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ కన్నయ్య, క్యాంపస్ ఇంచార్జ్ రాయుడు, ఉపాధ్యాయులు రవీందర్ నాయక్, వెంకట్ రెడ్డి, దుర్గా ప్రసాద్, వెంకట్, ఆంజనేయులు, శ్రీను, గౌసియా, హర్షవర్ధన్, బ్రాహ్మణి, గౌసియా,సుమలత తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఏఐటీయూసీ పోరాటం

**కల్లూరు మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ**

**కల్లూరు సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి)**



పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కల్లూరు మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె, మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్లతో జరిగిన చర్చలు సఫలం కావడంతో తాత్కాలికంగా విరమించబడింది. 4 నెలల వేతనం విడుదల: పెండింగ్ జీతాల్లో భాగంగా 6 నెలల జీతాలు చెల్లించేందుకు అధికారులు అంగీకరించారు. అందులో భాగంగా తక్షణమే 4 నెలల వేతనాన్ని విడుదల చేయగా, మిగిలిన 2 నెలల జీతాన్ని అక్టోబర్ 1 నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చారు. పీఎఫ్, ఈఎస్ఐ డిమాండ్: కార్మికులకు తక్షణమే పీఎఫ్ (PF), ఈఎస్ఐ (ESI) సౌకర్యాలు కల్పించాలని, ఇకపై జీతాల చెల్లింపుల్లో ఆలస్యం పునరావృతం కాకుండా చూసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పాల్గొన్న నాయకులు: ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సింగు నరసింహారావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, వేము రాంబాబు, దండు ఆదినారాయణ, ఓడల కృష్ణ, సయ్యద్ వజీర్ మియా తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను హైదరాబాద్ తరహాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ జిల్లా**

**వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17**



నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం చెరువుపల్లిలో రూ.35 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాను హైదరాబాద్ తరహాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. నల్లగొండ నియోజకవర్గం, మున్సిపల్ కార్పొరేషన్ను రాష్ట్రానికి రోల్ మోడల్గా తీర్చిదిద్దుతాం. తిప్పర్తి, కనగల్ మండలాల్లో రూ.30 కోట్లతో ఆసుపత్రులు, తిప్పర్తిలో రూ.14.70 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్, రూ.6 కోట్లతో జూనియర్ కళాశాల పలు అభివృద్ధి పనులు చేపడుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేసి సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాం. ఎల్నినోతో పాటు ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అండగా నిలుస్తుంది. సొరంగ మార్గాన్ని పూర్తి చేయడం తన జీవితానికి దక్కే గొప్ప సంతృప్తి అని మంత్రి పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వై.అశోక్ రెడ్డి,ఆర్ అండ్ బి అధికారులు, తిప్పర్తి మాజీ జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాదూరి శ్రీనివాస్ రెడ్డి, తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్, చింతకుంట్ల రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, వద్దే సైదిరెడ్డి, పాశం సునంద సంపత్ రెడ్డి, శ్యాంసుందర్, మోష, సందీప్ రెడ్డి, నలపరాజు శ్రీను, ప్రశాంత్, దాసరి జానయ్య, కారే శ్రీరాములు, లక్ష్మయ్య, షబ్బీర్ బాబా తదితరులు ఉన్నారు.

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది



**కౌన్సిలర్లు ఝాన్సీ రమేష్, సాయికిరణ్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 వుదయం ప్రతినిధి**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని 43వ వార్డు నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు, రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. గత 38 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీకి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్-స్రవంతి, సుంకరి సందీప్-శ్రావణి, యాపాల వెంకటరెడ్డి-అరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్య-సత్యవతి, గుంజ రామకృష్ణ-కోటేశ్వరి, శ్రీరామ్ భవాని, బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు, కరాటే సయ్యద్, మీనయ్య, వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల, లావణ్య, విజయ, రమణి, రమణ, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్య చికిత్స శిబిరం 23 వరకు కొనసాగింపు

**మునగాల, సెప్టెంబర్ 17 (వుదయం):-**

ప్రజల సౌకర్యార్థం మునగాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య చికిత్స శిబిరాన్ని సెప్టెంబర్ 17 నుంచి 23వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మునగాల కేంద్రంలోని వాసవి భవన్ పక్కన, ఆంధ్రా బ్యాంకు సమీపంలో చిల్లంచర్ల ప్రభాకర్ ఇంటి వద్ద ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. నిపుణులైన థెరపిస్ట్ డీకే వైష్ణవ్ ఆధ్వర్యంలో నడుము నొప్పి, నడుము నొప్పులు, కీళ్ల నొప్పులు, తుంటి నొప్పి, మెడ నొప్పి, మోకాళ్ల నొప్పులు, భుజం నొప్పి తదితర సమస్యలకు చికిత్స అందించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో ఉచితంగా చికిత్స అందించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సూచనలు అందిస్తామని పేర్కొన్నారు. పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.



## కోదాడ పట్టణంలో ముగ్గురికి కరెంట్ షాక్.. ఒకరు మృతి

**కోదాడ సెప్టెంబర్ 17 (వుదయం)**

నూతనఇంటినిర్మాణంలోభాగంగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో తమ్మిశెట్టి గణేష్ (21) యువకుడు మృతి. మృతుడు నేరేడుచర్ల పొనుగోడు గ్రామానికి చెందిన గణేష్, బిల్డింగ్ స్లాబ్ వేస్తుండగా గణేష్ చేతిలో ఉన్న ఇనుప పైపులు కరెంట్ తీగలకు తగలడంతో కరెంట్ షాక్ తో గణేష్ అక్కడికక్కడే మృతి. మరో ఇద్దరికీ కరెంట్ షాక్ స్వల్పంగా తగలడంతో తప్పిన ప్రమాదం.



## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు**

**మునగాల, సెప్టెంబర్ 17 (వుదయం):-**

నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 19వ తేదీన కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మునగాల మండల అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ప్రయత్నించాలని కోరారు. అదేవిధంగా మెగా జాబ్ మేళాపై టీఆర్ఎస్ నాయకులు నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాసర్ల కోటేశ్వరరావు తెలిపారు. నిరుద్యోగ యువత వాస్తవాలను తెలుసుకుని జాబ్ మేళాలో పాల్గొనాలని ఆయన కోరారు.

## సకల కళలకు ఆరాధ్య దైవం విశ్వకర్మ భగవానుడు: స్వర్ణకార సంఘం అధ్యక్షులు పరిపూర్ణచారి

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



సృష్టిలో ఉన్న సకల కళలకు, వృత్తులకు ఆరాధ్య దైవం విశ్వకర్మ భగవానుడని సూర్యాపేట స్వర్ణకార సంఘం అధ్యక్షులు పరిపూర్ణచారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో అయ్యగారు వజ్రాల అన్వేష్ చేతుల మీదుగా విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హోమం రంగు దిలీప్ కుమార్, శ్రీదేవి దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణచారి మాట్లాడుతూ.. విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా, దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని అన్నారు. ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని తెలిపారు. ఇంజనీర్లు, చేతి వృత్తులవారు, మెకానిక్లు, కార్మికులు, పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాలని, పనుల్లో నైపుణ్యం, సామర్థ్యం పెంపొందాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి నర్సింహాచారి, ఉపాధ్యక్షులు దామోదరచారి, కోశాధికారి శంకర్, కమిటీ సభ్యులు శ్రీపాద లక్ష్మణచారి, కె. శంకర్, బండపల్లి పాండురంగాచారి, భాస్కరచారి, వజ్రాల శ్రీను, విశ్వకర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు

**కల్లూరు,సెప్టెంబర్ 17 :(వుదయం ప్రతినిధి)**



మండల పరిధిలో కొత్త యర్రబోయినపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోటు శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించారు. అనంతరం పోట్రు శ్రీనివాసరావు మాట్లాడుతూ, గ్రామంలో పశువులు గురించి రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, దోమకాటు వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు చూసించరు. ఈ శిబిరంలోని 28 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ రూపు కుమారు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు ఖమ్మం మాట్లాడుతూ, పశువు మూడవ నెలలోనే మరలా తిరిగి కట్టించాలి కట్టించిన మూడవ నెలలో చూడు పరీక్ష చేపించాలని చూసించారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ మమత గోపాలమిత్ర సూపర్వైజర్ టి, వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్ ,బి వెంకటేశ్వర్లు ,అప్పారావు, కోటేశ్వరరావు, విజయ్ కుమార్ ,శివ కృష్ణ హనుమంతరావు, పి వెంకటేశ్వర్లు, రమేష్ , కె .విజయ భాస్కర్, గ్రామ రైతుల పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా విమోచన దినోత్సవం, మోదీ పుట్టినరోజు వేడుకలు

- **అమరవీరులకు బీజేపీ శ్రేణుల నివాళ్లు**
- **ఉత్సాహంగా రక్తదాన శిబిరం.. పాల్గొన్న ముదిగొండ రామాంజ నేయులు, భూతరాజు శ్రీహరి**

**చండూరు, సెప్టెంబర్ 17 (వుదయం):**



మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను అత్యంత కోలాహలంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విమోచన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పార్టీ నాయకులు వారికి ఘనంగా నివాళులర్పించారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దేశ సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న మోదీకి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పార్టీ శ్రేణులు, యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు, మున్సిపల్ అధ్యక్షుడు భూతరాజు శ్రీహరి, రాష్ట్ర నాయకుడు కోమటి వీరేశం, నల్లగొండ జిల్లా కార్యదర్శి వరికుప్పల గిరి, సీనియర్ నాయకులు బొబ్బల మురళి మనోహర్ రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిన్నింటి నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, సముద్రాల వెంకన్న, తడకమల్ల అశ్విని శ్రీధర్, సామ వెంకట్ రెడ్డి, దోటి కిరణ్, పేర్ల గణేష్ పాల్గొన్నారు. అలాగే ప్రధాన కార్యదర్శులు పడసనబోయిన శ్రీను, ఆవుల అశోక్, సోమ శంకర్, గొల్లగూడెం ఉపసర్పంచ్ పల్లెపు స్వామి, ఇడికుడ ఉపసర్పంచ్ కడారి నర్సింహా, మండల ఉపాధ్యక్షుడు నలపరాజు యాదగిరి, వార్డు మెంబర్లు కట్కూరి రామలింగయ్య, వరికుప్పల వెంకన్న, బూత్ అధ్యక్షులు నిమ్మల వెంకన్న, నలపరాజు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్**

**నల్గొండ జిల్లా**

**వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 17**



నల్గొండ పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లమోతు భాస్కర్ రావు చిరుమర్తి లింగయ్యతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ఘనంగా వేడుకలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమంలో.. మాజీ ఆర్వో మాలే శరణ్య రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ,బక్క పిచ్చయ్య అభిమన్యు శ్రీనివాస్,కంచన పల్లి రవీందర్ రావు, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ తిప్పర్తి నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు, అయిత గోని యాదయ్య పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఎస్కే కరీం పాషా బొజ్జ వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి,కార్పోరేటర్లు మారగోని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కుందూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్, గోపగోని స్వాతి రాజశేఖర్,.. మాజీ కౌన్సిలర్లు రావుల శ్రీనివాస్ రెడ్డి మెరుగు గోపి,జమాల్ ఖాద్రి,పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి,మిర్యాల యాదగిరి పొనుగోటి జనార్దన్ రావు,అల్లి వేణు తవిటి కృష్ణ కందుల లక్ష్మయ్య, బడుపుల శంకర్ కన్నారావు, కడారి కృష్ణయ్య గోండెబోయిన జంగయ్య, కోట్ల జయపాల్ రెడ్డి సల్వాది సైదులు,పంతంగి శ్రీనాద్ నారగోని నర్సింహ, పెండెం ధనుంజయ మామిడి పద్మ, కోంద్ర స్వరూప, కొప్పోలు విమలమ్మ, నర్రా నిర్మల కంచర్ల విజయ..చందు వంశీ,వజ్జే శ్రీనివాస్ కంకణాల వెంకట్ రెడ్డి, మోదుగు రాజవర్ధన్ రెడ్డి,జహంగీర్ నజీర్ పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు
- 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ
- 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ – రూ.141.64 కోట్ల సబ్సిడీ
- 5,982 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం
- 48,188 మందికి ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్రచికిత్సలు – రూ.120.56 కోట్ల లబ్ధి
- రూ.82 కోట్లతో నాలుగు వరుసల పెద్దపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు
- ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్




**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, పారదర్శక పాలనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి 410 చౌకధరల దుకాణాల ద్వారా ప్రతి నెల 4,548 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రూ.14 కోట్ల సబ్సిడీతో 4.74 లక్షల సిలిండర్లను 1.19 లక్షల మంది లబ్ధిదారులకు రూ.500కే అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.245.27 కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 1,40,116 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తూ ఇప్పటివరకు రూ.141.64 కోట్ల సబ్సిడీ అందించామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో జిల్లాకు మంజూరైన 7,199 ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి ఆధారంగా ఇప్పటివరకు 5,982 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.135 కోట్ల ఆర్థిక సహాయం జమ చేశామని చెప్పారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. వ్యవసాయ రంగానికి 75,257 కనెక్షన్ల ద్వారా 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ ఏటా రూ.101 కోట్ల సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్ విస్తరణలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 571 ఎకరాల్లో పంటను విస్తరించామని, మొదటి సంవత్సరం తోటల ఏర్పాటుకు రూ.86.79 లక్షలు, 2, 3, 4వ సంవత్సరాల నిర్వహణకు 2,173 ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంటకు రూ.91.27 లక్షలు, తెలంగాణ సూక్ష్మ నీటి సేద్య పథకం కింద 567 ఎకరాలకు రూ.1.33 కోట్ల రాయితీ అందించామని వివరించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ఉచిత అల్పాహార పథకాన్ని అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా మంథనిలో రూ.7.50 కోట్ల వ్యయంతో కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారని చెప్పారు. హరే రామ ట్రస్టు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వంటశాల ద్వారా 694 ప్రభుత్వ పాఠశాలలు, 17 జూనియర్ కళాశాలల్లోని సుమారు 40 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ నంది మేడారంలో రూ.51.28 కోట్లతో 7,682 కిలోవాట్ల సోలార్ మోడల్ ప్రాజెక్టు, పీఎం సూర్య ఘర్ ద్వారా 1,517 సోలార్ కనెక్షన్లు, పీఎం–కుసుమ్ ద్వారా 9.50 మెగావాట్ల ప్రాజెక్టులకు చర్యలు చేపట్టామని ప్రభుత్వ విప్ తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని ప్రభుత్వ విప్ తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల్లో 100 శాతం లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో 4,969 మంది మహిళలకు, అసంక్రామిక వ్యాధుల స్క్రీనింగ్‌లో 3.01 లక్షల మందికి పరీక్షలు నిర్వహించామని తెలిపారు.108, 102 సేవల ద్వారా 24 వేల మందికి పైగా అత్యవసర రవాణా సేవలు అందించామని చెప్పారు. గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ మొదటి దశలో సుమారు 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతోందని ప్రభుత్వ విప్ తెలిపారు. రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేశామని చెప్పారు. పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపోను ప్రజా ప్రభుత్వం సాకారం చేస్తోందని ప్రభుత్వ విప్ అన్నారు. బస్ డిపో నిర్మాణానికి ఆర్టీసీ రూ.8.40 కోట్లు మంజూరు చేసిందని, పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే నిర్మాణాన్ని పూర్తి చేసి పెద్దపల్లి ప్రజలకు బస్ డిపోను అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు.

పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి రూ.82 కోట్లు మంజూరు చేశారని ప్రభుత్వ విప్ తెలిపారు. నాలుగు వరుసలుగా, సెంట్రల్ లైటింగ్‌తో నిర్మించనున్న ఈ బైపాస్ రోడ్డు పట్టణ ట్రాఫిక్ రద్దీని తగ్గించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించనుందని చెప్పారు.

పెద్దపల్లి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి ఊతమిస్తూ టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు మంజూరు చేసి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని ప్రభుత్వ విప్ తెలిపారు. టీ–ఐడియా, టీ–ప్రైడ్ పథకాల కింద 24 పరిశ్రమలకు రూ.4.49 కోట్ల సబ్సిడీ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం ద్వారా 29 యూనిట్లకు రూ.1.19 కోట్ల సబ్సిడీ అందించామని చెప్పారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు మంథని మండలంలో 2 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్లగ్ అండ్ ప్లే గార్మెంటింగ్ యూనిట్ల కోసం కేటాయించామని తెలిపారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించామని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి కృషితో కోకాకోలా సంస్థ రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో పెద్దపల్లి జిల్లాకు వచ్చిందని ప్రభుత్వ విప్ తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించామని చెప్పారు. ఈ పరిశ్రమతో స్థానిక యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పెద్దపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కీలకంగా మారనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, కలెక్టరేట్ ఏఓ ప్రకాష్, ఏసిపి జి. కృష్ణ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో అభివృద్ధి పథంలో రాజన్న జిల్లా

- ప్రజాపాలన దినోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- రూ.390 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులు



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి) :**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితె తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సెప్టెంబరు 17, 1948న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రోజును ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులకు ఇప్పటివరకు రూ.390 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం వరకు రూ.47.86 కోట్లతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని చెప్పారు. ఆలయ విస్తరణ, నిత్యాన్నదాన సత్రం పనులకు రూ.111.25 కోట్లు వెచ్చిస్తుండగా, అదనంగా రూ.99.40 కోట్లు మంజూరయ్యాయని వివరించారు,గుడి చెరువు బండ్ పార్కు, బద్ది పోచమ్మ ఆలయ అభివృద్ధి, నాంపెల్లి గుట్టపై ఎయిర్‌క్రాఫ్ట్ ఏర్పాటు, గోశాల కోసం 40 ఎకరాల భూకేటాయింపు తదితర పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.మహిళా సంఘాలకు రూ.187 కోట్ల రుణాలు

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1,563 స్వయం సహాయక సంఘాలకు రూ.187 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. స్త్రీనిధి ద్వారా రూ.20 కోట్ల రుణాలు ఇచ్చామని, చేయూత పింఛన్ల కింద 1.13 లక్షల మందికి నెలకు రూ.24.40 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నేత కార్మికులకు ఉపాధి

ఇందిరా మహిళా శక్తి చీరల తయారీకి తొలి విడతగా 4.70 కోట్ల మీటర్ల వస్త్రోత్పత్తి ఆర్డర్‌ను జిల్లాలోని 133 మ్యాక్స్ సంఘాలకు కేటాయించామని తెలిపారు. దీని ద్వారా సుమారు 6 వేల మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. నేతన్న పొదుపు పథకం కింద 4,963 మంది మరమగ్గాల కార్మికులకు రూ.12.40 కోట్ల ప్రభుత్వ వాటా విడుదల చేసినట్లు చెప్పారు.రైతులకు రూ.520 కోట్లకు పైగా ప్రయోజనం రైతు భరోసా కింద 1,27,884 మంది రైతుల ఖాతాల్లో రూ.149.32 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. 46,492 మంది రైతులకు రూ.370.75 కోట్ల రుణమాఫీ చేసినట్లు వెల్లడించారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ 3,003 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు పేర్కొన్నారు.24,643 కొత్త రేషన్ కార్డులు జిల్లాలో 24,643 కొత్త రేషన్ కార్డులు, 1,95,915 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. 5.77 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1,04,058 కుటుంబాలకు రూ.11.51 కోట్ల సబ్సిడీ జమ చేసినట్లు తెలిపారు, అలాగే జిల్లాలో 7,088 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా 3,797 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు, మహాలక్ష్మి పథకం కింద మహిళలు 4.57 కోట్ల జీరో టికెట్లపై ప్రయాణించారని, ఇందుకు రూ.184.85 కోట్ల విలువైన ప్రయోజనం కలిగిందన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 28.79 లక్షల జీరో కరెంట్ బిల్లులు జారీ చేసి రూ.113 కోట్ల ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు.విద్య, వైద్యానికి ప్రాధాన్యం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 1,948 ప్రసవాలు నిర్వహించగా, ఆరోగ్యశ్రీ కింద 4,692 మంది రూ.14 కోట్ల విలువైన వైద్య సేవలు పొందారని చెప్పారు. వేములవాడ నియోజకవర్గం మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.యువతకు నైపుణ్య శిక్షణ రుద్రంగిలో రూ.45.15 కోట్లతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు తెలిపారు, మండేపల్లిలో తాత్కాలిక ఏటీసీ ద్వారా యువతకు ఏడు విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధుల సహకారం అభినందనీయమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్వో జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్‌బాబు, కేవీఎస్‌బీ కుమారి, డీఎస్పీలు నాగేంద్రాచారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**జగిత్యాల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

సృష్టికి మూలకర్త దేవ శిల్పి అయిన భగవాన్ విశ్వకర్మ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి రాజగౌడ్ లు భగవాన్ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు విశ్వకర్మ జయంతి ప్రాముఖ్యతను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు భగవాన్ విశ్వకర్మను సృష్టికి మూలకర్తగా దేవ శిల్పిగా భక్తులు కొలుస్తారని ప్రతి సంవత్సరం కన్యా సంక్రాంతి సందర్భంగా విశ్వకర్మ జయంతిని జరుపుకుంటారని అధికారులు తెలిపారు ఇంజనీర్లు చేతివృత్తులవారు మెకానిక్‌లు కార్మికులు పరిశ్రమల యజమానులు తమ వృత్తి నైపుణ్యాలు మరింత అభివృద్ధి చెందాలని పనుల్లో నైపుణ్యం సామర్థ్యం పెంపొందాలని విశ్వకర్మను భక్తిశ్రద్ధలతో స్మరించుకుంటారని పేర్కొన్నారు పరిశ్రమలు వర్క్‌షాప్‌లు వివిధ సంస్థల్లో ఉపయోగించే యంత్రాలు వాహనాలు పనిముట్లను శుభ్రం చేసి వాటికి ప్రత్యేక పూజలు నిర్వహించడం విశ్వకర్మ జయంతి సందర్భంగా పాటించే ఆచారమని తెలిపారు సాంకేతిక రంగం చేతివృత్తులు పారిశ్రామిక అభివృద్ధిలో విశ్వకర్మ ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ ప్రతి ఒక్కరూ తమ వృత్తి పట్ల అంకితభావంతో పని చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జేఏసీ సమావేశంలో డిమాండ్ల అమలుపై స్పష్టత ఇవ్వాలి

**తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుల్ల రాజేందర్**

**ముత్తారం సెప్టెంబర్ 27(వుదయం ప్రతినిధి):**



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు,గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ప్రతినిధులతో ఈ నెల 18న నిర్వహించనున్న సమావేశంలో కేవలం చర్చలు, హామీలకే పరిమితం కాకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల ప్రధాన సమస్యలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుని అమలు చర్యలను ప్రకటించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ (టీటీయూ) పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాజేందర్ కోరారు.శుక్రవారం జరగనున్న జేఏసీ సమావేశం ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాలకు అత్యంత ప్రాధాన్యత కలిగినదిగా ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా పీఆర్సీ ప్రక్రియను తక్షణమే ప్రారంభించి అమలుకు కాలపరిమితి నిర్ణయించాలని,నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ఉద్యోగులు,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను వెంటనే ప్రకటించి,బకాయిల చెల్లింపుకు స్పష్టమైన షెడ్యూల్ వెల్లడించాలని కోరారు.సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణపై ప్రభుత్వం స్పష్టమైన విధాన నిర్ణయం తీసుకోవాలని కుల్ల రాజేందర్ అన్నారు.ఇందుకు అవసరమైన నిబంధనల మార్పులు,అమలు తేదీలు,మార్గదర్శకాలను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు,ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను శాఖల వారీగా గుర్తించి వాటి చెల్లింపులకు గడువు నిర్దేశించాలని సూచించారు.ఉద్యోగుల వేతనాలు,పెన్షన్,సేవా ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో రాజీ పడకుండా జేఏసీ స్పష్టమైన వైఖరి అవలంబించాలని ఆయన కోరారు.సమావేశంలో ప్రభుత్వం నుంచి కేవలం మౌఖిక హామీలు కాకుండా లిఖితపూర్వక హామీలు,అధికారిక ఉత్తర్వులు,అమలు తేదీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయాలు,అమలు కాలపట్టిక వెలువడని పక్షంలో జేఏసీ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమ కార్యక్రమాలను దశలవారీగా చేపట్టాలని రాజేందర్ కుల్ల పేర్కొన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధనకు జేఏసీ ప్రతినిధ్యంగా నిలిచి సమస్యల పరిష్కారానికి నిర్ణయాత్మకంగా ముందుకు సాగాలని ఆయన గురువారం కోరారు.

# స్టేట్ లెవెల్ చెస్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన కేపీఎస్ విద్యార్థులు

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**




జగిత్యాలలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ అండర్ 17 చెస్ ఛాంపియన్ షిప్ లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కేపీఎస్) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు వరుసగా ఐదు రౌండ్లలో విజయాలు సాధించి టాప్ 5 విజేతలుగా నిలిచి స్టేట్ లెవెల్ ఎస్ జి ఎఫ్ చెస్ ఛాంపియన్ షిప్ కు ఎంపికైన కేపీఎస్ విద్యార్థులు విగ్నేష్ 9వ తరగతి శ్రీకీర్తన 10వ తరగతి వేదశ్రీ 10వ తరగతి ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ కే పి ఎస్ పిటి టీచర్స్ చెస్ కోచ్ మాస్టర్ మైండ్ అజయ్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు చదువుతో పాటు క్రీడల్లోనూ కేపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం పాఠశాలకు గర్వకారణమని కరెస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

# వార్డు సమస్యలపై సర్పంచ్ కు వినతి

**రామడుగు, 17 సెప్టెంబర్(వు దయం ప్రతినిధి)**



కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాలరావుపేటగ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సభలో రెండవ వార్డులో ఉన్న సమస్యల మీద సర్పంచ్ ఎడవెల్లి వనజ నరేందర్ రెడ్డి కార్యదర్శికి గ్రామ బేడ బుడగ జంగం యూత్ సభ్యులు వినతి పత్రం ఇచ్చారు. వార్డులో విద్యుత్ లోవోల్టేజ్ కారణంగా ఉదయం లోవోల్టేజ్ వస్తుందని దానిని పరిష్కరించాలని, అలాగే డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షాకాలంలో ఇండ్లలో వర్షపు నీరు బయటికి పోలేక ఇబ్బందులు పడుతున్నామని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఇట్టి సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం యూత్ ప్రెసిడెంట్ పురాణం రమేష్, వైస్ ప్రెసిడెంట్ తుర్పాటి అనిల్,క్యాషియర్ కళ్లెం తిరుపతి, కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: కొత్త శ్రీనివాస్**

**మంథని, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంథని సింగిల్‌విండో కార్యాలయంలో గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగిల్‌విండో సంఘం అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్ల అరాచకాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు, దాసరి లక్ష్మీ మొండయ్య, కార్యదర్శి బొద్దుల సమ్మయ్యతో పాటు సిబ్బంది దుబ్బాక సదాశివ్, బెజ్జెంకి సదానంద్, నారమల్ల విద్యాసాగర్, కొత్త స్వప్న, పైడాకుల రాకేష్, గూడెల్లి మధుమోహన్, మోతుకూరి సాగర్, నారమల్ల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమానికి కృషి చేసింది కేసీఆరే

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**కాంగ్రెస్ హయాంలో హామీలే తప్ప అమలు లేదు: పుట్ట మధూకర్**

**మంథని, సెప్టెంబర్ 17: (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని నియోజక వర్గం మల్హర్ మండలం దుబ్బపేట గ్రామపంచాయతీ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనులకు స్వయం పాలన కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ.13,412 కోట్లు కేటాయించడంతో పాటు ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచినట్లు తెలిపారు. గిరి వికాసం ద్వారా గిరిజనుల వ్యవసాయ భూములను సాగులోకి తీసుకురావడంతో పాటు రోడ్లు, తాగునీరు, విద్య, గురుకులాలు, ఐటీ, నీట్ కోచింగ్ వంటి పలు కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా హామీల అమలులో పురోగతి కనిపించడం లేదని పుట్ట మధూకర్ విమర్శించారు. ఎస్టీ డిక్లరేషన్‌లో పేర్కొన్న పోడు భూములకు పట్టాలు, కొత్త ట్రైబల్ కార్పొరేషన్లు, ఐటీడీఏల ఏర్పాటు తదితర హామీలు అమలు కాలేదని ఆరోపించారు. మానిఫెస్టో చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17: (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం అమరవీరులు చేసిన త్యాగాలను నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షులు మల్యాల మారుతి**

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం పార్టీ మండల కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను నిర్వహించిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు అలాగే నిజాం పాలనలో ఎంతో మంది ప్రాణ త్యాగం చేసి అమరులయ్యారని వారు గుర్తు చేశారు అనంతరం ప్రజా నాయకులు భారత ప్రధాని నరేంద్ర మోదీ 76 జన్మదినం సందర్భంగా బీజేపి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు చేపట్టి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు కలగాలని ఇక ముందు కూడా దేశ సేవలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తూ పూజ అనంతరం మిఠాయి పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కొడిపెల్లి గోపాల్ రెడ్డి బీజేపీ రాజన్న సిరిసిల్లా జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ సీనియర్ నాయకులు బద్రి సత్యం గాందారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ నరెడ్ల రవి గడ్డం జీవన్ రెడ్డి దండిక లింగం బొమ్మ మధు కంటే రాజం ఆరే శివ కాసోజి ప్రతాప్ రాంసింగ్ ప్రసాద్ రాజేష్ మహేష్ కిషోర్ శ్రీకర్ వినయ్ కమలాకర్ మహేష్ గంగాధర్ చారి ప్రభూ ప్రశాంత్ సాయి భూమయ్య వీరేందర్ మల్లేష్ రాజేందర్ భారతీయ జనతా భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**ముత్తారం, సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి):**




ముత్తారం మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా గురువారం జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సుద్దాటి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సృష్టి నిర్మాణానికి ప్రతీకగా నిలిచారని, శిల్పకళలు, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.విశ్వకర్మ జయంతి వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు.అదేవిధంగా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు అకోజు అశోక్ చారి జెండాను ఆవిష్కరించారు. అనంతరం విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల స్వర్ణకార అధ్యక్షుడు ఆకోజు అశోక చారి, రమేష్,చక్రపాణి,మారుపాక మధుకర్,కర్ణాకర్,సతీష్,రామగిరి రాజేశం,పూసాల సంపూర్ణ చారి,తేజ మూర్తి,రామ స్వామి, ఆలయ అర్చకులు బొజ్జ వెంకటేష్ చారి,అలువోజు సుధాకర్ కుల్ల చంద్రమౌళి, అమ్ము శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల సంక్షేమానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది

**పుట్ట మధూకర్**

**మంథని, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, శాంతి వెల్లివిరియాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆకాంక్షించారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు మంథని నియోజకవర్గ విశ్వకర్మ కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. శిల్ప, నిర్మాణ రంగాలతో పాటు సమాజ అభివృద్ధిలో విశ్వకర్మ కుటుంబాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వారి వృత్తి నైపుణ్యానికి తగిన గుర్తింపు, గౌరవం లభించాల్సిన అవసరం ఉందన్నారు. విశ్వకర్మ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని పుట్ట మధూకర్ కోరారు.

# సమైక్యతా స్ఫూర్తిని చాటుతూ.. జాతీయ జెండాకు వందనం

**వేములవాడ, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి) :**



జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రామతీర్థపు రాజు పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జాతీయ సమైక్యత, సౌభ్రాతృత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, తెలంగాణ ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంగళ శ్రీకాంత్‌గౌడ్, వాసాల శ్రీనివాస్, ఏస తిరుపతి, వెంకట్‌రెడ్డి, సిరిగిరి చందు, కొండ కనకయ్య, ఏనుగు తిరుపతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, జోగిని శంకర్, కందుల క్రాంతి, రేగుల రాజేశం, సుంకపాక రాజు, గోలి మహేష్, నిమ్మశెట్టి రాజు, గుడిసె సదానందం, ఉల్లెందుల అంజయ్య, మామిండ్ల కనకరాజు, ఐలవేని రాజేందర్, గోస్కుల నర్సయ్య, జంగిటి సంజీవ్, ప్రేమ్‌చారి, పోతు అనిల్, అంజత్ పాషా, ఉమర్, గుడిసె దేవరాజు, అసద్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు!




- సురక్షిత తాగునీటి సరఫరా, కమ్యూనిటీ మరుగుదొడ్లపై దృష్టి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలో స్వచ్ఛత పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా నీరు, పారిశుద్ధ్య మిషన్‌పై వివిధ శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 'స్వచ్ఛత హీ సేవా–2026' పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి ప్రతి నెలా 250 నీటి నమూనాలను రసాయన పరీక్షలకు, 50 నమూనాలను బ్యాక్టీరియా పరీక్షలకు సేకరిస్తున్నట్లు మిషన్ భగీరథ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ సురక్షిత తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఇందిరమ్మ ఇళ్లలో లక్ష్యం మేరకు మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. దేవాలయాలు, బస్టాండ్లు, మార్కెట్లు, కొత్తగా నిర్మించిన వీవో, అంగన్‌వాడీ భవనాల వద్ద ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకుని కమ్యూనిటీ మరుగుదొడ్లు నిర్మించాలని సూచించారు. పురోగతిలో ఉన్న పనులను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మురుగునీటి నిర్వహణ కోసం డ్రెయినేజీ ఎండింగ్ వద్ద సోక్‌పిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వేములవాడ, సిరిసిల్ల డివిజన్లలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లకు స్థలాలను గుర్తించినందున పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా అవగాహన కల్పించాలని, స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసి బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు నిర్వహించనున్న 'స్వచ్ఛత హీ సేవా–2026' కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయడంతోపాటు అవసరమైన చోట రంగులు వేయించాలని ఆదేశించారు. చెరువులు, నీటి కుంటలు, కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఎస్‌బీఎం సురేశ్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన మైనారిటీ వెల్ఫేర్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి అజాహారుద్దీన్
- జిల్లా ప్రగతి నివేదికను ఉపన్యాసించిన మంత్రి



జగిత్యాల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మైనారిటీ వెల్ఫేర్ పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి అజాహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్ జిల్లా రెవెన్యూ అధికారి కె వై ప్రసాద్ జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ పాల్గొన్నారు. అనంతరం పురాతన దేవాలయాల అభివృద్ధిలో భాగంగా ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ ఆలయ పునర్నిర్మాణానికి 2027 గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని 200 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారు ఇటీవలే ఉప ముఖ్యమంత్రి చే శంకు స్థాపన పనులు నిర్వహించడం జరిగినది

**అర్హులందరికీ నూతన స్మార్ట్ రేషన్ కార్డులు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన నూతన స్మార్ట్ కార్డు లలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్దిదారులకు 3 లక్షల 53 వేల 682 మందికి అందించడం జరుగుతుంది.

**నూతన చేయూత పెన్షన్లు**

జగిత్యాల జిల్లాలో వృద్ధులు వితంతువులు చేనేత గీత బీడీ కార్మికులు ఒంటరి మహిళలు హెచ్ఐవి/ఎయిడ్స్ ఫైలేరియా డయాలసిస్ బాధితులు తదితర 11 కేటగిరీలకు చెందిన 2,14,076 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు 46 కోట్ల 26 లక్షల రూపాయల పెన్షన్లు అందిస్తున్నాం నూతన పెన్షన్ల మంజూరీ కొరకు అన్ని రకాల పెన్షన్ దారుల నుండి 15 వేల 432 దరఖాస్తులు స్వీకరించనైనది

**మహిళా ఆర్థిక సాధికారత**

జిల్లాలో ఇప్పటి వరకు 285 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగింది వడ్డీ మాఫీ కింద 2026–27 ఆర్థిక సంవత్సరానికి 32 కోట్ల 58 లక్షల రూపాయల వడ్డీ మాఫీనిధులను అందించడం జరిగింది స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళలకు 2026–2027 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల 30 లక్షల రూపాయల రుణాలు ఇవ్వడం జరిగింది

**వనమహోత్సవం**

12 వ విడత వనమహోత్సవంలో భాగంగా 2026 –27 సంవత్సరమునకు జిల్లాలోని 380 గ్రామ పంచాయితీలలో నర్సరీలు ఏర్పాటు చేయడం జరిగినది 52 లక్షల మొక్కలు పెంచడం జరిగినది ఇంటి ఆవరణలో మొక్కలు నాటుటకు 21 లక్షల 78 వేల మొక్కలు పంపిణీ చేయడం జరిగినది అవెన్యూ ప్లాంటేషన్ ఈత ప్లాంటేషన్ కమ్యూనిటీ స్థలాలలో 8 లక్షల 66 వేల మొక్కలు నాటడం జరిగినది.

**మహాలక్ష్మి పథకం**

జిల్లాలో ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని 77 కోట్ల 72 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు 328 కోట్ల 56 లక్షల రూపాయల లబ్ధి పొందారు మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 14 లక్షల 10 వేల 844 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది దీనికి 44 కోట్ల 79 లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.

**గృహజ్యోతి**

200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేస్తోంది జిల్లాలో 2 లక్షల 4 వేల 293 సర్వీసులకు గాను 80 కోట్లు 32 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది.

**ఇందిరా మహిళా శక్తి**

జిల్లాలో 22 వ్యక్తి గత యూనిట్లకు 4 కోట్ల 12 లక్షల రూపాయలు లక్ష్యంగా నిర్దేశించగా 65 మహిళా సంఘాల వ్యక్తిగత యూనిట్లకు ఈ ఏడాది 1 కోటి 81 లక్షల రుణాలు ఇప్పించడం జరిగింది జిల్లాలోని (5) మున్సిపాలిటీలలో 18 వేల 310 వీధి వ్యాపారులను గుర్తించి 13 వేల 202 వీధి వ్యాపారులకు బ్యాంకుల ద్వారా 36 కోట్లు 80 లక్షల రూపాయల రుణాలను మంజూరు చేసిననాం.

**ఇందిరమ్మ ఇండ్లు**

ప్రతి పేదవాడి కళ సొంత ఇల్లు. ఈ సొంత ఇంటి కళను సాకారం చేసేందుకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న 10 వేల 365 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగింది ఇప్పటికే 9 వేల 18 ఇండ్ల నిర్మాణాలలో 2 వేల ఐదు వందలా 22 ఇండ్లు పూర్తి కాబడినవి దీనికి గాను 246 కోట్ల 93 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.

**వ్యవసాయ శాఖ**

జిల్లాకు పచ్చి రొట్ట విత్తనాలు ( జీలుగ) 12 వేల 500 క్వింటాళ్లు జనుము 900 ల క్వింటాళ్లు కేటాయించగా ఇప్పటి వరకు 10 వేల 913 క్వింటాళ్లు 892 లక్షల రూపాయల సబ్సిడీతో జీలుగు విత్తనాలను 792 క్వింటాళ్లు 61 లక్షల 50 వేల రూపాయలతో సబ్సిడీతో రైతులకు జనుము విత్తనాలను రైతులకు అందజేయడం జరిగినది రైతు బీమా ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో వివిధ కారణాలతో మరణించిన రైతు కుటుంబాలకు 5 వేల 707 మందికి 285 కోట్ల 35 లక్షల రూపాయల ఆర్థిక చేయూత కల్పించడం జరిగింది.

**విద్యాశాఖ**

రాష్ట్ర ప్రభుత్వం మన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో బోధన అందించేందుకు జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ గాను ప్రతి నియోజకవర్గమునకు 200 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది కేంద్రీయ విద్యాలయ పాఠశాల నిర్వహణకై భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుని ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని తాత్కాలిక భవనంలో అడ్మిషన్లు పూర్తి అయినవి ప్రాథమిక విద్యా వ్యవస్థ బలోపేతానికై ఎఫ్ఎల్ఎన్ డిస్ట్రిక్ట్ సెల్ ప్రారంభించబడింది జిల్లాలోని పిల్లలు అందర్నీ 80 శాతం సామర్థ్యాలు సాదించేలా కార్యాచరణ చేపట్టడం జరిగినది.

**మైనారిటీ సంక్షేమం**

జిల్లాలో మైనారిటీ మహిళలకు 598 కుట్టుమిషన్లు 150 మంది యువతకు స్కిల్ డెవలప్మెంట్ రేవంత్ అన్న సహారా 15 మంది లబ్ధిదారులకు 15 లక్షలు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా 76 మంది లబ్ధిదారులకు 38 లక్షలు మంజూరు చేయడం జరిగినది.

**వైద్య ఆరోగ్యశాఖ**

వైద్య ఆరోగ్య రంగంలో జగిత్యాల జిల్లా గణనీయమైన ప్రగతి సాధించింది జిల్లాలో 102 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు 6 బస్తీ దవాఖానాలు 17 పీ హెచ్ సి లు 5 పట్టణ ఆరోగ్య కేంద్రాలు 3 సి హెచ్ సి లు మాతా శిశు కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ద్వారా సేవలు అందుతున్నాయి ఏప్రిల్–సెప్టెంబర్ – 10– 2026 వరకు జిల్లాలో జరిగిన 4 వేల 324 ప్రసవాల్లో 1865 ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రూపాయలు వరకు ఉచిత వైద్యం అందిస్తూ ఈ ఏడాది 10 వేల 72 చికిత్సలకు గాను 30 కోట్ల 20 లక్షల రూపాయలు ఖర్చు చేశాం

**కార్మిక శాఖ**

జిల్లాలో ఒక లక్షా 8 వేల 566 మంది నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకోగా వివిధ పథకాల క్రింద 16 వేల 659 కార్మికులకు గాను 62.4 కోట్ల ప్రయోజనం కల్పించడం జరిగినది ఎన్ఏసి నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్స్ ద్వారా 6 వేల 761 మంది కార్మికులకు వివిధ రంగాలలో శిక్షణ అందించి 3 కోట్ల 73 లక్షల విలువ గల స్టైపెండ్ అందించడం జరిగినది

**మున్సిపల్ శాఖ**

జగిత్యాల పురపాలక సంఘమునకు 15వ ఆర్థిక సంఘం నిధుల క్రింద 13 కోట్ల 23 లక్షలు మంజూరు కాగా పారిశుద్ధ్య వాహనముల కొనుగోలు ఎస్ డబ్ల్యూ యం నీటి సరఫరాకు సంబందించిన పనులు చేపట్టనైనది అమృత్ 2.0 పథకం క్రింద 38 కోట్ల 48 లక్షలు మంజూరు కాగా ట్యాంక్ నిర్మాణములు 19 కిలోమీటర్ ల పైప్లైన్ పనులు, 2767 గృహాలకు నల్లా కనెక్షన్లు మంజూరు చేయనైనది రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి కి జగిత్యాల జిల్లా సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు శాసనమండలి సభ్యులకు శాసన సభ్యులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు జిల్లా ఉన్నతాధికారులకు పోలీస్ సిబ్బందికి న్యాయాధికారులకు ఉద్యోగులకు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు స్వాతంత్య్ర సమరయోధులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు జిల్లా ప్రజలకు ప్రతి ఒక్కరికీ పేరు పేరునా.. హృదయపూర్వక వందనం తెలియజేస్తున్నానని జై హింద్.. జై తెలంగాణ....ఈ కార్యక్రమంలో జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ



**జిల్లా కలెక్టర్‌తో కలిసి విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు**

పెద్దపల్లి, సెప్టెంబర్-17 (వుదయం ప్రతినిధి)

సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు, డిసిపి రాంరెడ్డి లతో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రాచీన కాలం నుంచి తమ నైపుణ్యం, శ్రమ, సృజనాత్మకతతో సమాజ అభివృద్ధికి విశ్వకర్మలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విరాట్ విశ్వకర్మను దైవస్వరూపంగా భావిస్తూ భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రాచీన కాలం నుంచే విశ్వకర్మలు తమ అద్భుతమైన నైపుణ్యంతో కళలు, వృత్తులు, నిర్మాణ రంగాలకు విశిష్ట సేవలు అందించారని తెలిపారు. వారి నైపుణ్యం, కృషి, సేవలను భావితరాలకు తెలియజేసేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని అన్నారు. విశ్వకర్మ సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రతి రైతు సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- డిజిటల్ పంటల సర్వే లేక ఏ ఒక్క రైతు కూడా సన్న రకం ధాన్యం బోనస్ కోల్పోకూడదు
- రైతులతో సమన్వయంతో క్షేత్రస్థాయిలో సర్వేను పూర్తి చేయాలి
- డిజిటల్ పంటల సర్వేపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను వేగవంతం చేసి, సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మంథని, ముత్తారం, కమాన్ పూర్ ,రామగిరి,మండలాల డిజిటల్ పంటల సర్వేపై సంబంధిత అధికారులతో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో సమీక్షా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న డిజిటల్ పంటల సర్వే పురోగతి, రైతుల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని సూచించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సెప్టెంబర్ 30లోగా పూర్తిచేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని తెలిపారు. డిజిటల్ పంటల సర్వే పూర్తికాకపోవడం వల్ల సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు సంబంధించిన పంట వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏఈఓలు, వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ డిజిటల్ పంటల సర్వేను నిర్వహించాలని ఆదేశించారు. రైతుల నుంచి అవసరమైన వివరాలను సేకరించి, సర్వేను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా సర్వే పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా జాప్యం ఉంటే వెంటనే గుర్తించి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎంపిక చేయబడిన వాలంటీర్లను పర్యవేక్షిస్తూ,ప్రభుత్వ నిర్దేశిత గడువులోగా డిజిటల్ పంటల సర్వేను పూర్తిచేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను పరిశీలించిన కరీంనగర్ సిపి గౌస్ ఆలం

రామడుగు, 17 సెప్టెంబర్ (వు దయం ప్రతినిధి)



కరీంనగర్ జిల్లారామడుగుమండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గుడి గణేష్ మండపాలను గురువారం కరీంనగర్ సిపి గౌస్ ఆలంపరిశీలించారు. ఈ సందర్భంగా పాలకవర్గం ఆయనను గౌరవంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేకపూజలునిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఏసిపి విజయ్ కుమార్ సీఐ ప్రదీప్ కుమార్ ఎస్సై కే రాజు స్థానిక సర్పంచ్ మోయిజ్, ఉప సర్పంచ్ రాజుపాలకవర్గం పాల్గొన్నారు.

# డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా

మెట్ పల్లి సెప్టెంబర్ 17 (వుదయం విలేకరి)



కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన ఇన్చార్జీ డాక్టర్ రఘు మాతృమూర్తి పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా మెట్ పల్లిలోని వారి నివాసానికి వెళ్లి రఘుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా అనంతరం దివంగత పుష్పలత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు తల్లి కోల్పోయిన ఆవేదనలో ఉన్న డాక్టర్ రఘును కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు ఈ పరామర్శ లో అబ్దుల్ అలీమ్ షేక్ సాజిద్ షేక్ హాజీ షేక్ వాజిద్ మహమ్మద్ యూనిస్ మహమ్మద్ ముక్తియార్ మొహమ్మద్ షబాజ్ పలువురు స్థానిక నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించారనేది పచ్చి అబద్ధం

- కొలిపాక శ్రీనివాస్ నుండి నాకు ప్రాణహాని ఉంది
- గాజుల నాగభూషణం

పెద్దపల్లి,సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)




అరబెల్లి శారదకు చెందిన ఎకరం భూమి విక్రయ వ్యవహారంలో తాను మధ్యవర్తిగా వ్యవహరించి క్రయవిక్రయాలు పూర్తి చేయించినప్పటికీ,తనకు రావాల్సిన రూ. 5 లక్షల కమీషన్ డబ్బులు ఇవ్వకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారి కొలిపాక శ్రీనివాస్ తీవ్రంగా వేధిస్తూ మోసం చేస్తున్నారని పెద్దపల్లి విద్యానగర్‌కు చెందిన గాజుల నాగభూషణం గురువారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్ర ఆరోపణలు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల వెంచర్ వివాదంలో ఇతరులపై అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,అయితే అలాంటి అబద్ధపు కేసుల్లో ఇరుక్కునేందుకు తాను పూర్తిగా నిరాకరించి పక్కకు తప్పుకోవడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తన కమీషన్ సొమ్మును ఆపేసి,నీకు రూపాయి కూడా ఇవ్వను,ఏ ఎమ్మెల్యే లేదా పోలీస్ అధికారులకు చెప్పుకుంటావో చెప్పుకో అంటూ తీవ్రంగా బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల ప్రెస్ మీట్‌లో కొందరు వ్యక్తులు పెద్దపల్లి సీఐ పై చేసిన కులం పేరుతో దూషించారనే ఆరోపణలు పూర్తి అబద్ధమని,పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, కేవలం బాధ్యులను మాత్రమే తన చాంబర్ లోపలికి రావాలని కోరారని,ఈ విషయమై సీసీటీవీ ఫుటేజ్ తనిఖీ చేసి నిజానిజాలు తెలుసుకోవచ్చని స్పష్టం చేశారు.అయినా కానీ సీఐ పైన నాతో బలవంతగా అబద్ధపు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని శ్రీనివాస్ తనపై తీవ్ర ఒత్తిడి తెచ్చాడని,ఇందుకుగాను నేను తాను పూర్తిగా నిరాకరించానని పేర్కొన్నారు.తాను ఏ రాజకీయ పార్టీ తరపున గానీ,పోలీస్ అధికారుల తరపున గానీ రాకుండా కేవలం కూలి పని చేసుకునే సామాన్యుడిగా తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్లగక్కేందుకే వచ్చానని, కమీషన్ డబ్బులు ఇవ్వకపోగా తనను చంపుతానని కొలిపాక శ్రీనివాస్, అతని అనుచరులు బహిరంగంగా బెదిరిస్తున్నందున తనకు,తన కుటుంబానికి తీవ్ర ప్రాణహాని ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ,పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# కుటుంబ సభ్యులతో ఇంట్లో జ్యోతిని వెలిగించిన కోడిపెల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడిపెల్లి గోపాల్ రెడ్డి తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతిని వెలిగించారు గత 25 సంవత్సరాలుగా గుజరాత్ ముఖ్యమంత్రిగా భారత దేశ ప్రధానమంత్రిగా రోజుకు 18 గంటలు పనిచేస్తూ భారతదేశాన్ని పరమ వైభవ స్థితిలో ఉంచడానికి ప్రయత్నిస్తూ వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధానమంత్రి మోడీ దీర్ఘాయుష్షు ఆయురారోగ్యాలతో ఉండాలని దేశ సేవ చేయాలని కుటుంబ సభ్యులతో కలిసి జ్యోతి వెలిగించినట్లు తెలిపారు.



# జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు

కరీంనగర్ సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):

అమరుల పోరాట స్ఫూర్తితో తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్ అన్నారు. సెప్టెంబర్ 17 సందర్భంగా చింతకుంటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నారదాసు లక్ష్మణరావు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం జై తెలంగాణ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం పాలన నుంచి తెలంగాణ విముక్తి కోసం ఎందరో అమరులు పోరాడారని గుర్తుచేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారత సైన్యం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన చారిత్రక ఘట్టాన్ని వివరించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. సెక్యులర్ రాష్ట్రంగా తెలంగాణ వర్ధిల్లిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ , కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ యాదవ్ , మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్ , మాజీ కార్పొరేటర్ లు గందె మాధవి మహేష్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్య శేఖర్ , నారదాసు వసంత రావు, గంటల రేణుక ,పలు డివిజన్ ల అధ్యక్షులు ఆరే రవి గౌడ్, పటేల్ సుధీర్ రెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గంగాధర చందు ,నగర బీ ఆర్ ఎస్ వీ అధ్యక్షులు బొంకూరి మోహన్ , మిడిదొడ్డి నవీన్ , బోనాల శ్రవణ్ , కలర్ సత్తన్న , కమల్ గౌడ్ , నిజముద్దీన్, సర్వర్ ,అన్వేష్ ల తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంబల్ల భాగ్యవతి కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)

కథలాపూర్ మండల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు అంబల్ల భాగ్యవతి ఇటీవల మరణించగా గురువారం కోరుట్ల పట్టణంలో గల వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ పరామర్శలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హి సేవా 2026 కార్యాచరణ ప్రణాళిక...

**సెప్టెంబర్ 17,18 2026 స్వచ్ఛ పాఠశాల స్వచ్ఛత కోసం యువత**

జగిత్యాల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు (ఎస్ డబ్ల్యూ యం రూల్స్–2026) పై అవగాహన 4 రకాల వ్యర్థాల విభజన (4 వే సోర్స్ సిగ్రిగేషన్ ) స్వచ్ఛతా ర్యాలీ పాఠశాల స్థాయి పోటీలు ఆర్ ఆర్ ఆర్ (రీడ్యూస్–రీయూజ్–రీసైకిల్) యువత భాగస్వామ్యం 19–20 సెప్టెంబర్ 2026 క్లీన్‌లినెస్ టార్గెట్ యూనిట్ల (సిటియుఎస్) రూపాంతరం చెత్తకు నిలయమైన ప్రాంతాల (జిపిఎస్) గుర్తింపు శుభ్రత సుందరీకరణ ప్రజల భాగస్వామ్యం సోషల్ మీడియా ప్రచార కార్యక్రమాలు (ఐఈసి) 21–22 సెప్టెంబర్ 2026 బహిరంగ ప్రదేశాల శుభ్రత మార్కెట్లు పాఠశాలలు ఆసుపత్రులు ప్రభుత్వ కార్యాలయాలు కామన్ సర్వీస్ సెంటర్లు (సి ఎస్ సి ఎస్) బహిరంగ మరుగుదొడ్లు నీటి వనరులు పర్యాటక/బహిరంగ ప్రదేశాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 పై అవగాహన ప్లాస్టిక్ రహిత ప్రచారం 23–24 సెప్టెంబర్ 2026 స్వచ్ఛత కోసం ప్రజా భాగస్వామ్యం (జన్ భాగీదారీ) ఎస్ డబ్ల్యూ యం రూల్స్–2026 వ్యర్థాల 4 రకాల విభజన ఇంటి వద్దే ఎరువు తయారీ (హోమ్ కంపోస్టింగ్) ప్లాస్టిక్ నిషేధం గుడ్డ సంచుల వినియోగం ఆర్ ఆర్ ఆర్ కార్యకలాపాలు స్వచ్ఛత కోసం ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించడం 25–26 సెప్టెంబర్ 2026 స్వచ్ఛత కోసం క్రీడలు అండ్ కార్యక్రమాల అనంతరం పారిశుద్ధ్యం వ్యర్థాలు లేని (జీరో–వేస్ట్) క్రీడా పోటీలు వినాయక నిమజ్జనం అనంతరం పరిసరాల శుభ్రత పూల వ్యర్థాలతో సేంద్రీయ ఎరువు తయారీ 27 సెప్టెంబర్ 2026 ప్రపంచ పర్యాటక దినోత్సవం స్వచ్ఛమైన పర్యాటక ప్రాంతాలు పర్యాటక ప్రదేశాలు పుణ్యక్షేత్రాలు బహిరంగ మరుగుదొడ్ల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు బాధ్యతాయుత పర్యాటకానికి ప్రోత్సాహం 28–29 సెప్టెంబర్ 2026 స్వచ్ఛత ద్వారా సమృద్ధి (స్వచ్ఛతా సే సమృద్ధి) వ్యర్థాల నుంచి సంపద (వేస్ట్ టు వెల్త్) వ్యర్థాల నుంచి కళారూపాలు (వేస్ట్ టు ఆర్ట్) ప్లాస్టిక్ రీసైక్లింగ్ డ్రైవ్‌లు ఆర్‌ఆర్‌ఆర్ కార్యకలాపాలు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ 30 సెప్టెంబర్ 2026 సఫాయి మిత్ర సురక్ష సన్మాన శిబిరం పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛాగ్రహీలు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరాలు ఆరోగ్య పరీక్షలు వృత్తిపరమైన రక్షణ పరికరాలపై అవగాహన సంక్షేమ కార్యక్రమాలు 01 అక్టోబర్ 2026 స్వచ్ఛతా శ్రమదానం / సామూహిక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎక్ దిన్ ఎక్ గంట ఎక్ సాత్ విస్తృత స్థాయి సామూహిక శుభ్రతా డ్రైవ్‌లు బహిరంగ ప్రదేశాల సుందరీకరణ ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు స్వచ్ఛతా దివస్ సన్నాహాలు 02 అక్టోబర్ 2026 స్వచ్ఛతా దివస్ ప్రత్యేక గ్రామ సభ ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు స్వచ్ఛతా ప్రతిజ్ఞ ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు పారిశుద్ధ్య కార్మికుల సన్మానం/అభినందన మరియు స్వచ్ఛతా హి సేవా (ఎస్ హెచ్ ఎస్ -2026) ముగింపు వేడుకలు.

# సత్యహరిశ్చంద్రనగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

**గణనాథుడిని దర్శించుకున్న మోగుదాల శేఖర్‌గౌడ్ దంపతులు**

చండూరు, సెప్టెంబరు 17 (వుదయం):




చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు సత్యహరిశ్చంద్రనగర్‌లో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగో రోజు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. గణనాథుడికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మోగుదాల శేఖర్‌గౌడ్ తన సతీమణితో కలిసి గణనాథుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువకులు, చిన్నారులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రకు పటిష్ట బందోబస్తు

- డయల్–112 కాల్స్‌పై తక్షణ స్పందన
- 23న గణేష్ నిమజ్జనం.. డీజేలకు అనుమతి లేదు
- పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

వేములవాడ సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :



ఈ నెల 23న నిర్వహించనున్న గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు. డయల్–112కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి, వీలైనంత త్వరగా సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు చట్టపరిధిలో సహాయం అందించాలని సూచించారు. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ పెంచడంతోపాటు బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.రౌడీ షీటర్లు, హిస్టరీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా కొనసాగించాలన్నారు.

**ముందస్తు సమన్వయం..**

గణేష్ ఉత్సవ నిర్వాహకులతో సమన్వయం చేసుకుని శోభాయాత్ర రూట్‌మ్యాప్, ట్రాఫిక్ నియంత్రణపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఎస్పీ సూచించారు. నిర్ణీత సమయానికి నిమజ్జనం పూర్తయ్యేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు. ఉత్సవాల నేపథ్యంలో సోషల్ మీడియాలో నిఘా పెంచాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జనం సందర్భంగా డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, నిబంధనలు ఉల్లంఘించి డీజేలు వినియోగిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎస్పీ వెంట డీఎస్పీలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, రాహుల్‌రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత**

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ద్వారా పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో గురువారం జాతీయ పథకాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమీషనర్ టి అరుణ్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ షాహిద్ వివిధ వార్డు కౌన్సిలర్స్ కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి) :**



ఈ నెల 23న వేములవాడలో వినాయక నిమజ్జన వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నిమజ్జన ఏర్పాట్లను గురువారం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడిచెరువు వద్ద జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితేలతో కలిసి ఆయన పరిశీలించారు.వేములవాడ పట్టణంలో మొత్తం 311 గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు. మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిమజ్జన శోభాయాత్రలను నిర్వహించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలని, భక్తులు అధికారులకు సహకరించాలని కోరారు.నిమజ్జన ప్రాంతంలో అవసరమైన స్టేజీలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య, అగ్నిమాపక సేవలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గుడిచెరువు బండ్ పార్కును సుమారు రూ.12 కోట్లతో ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసినట్లు ఆది శ్రీనివాస్ తెలిపారు.పట్టణవాసులతో పాటు భక్తులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి వస్తున్నందున నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ జయంత్, మున్సిపల్ కమిషనర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించిన బిజెపి నేతలు

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



తెలంగాణ వియోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల మున్సిపాలిటీ లో విలీన గ్రామమైన ఎకిన్పూర్ 6వ వార్డులో కోరుట్ల పట్టణంలో గల అతిపురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ లు విచ్చేసి మాట్లాడుతూ 1947 ఆగస్టు 15 న భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణ ప్రాంతానికి మాత్రం స్వాతంత్రం రాలేకపోయిందని దానికి కారణం నిజాం నిరంకుశ పాలన తెలంగాణ ప్రాంత ప్రజలను హింసిస్తూ అందిన కాడికి దోచుకొని తెలంగాణ ప్రాంతాన్ని పాకిస్తాన్ లో కలపాలని చూసిన నిజం ప్రభువు మెడలు వంచిన రోజు తేది 17 సెప్టెంబర్ సర్దార్ పటేల్ తెలంగాణ ప్రాంత ప్రజల బాధలను తెలుసుకొని ఆపరేషన్ పోలో అని భారత సైన్యంతో వచ్చి తెలంగాణ ప్రాంతానికి విముక్తిని కలిగించిన రోజు 17 సెప్టెంబర్ 1948 ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలమే ఈ తెలంగాణ వివేచన దినోత్సవం అని తెలియజేశారు ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదవేణి మహేష్ ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీకినర్ మాడవేణి నరేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్ మ్యాకల గణేష్ గందె నవీన్ ఉపాధ్యక్షులు మైదం సత్యనారాయణ గోనెల రాజశేఖర్ నెమురి విజయ్ కార్యదర్శి ప్రేమ్ సాగర్ యువ మోర్చా అధ్యక్షులు దమ్మ సంతోష్ ప్రధాన కార్యదర్శి దామ శ్రావణ్ తైదాల ప్రశాంత్ వాసం లోకేష్ కొండా నవీన్ కొక్కుల బలరామ్ అల్లే రాజేందర్ సీనియర్ నాయకులు చిరుమల్ల ధనుంజయ్ సాడిగే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



పెద్దపల్లి జిల్లా కేంద్రం జెండా చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిలుగా బీజేపీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి అసెంబ్లీ ఇంచార్జీ దుగ్యాల ప్రదీప్ కుమార్ గారు పాల్గొన్నారు. దుగ్యాల ప్రదీప్ గారు జెండా ఆవిష్కరణ చేశారు. తెలంగాణా విమోచన దినోత్సవం గురించి మాట్లాడుతూ

సెప్టెంబర్ 17... తెలంగాణ చరిత్రలో మరచిపోలేని విమోచన దినం! నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటానికి ఇది విజయ చిహ్నం. ఎందరో అమరుల త్యాగాలు, పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కదారి అశోక్ రావు, పల్లె సదానందం రామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు పెంజర్ల రాకేష్ మండల అధ్యక్షులు వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, కోప్పుల మహేష్, కూకట్ల నాగరాజు, సేవా సంకల్ప జిల్లా కన్వీనర్ ఊషణ అన్వేష్ మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు జిల్లా మరియు పట్టణ, మండల పదాధికారులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# తెలంగాణ విమోచన స్ఫూర్తి చిరస్మరణీయం

**ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు...**

**ముత్తారం సెప్టెంబర్ 27(వు దయం ప్రతినిధి):**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ విమోచన దినోత్సవం ప్రజల స్వేచ్ఛా సంకల్పానికి,త్యాగాలకు ప్రతీకగా నిలిచిందన్నారు.నిజాం పాలన నుంచి విముక్తి కోసం పోరాడిన అమరవీరుల సేవలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.వారి త్యాగాలు,పోరాట స్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చెప్పారు.దేశ భక్తి, సామాజిక బాధ్యతలతో ముందుకు సాగితేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.అనంతరం అధికారులు,ఉద్యోగులు జాతీయ పతాకానికి వందనం చేసి తెలంగాణ విమోచన ఉద్యమంలో పాల్గొన్న వీరులకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ మహేష్,సీనియర్ అసిస్టెంట్ సందీప్,జూనియర్ అసిస్టెంట్ త్రిజేయ్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు రాజబాబు,నరేన్ సాయి,జి పి వో లు కవిత,భాస్కర్,కుమారస్వామి,శారద, రికార్డ్ అసిస్టెంట్ వేణు తోపాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు

- అవసరమైన చోట సైన్‌బోర్డులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి
- రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 17 (వుదయం ప్రతినిధి) :**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డీఆర్ఎస్‌సీ) చైర్‌పర్సన్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వివిధ శాఖల అధికారులతో కమిటీ సమావేశం నిర్వహించారు. గత నెలలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు, మృతులు, క్షతగాత్రుల వివరాలను సమీక్షించారు.గత నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కింద 1,072 కేసులు, మోటారు వాహనాల చట్టం కింద 20,449 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కాలంలో 30 రోడ్డు ప్రమాదాలు జరగగా ఏడుగురు మృతిచెందారు. మరో 23 మంది గాయపడ్డారు.

**క్షతగాత్రులను తరలించిన ఆటోడ్రైవర్‌కు సాయం..**

ప్రమాదాల్లో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించిన సిరిసిల్లకు చెందిన ఆటోడ్రైవర్ పోసు శ్రీనివాస్‌ను రహవీర్ పథకం కింద రూ.25 వేల ఆర్థిక సాయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద జరిగిన రెండు ప్రమాదాల్లో గాయపడిన వారిని శ్రీనివాస్ వెంటనే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించడంతో ఆయన పేరును ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు పేర్కొన్నారు.ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఆర్అండ్‌బీ, రవాణా, పోలీసు శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన చోట రహదారుల మరమ్మతులు చేపట్టడంతోపాటు సైన్‌బోర్డులు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. రహదారులపైకి వచ్చే చెట్ల కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు.స్కూల్ బస్సులు, ఆటోల్లో విద్యార్థులను నిబంధనల ప్రకారం తరలించాలని, ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లానాయక్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈఈ సుదర్శన్‌రెడ్డి, రోడ్డు భద్రతా కమిటీ సభ్యుడు శ్రీనాథ్, ఎస్‌బీ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జాతీయ రహదారి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- స్థానిక సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్
- ప్లాస్టిక్ నివారణకు స్టీల్ ప్లేట్ల విరాళం

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగాన్ని నీవారిద్దాం స్టీల్ ప్లేట్లను వాడుదాం కార్యక్రమంలో భాగంగా స్థానిక కోటి గంగాధర్ దాసరి గణేష్ అడ్డగట్ల గంగాధర్ లు ముందుకు వచ్చి ఒక్కొక్కరు 100 స్టీల్ ప్లేట్ల చొప్పున 300 ప్లేట్లను విరాళంగా అందజేయగా ఇట్టి కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సరికెళ్ల లతిక నరేష్ లు పాల్గొని ఇట్టి స్టీల్ ప్లేట్లను భక్తాంజనేయ సేవా సమితి కమిటీ వారికి అందజేయడం జరిగింది ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ కోరారు ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ సేవా సమితి కమిటీ సభ్యులు ఉప సర్పంచ్ కార్యదర్శి వార్డ్ మెంబెర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# కాలానుగుణ వ్యాధుల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు అందుబాటులో ఉండాలి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి
- వైద్య శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

కాలానుగుణంగా వచ్చే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో వైద్య శాఖకు సంబంధించిన అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కాలానుగుణ వ్యాధుల పరిస్థితి, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ప్రసవాలు, ఎన్‌సీడీ సర్వే, టీబీ, హెచ్ఐవీ అవగాహన తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, డెంగ్యూ, మలేరియా వంటి కాలానుగుణ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు, స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రహదారులు, నివాస ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దోమల వృద్ధికి కారణమయ్యే నీటి నిల్వలను గుర్తించి తొలగించాలని సూచించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు కాలానుగుణ వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షా కిట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్ల లభ్యతను అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రసవ సమయం సమీపిస్తున్న గర్భిణులను ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అవసరమైన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం జరిగేలా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన అధిక రక్తపోటు, మధుమేహం బాధితులకు క్రమం తప్పకుండా మందుల కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మందులు తీసుకుంటున్నారా లేదా, వారికి నిరంతర వైద్య పర్యవేక్షణ అందుతోందా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలోని అన్ని సున్నిత, ప్రమాదకర ప్రాంతాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించడంతో పాటు, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

హెచ్ఐవీపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవీ వ్యాప్తి నివారణ, ముందస్తు పరీక్షలు, అందుబాటులో ఉన్న వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. వైద్య శాఖ, స్థానిక సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ కాలానుగుణ వ్యాధుల నియంత్రణ, పారిశుద్ధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్, డాక్టర్ సంజనేష్, డాక్టర్ లక్ష్మీ భవాని, వైద్య శాఖకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం



**జగిత్యాల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 న తెలంగాణ ప్రజలు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో నిజాం నిరంకుశ రాజరిక విధానాలను ఎదిరించి పోరాడి ప్రజా స్వామ్య పాలనకు అంకురార్పణ చేశారన్నారు చరిత్రాత్మకమైన ఈ ప్రత్యేక రోజును నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల సాహసాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి అశోక్ రావు బొల్లం విజయ్ ఎండి యాకుబ్ కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు నాయకులు పురుషోత్తం రావు భాస్కర్ రావు బాలయ్య రాజేశ్వర్ గంగాధర్ దుబ్బేశం శివానందం ఎండి ఇక్బల్ జాఫర్ కరుణ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సత్తయ్యకు పుట్ట మధూకర్ పరామర్శ

**మంథని, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మంథని నియోజక వర్గం కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన వడ్లకొండ సత్తయ్యను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సత్తయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి సత్తయ్యకు అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్య సేవల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. సత్తయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకున్నారు.



# విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

**ముత్తారం,సెప్టెంబర్ 17 (ఉదయం ప్రతినిధి):**

ముత్తారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం గ్రామ సర్పంచ్ సూదాటి రవీందర్‌రావు తన సొంత ఖర్చుతో అల్పాహార కార్యక్రమానికి అవసరమైన ప్లేట్లు, గ్లాసులను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు స్వయంగా ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సూదాటి రవీందర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం,పరిశుభ్రత దృష్ట్యా అల్పాహార కార్యక్రమానికి అవసరమైన సామగ్రిని అందించినట్లు తెలిపారు.భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించిన ఆయన, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామ ప్రజలు,దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థాయి అధికారులు,పలువురు నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# మహిళ అదృశ్యం

**రామడుగు 17 సెప్టెంబర్ (వు దయం ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని దత్తోజిపేట గ్రామానికి చెందిన తోట్ల మమత W/o నరేష్, వయస్సు 30 సంవత్సరాలు, కులం: యాదవ్ అనే మహిళ 16-09-2026 తేదీన మధ్యాహ్నం సుమారు 03:30 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో, ఆమె భర్త తోట్ల నరేష్ S/o మల్లయ్య, వయస్సు 33 సంవత్సరాలు, కులం: యాదవ్, దత్తోజిపేట రామడుగు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రామడుగు ఎస్ఐ కె.రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అదృశ్యమైన మహిళ ఆచూకీ కోసం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# కథలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



కథలాపూర్ మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం ప్రజాపాలనలో ప్రభుత్వం సాధించిన విజయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుంధ్ర నారాయణరెడ్డి వైస్ చైర్మన్ పులి శిరీష హరిప్రసాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు న్యావనంది శేఖర్ వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాశవత్రి వంశీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జగన్ రావు కారపు గంగాధర్ ఆకుల శంకర్ అల్లకొండ విజయ్ వాకిటి రాజారెడ్డి రమేష్ కథలాపూర్ ఉప సర్పంచ్ చెట్పల్లి ప్రసాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి రాధాకృష్ణ కాంగ్రెస్ నాయకులు తలారి మోహన్ ఎండి ముబీన్ ఎండి మొయినోద్దీన్ తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివక్షత అసమానతలు పేదరిక నిర్మూలన కై ఉద్యమిద్దాం

- వచ్చే నెల 7న అమరావతి లో జాతీయ సదస్సు
- జాతీయ సదస్సును విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ ధూమాల గంగారం మాదిగ

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**



మహనీయులు కలలుగన్న వివక్షత అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పేదరిక నిర్మూలనకై ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ దూమల గంగారం మాదిగ లు అన్నారు గురువారం మెట్టుపల్లి మండలంలోని చింతలపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మాదిగ మహిళా సమాఖ్య మహిళలతో సమావేశం నిర్వహించారు అనంతరం చెట్టు పెల్లి లక్ష్మణ్ దుమాల గంగారం లు మాట్లాడుతూ అక్టోబర్ వచ్చే నెల 7న అమరావతిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నూతన మండల కమిటీల తో జాతీయ సదస్సును పద్మశ్రీ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయాలని చెట్టు పెల్లి లక్ష్మణ్ దూమల గంగారం పిలుపునిచ్చారు దశాబ్దాల తరబడి భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న కుల వర్గ మత లింగ వివక్షత లను నిర్మూలించడం కోసం అలాగే సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను తొలగించడానికి పేదరిక నిర్మూలన కోసం ఎమ్మార్పీఎస్.ఆధ్వర్యంలో భవిష్యత్తు లో పోరాటాలు చేపడతామని చెట్టు పెల్లి లక్ష్మణ్ మాదిగ దూమల గంగారం మాదిగ పేర్కొన్నారు అలాగే వచ్చే నెల 6,న చలో హైదరాబాద్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జాతీయ ప్రతినిధుల సదస్సును కూడా విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలో జిల్లా నాయకులు బోనగిరి కిషన్ మాదిగ ఎర్ర మధు ఎర్ర రాజశేఖర్ నల్ల గంగాధర్ ఎర్ర మారుతి ఎర్ర గంగ రాజం ఎర్ర సుగుణ ఎర్ర సాయమ్మ ఎర్ర మధు ఎర్ర అబి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ వ్యవహారంలో ఆరోపణలు అబద్ధం




- ఒంటరి మహిళనని వేధిస్తే ఊరుకోను
- గాజుల నాగభూషణం ఆరోపణలను ఖండించిన బాధితులు

**పెద్దపల్లి:సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**

గాజుల నాగభూషణం తమపై చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని, కేవలం డబ్బుల కోసమే తమపై బురదజల్లుతూ బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నాడని బాధిత రైతు అరపెల్లి శారదతో పాటు మధ్యవర్తులు దయ్యాల శివ, కుక్క కనకరాజు, కుమార్ ఖండించారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శారదకు చెందిన 10 గుంటల భూమి క్రయవిక్రయాల వ్యవహారంలో ఎలాంటి మోసం జరగలేదని, ఒప్పందం ప్రకారమే నగదు లావాదేవీలన్నీ పూర్తయ్యాయని స్పష్టం చేశారు. ఈ డీల్‌లో కుమార్ ఏజెంట్‌గా వ్యవహరించారని, రావలసిన కమిషన్‌ను కూడా నాగభూషణానికి ఇచ్చేశామని తెలిపారు. అసలు ఈ వ్యవహారంతో సంబంధం లేని కొలిపాక శ్రీనివాస్‌తో పాటు తమపై ఆరోపణలు చేయడం సరికాదని హితోపలికారు. ఒంటరి మహిళనైన తనను, తన భూమి వ్యవహారాన్ని మీడియా ముందుకు లాగి పరువు తీస్తున్నారని శారద ఆవేదన వ్యక్తం చేస్తూ, నాగభూషణం ఇకనైనా పద్ధతి మార్చుకోకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కుక్క నరేందర్,కుక్క అశోక్,మొహరాజ్ పాల్గొన్నారు.

# గాయత్రి జూనియర్ కళాశాల ఇద్దరు విద్యార్థులకు MBBS సీట్లు

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి)**




ఆల్ ఇండియా మెడికల్ కౌన్సిల్ ఫేస్ టు ద్వారా రాష్ట్రస్థాయిలో పి బాలాజీ 1326 పి సింధు 2889 ర్యాంకులతో ఎంబిబిఎస్ సీట్లు సాధించి పెద్దపల్లి పట్టణం లోని గాయత్రి జూనియర్ కళాశాల కీర్తి ప్రతిష్టలు ఎగరవేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ శ్రీ అల్లంకి శ్రీనివాస్ గారు విద్యార్థిని విద్యార్థులను ప్రశంసించారు. రానున్న రోజుల్లో విద్యతోపాటుగా వైద్యరంగంలో ఉత్తమ సేవలు అందించాలని వారు విద్యార్థులను అభినందించారు. గాయత్రి జూనియర్ కళాశాలలో సాధారణమైనటు వంటి విద్యార్థులను అత్యున్నతమైనటువంటి వైద్య సేవలు అందించేటువంటి మహోన్నతమైన స్థాయికి తీర్చిదిద్ద గలిగామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా బాలాజీ మరియు సింధు లు మాట్లాడుతూ కళాశాలలో అధ్యాపకులు చూపించినటు వంటి మెలకువలు మరియు సూచనలు వల్ల ఈరోజు ఎంబిబిఎస్ లో చక్కటి సీట్ సంపాదించాలని ఆనందం వ్యక్తం చేశారు. ఎంబిబిఎస్ లో ర్యాంక్ సంపాదించినందుకు గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపాల్ సురేష్ గారు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మహిళలను ఆర్థికంగా, పారిశ్రామికంగా శక్తివంతం చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
- **మహిళలకు మరిన్ని ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలి**
- **జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి)**



మహిళలను ఆర్థికంగా స్వావలంబన దిశగా నడిపిస్తూ, వివిధ రంగాల్లో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మహిళా సాధికారత, జిల్లా మహిళా సాధికారత కేంద్రం పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు అందిస్తున్న సేవలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక సాధికారత వంటి అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, మహిళలకు ఆర్థిక సంబంధిత అంశాలపై విస్తృత అవగాహన కల్పించడంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం కీలక పాత్ర పోషించాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు, పొదుపు, రుణాలు, ప్రభుత్వ పథకాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక నిర్వహణ తదితర అంశాలపై మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మహిళలకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి, ఆయా రంగాల్లో మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లేదా స్వయం ఉపాధి కల్పించే వరకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో అందుబాటులో ఉన్న వీ హబ్ సేవలను మహిళా పారిశ్రామికవేత్తలు, వ్యాపారం ప్రారంభించాలనుకునే మహిళలు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, నైపుణ్య శిక్షణ, మార్గదర్శకత్వం, మార్కెటింగ్ తదితర అంశాల్లో అందుబాటులో ఉన్న సహాయాన్ని మహిళలకు చేరువ చేయాలని సూచించారు. మహిళలకు అందిస్తున్న శిక్షణ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని, సాధించిన పురోగతిని నమోదు చేయాలని సూచించారు. మహిళలు ప్రారంభించే స్వయం ఉపాధి, వ్యాపార కార్యకలాపాలు నిలదొక్కుకునేలా శిక్షణతో పాటు మార్కెటింగ్, రుణ సదుపాయాలు, ఇతర అవసరమైన సహకారం అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి, ఇంటర్మీడియట్ అధికారి కల్పన ,గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ వెంకటేష్ , జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, వీ హబ్ సమన్వయకర్త, టాస్క్ సమన్వయకర్త కౌసల్య, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, సఖి బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## టీ హబ్ టీ వర్క్స్‌ను సందర్శించిన మెట్‌పల్లి కోరుట్ల డిగ్రీ కళాశాల విద్యార్థులు

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంకేతిక రంగంపై అవగాహన...**

**మెట్ పల్లి సెప్టెంబర్ 17 (వృదయం విలేకరి)**



మెట్‌పల్లి కోరుట్ల డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు హైదరాబాద్ లోని ప్రతిష్ఠాత్మక టీ హబ్ టీ వర్క్స్‌ను గురువారం సందర్శించారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సందర్శనలో విద్యార్థులు ఆధునిక సాంకేతిక స్టార్టప్‌ల నూతన ఆవిష్కరణలు పారిశ్రామిక రంగంలో అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన పొందారు ఈ సందర్భంగా టీ హబ్‌లో స్టార్టప్ సంస్థలకు అందిస్తున్న మెంటరింగ్ మార్గదర్శకత్వం సాంకేతిక సహకారం వ్యాపారాభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులు తెలుసుకున్నారు అనంతరం టీ వర్క్స్‌లో అత్యాధునిక సాంకేతిక పరికరాలు ప్రోటో టైపింగ్ డిజైన్ ఉత్పత్తుల తయారీ ప్రక్రియలను ప్రత్యక్షంగా పరిశీలించారు విద్యార్థులతో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం నైపుణ్యాలు సృజనాత్మక ఆలోచనా విధానం ఎంతో అవసరమని తెలిపారు విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి కొత్త విషయాలను నేర్చుకుంటూ భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు ఉద్యోగం కోసం ఎదురుచూడటంతో పాటు తమ ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చి భవిష్యత్‌లో ఉపాధి కల్పించే స్థాయికి యువత ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు టీ హబ్ టీ వర్క్స్ వంటి సంస్థలను సందర్శించడం ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక రంగంపై ఆసక్తి పెరగడంతో పాటు కొత్త ఆలోచనలు ఆత్మవిశ్వాసం పెంపొందుతాయన్నారు ఈ సందర్శన తమకు ఎంతో ఉపయోగకరంగా ఉందని విద్యార్థులు తెలిపారు పుస్తకాలలో నేర్చుకున్న అంశాలకు భిన్నంగా సాంకేతిక రంగంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా చూడటం ద్వారా తమ భవిష్యత్ కెరీర్‌పై మరింత అవగాహన కలిగిందని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సైతం ఆధునిక సాంకేతికత నైపుణ్యాభివృద్ధి స్టార్టప్‌లు నూతన ఆవిష్కరణలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి అవకాశాలను కల్పిస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సమ న్యాయం

- **ప్రజా అభివృద్ధి సంక్షేమమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యం**
- **ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన తిరుమల గంగాధర్**

**కోరుట్ల సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి)**



ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సమ న్యాయం చేయాలని సంకల్పంతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజలు చేసిన పోరాటాలు త్యాగాలు చిరస్మరణీయమన్నారు ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ప్రజా పాలనను ప్రతి గడపకు తీసుకెళ్ళేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు పేద మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సహకారం చేయాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా బడుగు బలహీనవర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కౌన్సిలర్ తోట గంగాధర్ నాయకులు బలిజ రాజిరెడ్డి తెడ్డు విజయ్ వెంకటేష్ నేమోరి భూమయ్య కటుకం దివాకర్ వెంకటస్వామి ఎతిరాజం నర్సయ్య అయిండ్ల గణేష్ ఎంబేరి సత్యనారాయణ నజ్జు అమరేందర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనాల ముఠా అరెస్ట్

- **9 కేసుల్లో 10 ట్రాన్స్‌ఫార్మర్ల కాపర్ వైర్లు చోరీ**
- **39 కిలోల కాపర్ వైర్, ఆటో, మొబైల్ స్వాధీనం**

**మల్యాల మండలం సెప్టెంబర్ 17 ( వృదయం ప్రతినిధి )**



జగిత్యాల జిల్లాలోని వివిధ మండలాల్లో రైతుల వ్యవసాయ పొలాల వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను లక్ష్యంగా చేసుకుని, వాటిని పగులగొట్టి కాపర్ వైర్లను దొంగిలిస్తున్న ముఠాను మల్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. గత కొన్ని నెలలుగా మల్యాల మండలంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో గ్రామ శివార్లలో ఉన్న వ్యవసాయ పొలాల వద్ద ఎవరూ లేని ప్రదేశాలను ఈ ముఠా లక్ష్యంగా చేసుకునేది. రాత్రి సమయంలో ప్రత్యేక పరికరాలతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తెరిచి, అందులోని కాపర్ వైర్లను దొంగిలించి, ట్రాన్స్‌ఫార్మర్లను అక్కడే వదిలివేసేవారు.దొంగిలించిన కాపర్ వైర్లను ఆటోలో తరలించి, వాటిని ముద్దలుగా చేసి విక్రయించడంతో వచ్చిన డబ్బును నిందితులు పంచుకునేవారు.

**విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం**

నిందితులు మల్యాల, వెల్గటూర్, ధర్మపురి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లోని వివిధ గ్రామాల్లో మొత్తం 9 దొంగతనాలకు పాల్పడి, 10 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలోని కాపర్ వైర్లను దొంగిలించినట్లు వెల్లడైంది. తపాలా బాబు, R/o మల్యాల గ్రామం — ★ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. కోట శ్రీను @ గండికోట శ్రీను, S/o రాజయ్య, వయస్సు 48 సంవత్సరాలు, వడ్డెర, R/o వికాస్ నగర్ & వడ్డెర కాలనీ, మంచిర్యాల పట్టణం. పల్లపు సురేష్, S/o వెంకటేశ్, వయస్సు 32 సంవత్సరాలు, వడ్డెర, R/o వికాస్ నగర్ & వడ్డెర కాలనీ, మంచిర్యాల పట్టణం. సూర సురేష్, S/o సాంబయ్య, వయస్సు 33 సంవత్సరాలు, వడ్డెర, R/o వికాస్ నగర్ & వడ్డెర కాలనీ, మంచిర్యాల పట్టణం. పట్టుబడిన నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు మల్యాల సి. ఐ రాజ్ కుమార్ తెలిపారు. పరారీలో ఉన్న A1 తపాలా బాబును పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన మల్యాల ఎస్ఐ సందీప్ కుమార్ కానిస్టేబుల్స్ రాజేందర్, ఆంజనేయులు, విక్రాంత్ మరియు ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్, ఐపీఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

## రామడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవం

**రామడుగు 17 సెప్టెంబర్( వృదయం ప్రతినిధి)**



తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా రామడుగు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ఆధ్వర్యంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహమ్మద్ మొహిజ్ ఉప సర్పంచ్ పెండోట రాజు కార్యదర్శి శ్రీనివాస్ పాలకవర్గం వార్డు సభ్యులు మామిడి దిలీప్ కుమార్, ఎండీ ఆరీఫ్,కర్నె శ్రీలత – శ్రీనివాస్,సిరికొండ పల్లవి – సాయి తేజ, నీలం అరుణ – లక్ష్మణ్,సామంతుల సుజాత – తిరుపతి, మ్యాడారం అర్చన – అనిల్, కారుపాకల నరేష్,చంద అనిల్, రాగం స్వప్న – రవి,మామిడి శ్రవణ్,మామిడి కుమార్, సిరిగిరి వెంకటేశం గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మల్యాల మండల కేంద్రంలో బీజేపీ ఫ్లెక్సీల దహనం

**దుండగులను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ శ్రేణుల రాస్తారోకో**

**మల్యాల మండలం సెప్టెంబర్ 17 ( వృదయం ప్రతినిధి )**



మల్యాల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీజేపీ ఫ్లెక్సీలను గుర్తుతెలియని దుండగులు నిన్న రాత్రి చింపివేసి, అనంతరం కాల్చివేసిన ఘటనను బీజేపీ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు. పార్టీ కార్యాలయంలోని ఫ్లెక్సీలను ధ్వంసం చేయడం, కాల్చివేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.

ఈ ఘటనపై బీజేపీ నాయకులు మల్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి, నిందితులను గుర్తించి తక్షణమే అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ కార్యాలయాలు, పార్టీ కార్యకర్తల భద్రతకు పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు , మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం , సంకుర్తి తిరుపతి, బొబ్బిలి వెంకటస్వామి యాదవ్, ప్రధాన కార్యదర్శులు పొన్నం సాయికుమార్, పిల్లి రాజశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పొనుగంటి గౌతం, గుండెటి గంగారం , నులుగొండ సురేష్ , జనగం రాములు , వంశీ, కుసుమ సాయికుమార్, గడ్డం నాగరాజ్ , గడ్డం మల్లేశం, గుర్రం శ్రీధర్ , బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం – పకడ్బందీ ఏర్పాట్లు

**గోదావరి నిమజ్జన ఘాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి**

**ధర్మపురి,సెప్టెంబర్17(వృ దయం ప్రతినిధి):**



ధర్మపురి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభ మైన నేపథ్యంలో గోదావరి నది వద్ద గణేష్ నిమజ్జన ఘాట్లలో జరుగుతున్న ఏర్పాట్లను మున్సి పల్ చైర్‌పర్సన్ వేముల.నాగల క్ష్మి గురువారం ప్రత్యక్షంగా పర్యవేక్షిం చారు.నిమజ్జన సమయంలో భక్తులు, యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్, పోలీస్, విద్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లని,పకడ్బందీగా ఏర్పాట్లు చే యాలని కోరారు.భారీ గణేష్ విగ్రహాలు నిమజ్జనానికి తరలి వచ్చే మార్గంలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేలా చర్యలు చేపట్టారు. విగ్రహాల రవాణాకు విద్యుత్ తీగల వల్ల ఎలాంటి ఆటం కాలు కలగకుం డా వాటిని పైకి కట్టేలా చర్యలు తీసుకోవాలని ఎలక్ట్రికల్ డిపా ర్టమెంట్ ఎల్ఐ నరేందర్‌తో చైర్‌పర్సన్ చర్చించారు.నిమ జ్జన మార్గంలో ప్రజలకు తగి నంత వెలుతురు ఉండే లా విద్యుత్ దీపాలు,ఘాట్ల వద్ద అవసరమైన లైటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచిం చారు.నిమజ్జన మార్గం లోని రోడ్లపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చి, వాహనాల రాకపోకలకు ఆటం కం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్త కుండా,ఎ లాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను కోరారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాం తంగా,విజయవంతంగా నిర్వహించేం దుకు ప్రజలు, యువత,గణేష్ మండ పాల నిర్వాహకులు పోలీస్,మున్సి పల్, విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,సిఐ రాం నరసింహ రెడ్డి, ఎస్ఐ సదాకర్,మున్సిపల్ వైస్ ఛైర్మెన్ ఇందారపు రామన్న,కౌన్సిలర్లు సంగి ఆనంద్,చుక్క సంధ్య, విద్యుత్ శాఖ అధికారులు,కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నేతల చేరికలు

**కేసీఆర్ పాలనపై అభిమానంతో పార్టీలో చేరిక : అరూరి రమేష్**

**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి):**



వర్దన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం రావూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్య రవి, యువ నాయకులు బధావత్ గణేష్, బానోత్ నితిన్, సూర్య తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదని ఆరోపించారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ తీరుపై విసుగు చెందామని పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, పోడు భూములకు హక్కులు కల్పించడం, గిరిజనుల విద్య, ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహం, సమగ్ర అభివృద్ధి, ఆత్మగౌరవం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారని, కేసీఆర్‌పై ఉన్న అభిమానంతోనే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు.

చేరిన వారికి అరూరి రమేష్ శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పర్వతగిరి పిఏసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు , మాజీ ఏఎంసీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్ , బోయినపల్లి యుగంధర్ రావు , ధీమల బిక్షపతి , మాజీ జెడ్పిటిసి లూనావత్ పంతులు , మాజీ ఎంపిటిసి మాదుగుల రాజు , రావూరు గ్రామ సర్పంచ్ బద్రమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు యాకన్నతో పాటు దొమ్మటి లక్ష్మీ నారాయణ గౌడ్ గడ్డి యాకయ్య , కొమ్ము భాస్కర్ , అమ్మిలాల్ , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘనంగా నివాళులు జాతీయ జెండా ఆవిష్కరణ

**బిజెపి మండల అధ్యక్షుడు అశోక్**

**ఖానాపురం, సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి):**



సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో అత్యంత కీలకమైన రోజని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి క్రింది బస్టాండ్ ఆవరణ లో అమరవీరులకు నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాడి తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన అమరవీరుల త్యాగాలను మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జల్లి మధు, అబోతు రాజు, కలకోటి సహదేవ్, ఖలీల్, ఈసం లక్ష్మినారాయణ,వేల్పుల చంద్రశేఖర్, బానోత్ అనిల్, అజ్మీరా రమేష్, మల్లారెడ్డి, మండవ నరేష్, బానోత్ అనిల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## వినాయకుడికి బీఆర్ఎస్ నేతల పూజలు

**వేములవాడ సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి) :**

పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఉత్సవాలు 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్‌గౌడ్, కొండ కనకయ్య, సిరిగిరి చందు, గోలి మహేష్, జోగిని శంకర్, ఉల్లెందుల అంజయ్య, గుడిసె సదానందం, జంగిటి సంజీవ్, సుంకపాక రాజు, ప్రేమ్‌చారి, తదితరులు పాల్గొన్నారు.



## మినీ జాబ్ మేళా...

**జగిత్యాల సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో టాస్క్ ఆధ్వర్యంలో మిని జాబ్ మేళా నిర్వహించారు ఇట్టి జాబ్ మేళా లో జిల్లా ఉపాధి కల్పన అధికారి బి సత్యమ్మ నిరుద్యోగ యువతి యువకులను ఉద్దేశిస్తూ వారికి ప్రైవేట్ ఉద్యోగాల కోసం అభ్యర్థులు ఎలా సన్నద్ధం అవ్వాలో వివరించారు అనంతరం టాస్క్ జిల్లా మేనేజర్ ఎ గంగాప్రసాద్ అభ్యర్థులను ఉద్దేశిస్తూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని సూచించారు ఇట్టి జాబ్ మేళా కార్యక్రమానికి 4 కంపెనీలు పాల్గొనగా 135 మంది నిరుద్యోగ యువతి యువకులు ఇంటర్వ్యూ లకు హాజరయ్యారు ఇట్టి ఉద్యోగాలకు 60 ఎంపిక కావడం జరిగినది జిల్లా ఉపాధి కల్పనాధికారి బి సత్యమ్మ తెలిపారు.



## హసన్‌పర్తిలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి):**

హసన్‌పర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తాజా మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. విద్యార్థులు, యువత తెలంగాణ చరిత్రను తెలుసుకుని అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను, విశ్వకర్మ జయంతి వేడుకలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసి నిర్వహించారు. దేశ నిర్మాణంలో శిల్పులు, కార్మికులు, చేతివృత్తి దారులు, కర్మయోగుల సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, దాసరి రాజు, జిల్లా, మండల నాయకులు, మహిళా మోర్చా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత

**ఆర్డీవో డి.ఎస్. వెంకన్న**

**పరకాల, సెప్టెంబర్ 17 (వృ దయం ప్రతినిధి):**



ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పరకాల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల రెవెన్యూ డివిజన్ అధికారి డి.ఎస్. వెంకన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపాలన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించిన ఆర్డీవో.. ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలను అందించడంలో ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయలక్ష్మితో పాటు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ కబ్జా ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం!

- **నిరూపించకుంటే అసెంబ్లీలో క్షమాపణ చెప్పాలి**
- **రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాల్**

**పర్వతగిరి సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి):**



పర్వతగిరి మండల కేంద్రం తన నివాసంలో బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ...తనపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా చేసిన భూ కబ్జా ఆరోపణలను ఖండించారు. తనపై చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించాలని, ఆరోపణలు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ విసిరారు. ఈ మేరకు ఎర్రబెల్లి చేసిన వ్యాఖ్యలు గురువారం వెలువడ్డాయి. తనపై భూ కబ్జా ఆరోపణలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఒక్క ఆధారం చూపించాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. ఆరోపణలు నిరూపించలేకపోతే అసెంబ్లీ వేదికగా క్షమాపణ చెప్పాలని కోరారు. కేవలం ఆరోపణలు చేయడం కాకుండా ఆధారాలతో మాట్లాడాలని పేర్కొన్నారు. సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలిభూ వ్యవహారాలపై సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని ఎర్రబెల్లి డిమాండ్ చేశారు. తన భూములతో పాటు ప్రభుత్వం హయాంలో జరిగిన భూ వ్యవహారాలపైనా విచారణ జరిపితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని అన్నారు.'మా వారసత్వ భూములు అమ్ముకుని రాజకీయాల్లోకి వచ్చాం'' తాము వారసత్వంగా వచ్చిన భూములను అమ్ముకుని రాజకీయాల్లోకి వచ్చామని, తనపై భూ కబ్జా ఆరోపణలు చేయడం సరికాదని ఎర్రబెల్లి పేర్కొన్నారు. ఆరోపణలకు ఆధారాలు చూపాల్సిన బాధ్యత ఆరోపణలు చేసిన వారిపైనే ఉందని అన్నారు.అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చకు సిద్ధంభూ వ్యవహారాలపై అసెంబ్లీలో పూర్తిస్థాయి చర్చ పెట్టాలని ఎర్రబెల్లి కోరారు. ఎవరి భూములు ఎలా వచ్చాయి? ఏ ప్రభుత్వ హయాంలో ఏ నిర్ణయాలు జరిగాయి? అనే అంశాలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు.ఇటీవల అసెంబ్లీలో భూములకు సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పలు ఆరోపణలు చేస్తూ విచారణకు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు న్యాయ విచారణకు డిమాండ్ చేస్తున్నారు. మాటలతో కాదు.. హామీలపై సమాధానం చెప్పాలి. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, రాజకీయ ఆరోపణల కంటే ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాలని ఎర్రబెల్లి సూచించారు.

## కొండాపూర్‌లో భూముల రీసర్వేకు వేగం

**పైలట్ ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అదనపు కలెక్టర్**

**రాయపర్తి, సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి):**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను వరంగల్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.కొండాపూర్ గ్రామాన్ని రీసర్వే పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన నేపథ్యంలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ADSLR శ్రీనివాసులు, రాయపర్తి తహసీల్దార్ ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.హద్దుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి క్షేత్రస్థాయిలో సర్వే సిబ్బంది చేపడుతున్న భూముల కొలతలు, హద్దుల గుర్తింపు, భూ రికార్డులతో వివరాల అనుసంధానం తదితర అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. రీసర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వం, పారదర్శకత పాటించాలని, భూముల వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలని సర్వే సిబ్బందికి సూచించారు. రీసర్వే పూర్తయిన అనంతరం భూముల కొలతలు, విస్తీర్ణం, హద్దులు, భూ రికార్డుల వివరాలు మరింత స్పష్టంగా, ఖచ్చితంగా నమోదు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని అధికారులు కోరారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రెవెన్యూ అధికారులు, ఆర్ఐ సంధ్యారాణి, సర్వేయర్ శిరీష, జీపీఓ రమేష్, సర్వే సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 66వ డివిజన్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్**



హసన్ పర్తి సెప్టెంబర్ 17 (వృదయం ప్రతినిధి): ప్రతి కుటుంబానికి అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని హసన్ పర్తి, 66వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొర్రె కిరణ్ కుమార్ అన్నారు. గురువారం వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రేటర్ వరంగల్ హసన్ పర్తి 66 డివిజన్ లో... ప్రజా ప్రభుత్వ పాలనే లక్ష్యంగా ప్రతి పేదవాడికి స్మార్ట్ రేషన్ కార్డులను డివిజన్ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డీలర్ షాపుల వద్ద లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు సంక్షేమ పథకాలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించేందుకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. రేషన్ కార్డు కేవలం ఒక గుర్తింపు కార్డు మాత్రమే కాదు... పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఆహార భద్రతకు ఒక ముఖ్యమైన ఆధారమని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, బూత్ అధ్యక్షులు ఎస్సీ, బీసీ మైనారిటీ నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వుదయం



## చింత నెక్కొండ లో తెలంగాణ విమోచన దినోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా వార్డ్ మెంబర్ ఎద్దెలి రమ సుదాకర్ జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.అనాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణకు విమోచనం కల్పించింది సర్దార్ వల్లభాయ్ పటేల్ ,తెలంగాణ కోసం అమరులైన వారికి భారతీయ జనతా పార్టీ తరఫున ఘనంగా నివాళులు అర్పించారు. నేడు సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పీఎం నరేంద్ర మోడీ కీ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్ ,బిజెపి మండల అధ్యక్షులు హర్కావత్ వినోద్, మండల ప్రధాన కార్యదర్శి బత్తిని దేవేందర్ , జాటోత్ రవి,సీనియర్ నాయకులు వీరారపు పిచ్చిరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎద్దెలి సుధాకర్ , గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాటోత్ శీను పిల్లల రాములు,గొర్ల రాములు ,చెవుల పెల్లి వీర రాఘవరావు, పోలింగ్ బూత్ అధ్యక్షులు తవుడోజు సాంబయ్య, బొల్లం రాజారాం, పంజా వీరస్వామి, పేరాలదేవేందర్ ,ఓరుగంటి కుమార్, నాగినేని రామచంద్రరావు దద్దనాల ఐలయ్య , తోటరాజు, బొల్లం రాకేష్ మియాపురం వేణు పెదకాసు దేవేందర్ ,పేరాల శివాజీ , కాసు శీను , పాల్గొన్నారు

# తండాల్లో మళ్లీ గులాబీ సందడి!

- **కేసీఆర్ చిత్రపటానికి గిరిజనుల పాలాభిషేకం..**
- **"కేసీఆర్ మళ్లీ సీఎం.. రమేష్ మళ్లీ ఎమ్మెల్యే కావాలి" అంటూ నినాదాలు**

**పర్వతగిరి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

వర్ధన్నపేట నియోజకవర్గంలోని తండాల్లో గురువారం పండగ వాతావరణం నెలకొంది. పర్వతగిరి మండలం మొత్తం తండాలో గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. "కేసీఆర్ సారే మళ్లీ సీఎం కావాలి.. అరూరి రమేష్ అన్న మళ్లీ ఎమ్మెల్యే కావాలి" అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. "తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌దే" ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల స్వరూపాన్ని మార్చిందన్నారు. పర్వతగిరి మండలంలోనే 14 కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తండాలకు సీసీ రహదారులు, డ్రైనేజ్ వ్యవస్థ, గ్రామ పంచాయతీ భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, ఆధునిక వైకుంఠధామాలు, క్రీడా మైదానాలు వంటి మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొన్నారు.గిరిజనుల సంక్షేమం కోసం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం, ప్రత్యేక అభివృద్ధి నిధుల కేటాయింపు, గిరి వికాసం ద్వారా సాగుకు అనుకూలంగా లేని భూములను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. గిరి వికాసం పథకం లక్షం చిన్న, సన్నకారు ఎస్టీ రైతుల బీడు, సాగుకు అనుకూలం కాని భూములను సాగులోకి తీసుకురావడమేనని ప్రభుత్వ పత్రాలు కూడా పేర్కొంటున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ బద్రమ్మ, తూర్పుతండా దశరథ్, ఇస్లావత్ తండా సర్పంచ్ మూడు సునీత–వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ పతంతులు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ డైరెక్టర్లు ఏకాంతం గౌడ్, యుగేందర్‌రావు,మాజీ జడ్పీటీసీ బనవత్



పంతులు గణేష్ దుప తండా ఉప సర్పంచ్, నరేష్ , చీమల బిక్షపతి,మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు , చింతల శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ వెంకన్న, దొమ్మటి లక్ష్మి నారాయణ గౌడ్ , గడ్డి యాకయ్య , కొమ్ము భాస్కర్ , అమ్మి లాల్ ఈరగాని రాధిక – మనోహర్ , బుర్ర యాకయ్య , రాపోలు యాకయ్య , ఎస్ కే షబ్బీర్ , మాజీ సర్పంచ్ బానోత్ విజయ్ రవి , భగవత్ రవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను కించపరిచే పుస్తకాన్ని అడ్డుకోవాలి

**'కల్పిత నాయకుడు' పుస్తకంపై అంబేద్కర్ యువజన సంఘం తీవ్ర ఆగ్రహం..**

**హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: చిలుముల్ల కృష్ణ**

**రాయపర్తి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కించపరిచే విధంగా 'అంబేద్కర్ కల్పిత నాయకుడు' పేరుతో పుస్తకం రాస్తున్నారనే ఆరోపణలపై అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తీవ్రంగా స్పందించారు. పుస్తకం ద్వారా కోట్లాది మంది దళితులు, బహుజనుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొంటూ రచయిత హమారా ప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి డిమాండ్లపై రాష్ట్రంలోని పలుచోట్ల దళిత సంఘాలు పోలీసులకు ఫిర్యాదులు చేసినట్లు ఇటీవలి వార్తా కథనాలు వెల్లడిస్తున్నాయి. కార్యక్రమంలో చిలుముల్ల యాకయ్య, అలుగోజు రమేష్, చిలుముల్ల అనిల్, తుళ్ల సుధాకర్, తుళ్ల కాసిం, బోనాల యాకన్న, అనంతుల శ్రీనివాస్, చిలుముల్ల కుమార్, చిలుముల్ల యాకయ్య, చిలుముల్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదిన వేడుకలు.. పండ్ల పంపిణీ

**ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ప్రధాని మోదీ నిరంతర కృషి: నూనె అనిల్ యాదవ్**

**రాయపర్తి, సెప్టెంబర్ 17:**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయపర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి, అంగన్‌వాడీ కేంద్రాల్లో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే రాయపర్తి ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేపట్టామని చెప్పారు. "ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తున్న నాయకుడు నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉండటం దేశానికి గర్వకారణం" అని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ రవి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నరేందర్, జిల్లా నాయకులు కనిగంటి కృష్ణారెడ్డి, రావుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి మందపురి రాజు, గట్టికల్లు ఉపసర్పంచ్, మండల ఉపాధ్యక్షుడు చిర్ర నాగరాజు, యువమోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్, మండల కార్యదర్శి మందపురి రాజశేఖర్, యువమోర్చా మండల అధ్యక్షుడు మంచాల సుమన్‌యాదవ్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు గారే అశోక్, మండల నాయకులు సోడియా సురేష్, రమేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరి ఎంపీడీఓ కార్యాలయం లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు..

**పల్లె నుంచి పాఠశాల వరకు..**
**రెపరెపలాడిన జాతీయ జెండా!**

**పర్వతగిరి , సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్వతగిరి మండల వ్యాప్తంగా గురువారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయం లో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్ , డిప్యూటీ తహసిల్దార్ టీ. వెంకట స్వామి , పోలీస్ స్టేషన్ లో ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ , గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి , కస్తూరిబాయి గాంధీ ప్రిన్సిపాల్ నాజీయా సల్మా , జడ్పీ స్కూల్లో నవీన్ కుమార్,mమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చీదురు శంకర్ , ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, పాఠశాలలు తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ ప్రజా పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు.

గ్రామపంచాయతీల్లో ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.గ్రామాల్లో ప్రజలు, యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలిపారు.పాఠశాలల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి, తెలంగాణ చరిత్రపై అవగాహన కల్పించారు.ప్రజా పాలనలో భాగస్వామ్యంతో.. అభివృద్ధి దిశగా తెలంగాణ ముందుకు సాగాలనే సంకల్పంతో వేడుకలను నిర్వహించారు.గ్రామీణ ప్రాంతాల్లోనూ జాతీయ జెండా రెపరెపలాడడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది , ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు , గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచులు , వార్డు సభ్యులు , పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**మండల అధ్యక్షుడు కీత వెంకన్న,**
**కార్యదర్శి పింద్రతి హనుమంతరావు**

**చిలుకూరు , సెప్టెంబర్ 17: (వుదయం)**



నిరుద్యోగ యువతీ యువకులు ఈ నెల 19వ తేదీన కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షుడు కీత వెంకన్న మండల కార్యదర్శి పెంద్రతి హనుమంతరావు, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాబ్ మేళపై యువతకు అవగాహన కల్పించేందుకు మండలంలోని 17 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు, గ్రామ సర్పంచులు వార్డు సభ్యులు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి జాబ్ మేళకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలను పొందేందుకు ప్రయత్నించాలని కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా మెగా జాబ్ మేళాపై బీఆర్ఎస్ నాయకులు నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ తరపున ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత వాస్తవాలను తెలుసుకుని జాబ్ మేళాలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, యడవల్లి పుల్లారావు, మండల ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేష్, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## గిరిజనుల అభ్యున్నతికి బాటలు వేసిన కేసీఆర్

**అక్కినేపల్లి, భట్టు శివాజీ**

**చిలుకూరు సెప్టెంబరు 17:( వుదయం )**



గిరిజనుల అభ్యున్నతికి, ఆత్మగౌరవానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని బీఆర్ఎస్ నాయకులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. బుధవారం చిలుకూరు మండలంలోని దూదియా తండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ, గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన లంబాడీల ఆత్మగౌరవ సభలో వారు పాల్గొని మాట్లాడారు.

గిరిజనుల జనాభా దామాషా ప్రకారం ఎస్టీ రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ 2022లో తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వారు అన్నారు. ఈ నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేసీఆర్‌కు గిరిజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని వారు పేర్కొన్నారు. 10 శాతం ఎస్టీ రిజర్వేషన్ ద్వారా విద్య, ఉద్యోగ రంగాల్లో గిరిజనుల హక్కులకు బలమైన పునాది ఏర్పడిందన్నారు. అదేవిధంగా 6 లక్షల మందికి పైగా గిరిజనులకు పోడు భూముల పట్టాలు అందించి భూమిపై హక్కు కల్పించారని, 1,326 తండాలు, 525 గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వయంపాలనకు అవకాశం కల్పించారని తెలిపారు. గిరిజన అభివృద్ధి కోసం రూ.37,779.79 కోట్ల మేర నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు 183 గిరిజన గురుకులాలను ఏర్పాటు చేసి 5వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో సంత్ సేవాలాల్ బంజారా భవన్, కుమ్రం భీం ఆదివాసీ భవన్‌ల నిర్మాణం గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచాయని అన్నారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకం ద్వారా ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ఆర్థిక సహాయం అందించడం, పోడు భూములు, విద్య, ఉపాధి, పారిశ్రామిక ప్రోత్సాహం తదితర రంగాల్లో పలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కృషి జరిగిందన్నారు. గిరిజనుల హక్కులకు అండగా నిలిచి, వారి అభివృద్ధికి బాటలు వేసిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు సమస్త గిరిజన, ఆదివాసీ వర్గాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీను, అల్సకాని జనార్దన్ , సర్పంచ్ లావురి రమాదేవి, శ్రీనివాస్, బానోతు వాసు, ఉపసర్పంచ్‌లు, కొర్రా సురేష్, నూనావత్ శకుంతల నాగేందర్, ఎస్కే పాషా, షాకీర్, తేజావత్ దూదియా, శంకర్, దేశాయ్, బాలాజీ, బానోతు బాలాజీ, కొక్య లింగయ్య, పండ్ల గోపి, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల క్యూలు.. ఇదేనా ప్రజాపాలన?

- **బస్తా ఎరువుకోసం పడిగాపులు.. రైతుల కష్టాలపై అరూరి రమేష్ ఆగ్రహం**
- **మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్**

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



యూరియా కోసం రైతులు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యం.. ఇదేనా ప్రజాపాలన అని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రశ్నించారు. వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామ పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న హాకా రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించి, క్యూలైన్లలో వేచి ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ.. బస్తా యూరియా కోసం రైతులు పడిగాపులు పడటమే ప్రజాపాలనా? అని ప్రశ్నించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం సంక్షోభంలోకి వెళ్తోందని ఆరోపించారు. పంట పొలాల్లో ఉండాల్సిన రైతులు యూరియా కోసం నడిరోడ్లపై బారులు తీరాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సకాలంలో యూరియా సరఫరా జరిగేదని, ఇప్పుడు అదే స్థాయిలో రైతులకు ఎరువులు ఎందుకు అందించలేకపోతున్నారని ప్రశ్నించారు. పాలకులు మారగానే రైతులకు సంబంధించిన విధానాలు కూడా మారిపోతాయా? రైతుల కష్టాలు తీర్చలేని ప్రభుత్వం ఉండి ఏం ప్రయోజనం? అని నిలదీశారు. సీజన్లు మారుతున్నా రైతులకు అవసరమైన మేరకు యూరియా అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రైతులు రోడ్లపైకి వచ్చి ఎరువుల కోసం క్యూలలో నిలబడాల్సి వస్తోందని ఆరోపించారు.రైతాంగానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని అరూరి రమేష్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## పేదల వైద్య చికిత్సకు అండగా ప్రభుత్వం

**వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్ పర్తి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**



వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో 2వ డివిజన్ గుండ్ల సింగారంకు చెందిన చల్లూరి రాజేందర్ కి వైద్య చికిత్స నిమిత్తం రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం అందక ఎవరూ ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అర్హులైన వారికి ఎల్ఓసీల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాజేందర్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 2వ డివిజన్ అధ్యక్షులు పుట్ట తిరుపతి, వర్ధన్నపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడిపి జీవన్, వంగపహాడ్ మాజీ పాక్స్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు దోమ కుమార్, రుద్రారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి స్థల పరిశీలన

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల/రామకృష్ణాపూర్ / సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి డిస్పెన్సరీని మండల తహసిల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సింగరేణి సంస్థకు చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**నల్లబెల్లి, సెప్టెంబరు 17( వుదయం ):**

మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ (ఎమ్మార్వో) ముప్పు కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ విమోచన దినోత్సవ చారిత్రక ప్రాధాన్యతను వివరించారు. నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను, స్వేచ్ఛ కోసం సాగించిన వీరోచిత పోరాటాలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1948 సెప్టెంబరులో కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన పోలీస్ యాక్షన్ (ఆపరేషన్ పోలో) ఫలితంగానే హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందని తెలిపారు. హైదరాబాద్ సంస్థాన విలీనం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకోవాలని, వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ దేశ సమైక్యత, జాతీయ సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రజక, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**తొర్రూరు సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గురువారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ తూణం శ్రావణ్ కుమార్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోమ రజని రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్, మున్సిపల్ కౌన్సిలర్లు పేర్ల జంపయ్య, మాదుగుల భవాని లత,ముద్దసాని సురేష్, దారవత్ పద్మ, మరియు సోమ రాజశేఖర్ భుసాని ఉప్పలయ్య, కిన్నెర సతీష్,ఇంచార్జీ మేనేజర్ వి.కట్టస్వామి,సమర్ ఖానమ్ వార్డు ఆఫీసర్లు కనకరాజు,రాంబాయి, పట్టాభి, వెంకన్న, ముస్తఫా, రవిందర్,మీనేశ్, ఉమేష్, పవన్ కళ్యాణ్, బిల్ కలెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచిత యూనిఫాంలు, షూస్ పంపిణీ

**మహాదేవపూర్: సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వం పంపిన ఉచిత స్కూల్ యూనిఫాంలు, షూస్ ను గురువారం మహాదేవపూర్ మండలంలోని బెగులూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేశారు పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉప సర్పంచ్ సదానందం చారి చేతుల మీదుగా విద్యార్థులందరికీ యూనిఫాంలు, షూస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగల ముఠా పట్టివేత




**జిల్లా ఎస్పీ నితికా పంత్**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఖైర్‌గావ్ గ్రామంలో జరిగిన దొంగతనం కేసును ఛేదించేందుకు జిల్లా ఎస్పీ నితికా పంత్, ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. డీఎస్పీ బి. అశోక్, రెబ్బెన సీఐ ఎం. సంజయ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. ఈ నెల 7న రెబ్బెన మండలం ఖైర్‌గావ్ గ్రామంలో ఓ ఇంట్లో దొంగతనం జరిగింది.ఇంటి యజమానులు బంధువు మృతి కారణంగా తాండూర్‌కు వెళ్లి ఇంటికి తాళం వేసి వెళ్లారు. దీనిని గమనించిన నిందితులు ముందుగానే రెక్కీ నిర్వహించి,ఇల్లు ఖాళీగా ఉన్న సమయంలో తాళం పగులగొట్టి ఇంట్లోని విలువైన వస్తువులను దొంగిలించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు గురువారం రోజు కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన స్విఫ్ట్ డిజైర్ కారును తనిఖీ చేశారు. కారులో తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే సామాగ్రితో పాటు బంగారం,వెండి లభించాయి.కారులో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా,తాండూర్, ఖైర్‌గావ్,జాకులపల్లి,రెబ్బెన ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు.

పట్టుబడిన నిందితుల వివరాలు

1. ఊపట్ల ప్రణయ్, తండ్రి తిరుపతి, వయసు 30 సంవత్సరాలు, శివాజీ నగర్, తాండూర్.
2. మంచెర్ల సతీష్ కుమార్, తండ్రి పోచం, వయసు 29 సంవత్సరాలు, శంభాజీ నగర్, తాండూర్.
3. రాజేశం, తండ్రి మల్లయ్య, వయసు 32 సంవత్సరాలు, శివాజీ నగర్, తాండూర్.
4. శాలిగామ కృష్ణ, తండ్రి నీలయ్య, వయసు 32 సంవత్సరాలు, శివాజీ నగర్, తాండూర్.

నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నవీ

- 10.3 తులాల బంగారం
- 30 తులాల వెండి
- 4 మొబైల్ ఫోన్లు
- నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు
- తాళాలు పగులగొట్టేందుకు ఉపయోగించే సామాగ్రి

నిందితులను కోర్టులో హాజరుపరిచి,న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ బి. అశోక్, రెబ్బెన సీఐ ఎం. సంజయ్,ఎస్ఐ వెంకట కృష్ణ,హెచ్‌సీ రవి కుమార్,పీసీ నౌషాద్,పీసీ వెంకటేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నవోదయలో 9, 11వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సెప్టెంబర్ 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**నిజాంసాగర్ సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి) :**



నిజాంసాగర్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2027–28 విద్యా సంవత్సరానికి 9వ, 11వ తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ సీతారాంబాబు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం అర్హులైన విద్యార్థులు 2026 సెప్టెంబర్ 30వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్‌ను సందర్శించి, అవసరమైన వివరాలను నమోదు చేసి దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు.

9వ తరగతి ప్రవేశాలకు:
https://cbseitms.nic.in/2026/nvsix9/

11వ తరగతి ప్రవేశాలకు:
https://cbseitms.nic.in/2026/nvsix11/

అర్హతలు, దరఖాస్తు విధానం, ఇతర మార్గదర్శకాలకు సంబంధించిన పూర్తి వివరాలను సంబంధిత అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని ప్రిన్సిపల్ సీతారాంబాబు తెలిపారు.

## బెజ్జూర్ లో ప్రజా పాలన దినోత్సవం

**బెజ్జూర్ (వుదయం ప్రతినిధి )**



బెజ్జూర్ మండలంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తాసిల్దార్ రామ్మోహన్ రావు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ,ఎస్సై విజయ్,సర్పంచ్ దుర్గం సరోజ, ఏవో నాగరాజు ,అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ జాతీయపతాకం అవిష్కరించారు. మండలంలోని గ్రామపంచాయతీలలో సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ,ఉద్యోగులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలలో సామర్థ్యాల అభివృద్ధికి కృషి చేయాలి

**జిల్లా విద్యాశాఖాధికారి దాగం సచ్చిదానందచారి**

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి )**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, చేద్వాయిలో వికెన్ ఆటిజం ఫౌండేషన్ వ్యవస్థాపకులు చలమల శ్రీనివాసులు గౌడ్ మరియు అశ్వినిల ఆధ్వర్యంలో విద్యార్థులకు జాయ్ బాక్స్ మరియు జైలోఫోనుల పంపిణీ కార్యక్రమానికి అశోక్ చందర్ గౌతమ్ అధ్యక్షత వహించగా, జిల్లా విద్యాశాఖాధికారి దాగం సచ్చిదానంద చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి దాగం సచ్చిదానందచారి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు, ఆటిజం మరియు అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న పిల్లలకు చిన్న వయస్సు నుంచే సరైన విద్య, శిక్షణ, చికిత్స మరియు కుటుంబ సహకారం అందించడం ద్వారా వారి సామర్థ్యాలను మరింతగా అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా చలమల శ్రీనివాసులు గౌడ్ మాట్లాడుతూ వి క్యాన్ ఆటిజం ఫౌండేషన్ను స్థాపించి, ఆటిజం మరియు ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రారంభ దశ జోక్యం, ప్రత్యేక విద్య, పాఠశాల సిద్ధత, ప్రవర్తనా సహాయం, కమ్యూనికేషన్ మరియు సామాజిక నైపుణ్యాల అభివృద్ధి, తల్లిదండ్రులకు శిక్షణ తదితర సేవలను అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌదరి శ్రీనివాస్ , అమ్మ అదర్శ పాఠశాల ఛైర్మన్ వెన్నంపల్లి రాణి, మండల విద్యాధికారి టి రమేష్‌బాబు , సమగ్ర శిక్షా కోఆర్డినేటర్లు అబిద్ అలీ , ఉప్పులేటి శ్రీనివాస్, కొయ్యడ శ్రీనివాస్ , పిఆర్‌టియు టిఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాసరావు , నాయకులు తంగడిపల్లి రాకేష్, గుండు యాదగిరి , చౌదరి వెంకటేష్ , సుజాత , ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయంతోనే ప్రజా పాలనకు సార్థకత

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తాం
- సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్

**నిజాంసాగర్ సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని మాగి గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం పోరాడిన రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజలు, అమర వీరుల త్యాగాలను ఎప్పటికీ మరువరాదన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, పేదలు, కార్మికులకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, ఉపాధి తదితర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ మాగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఆమె అన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజా పాలన లక్ష్యమని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారికి వాటి ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేంగారం కవిత పందరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రపు శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు గుర్రపు వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భారతి, కారోబార్ కిష్టయ్య, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళలకు హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ ప్రారంభం



**జన్నారం, సెప్టెంబర్ 17 (వుదయం విలేఖరి)**

గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా ఈడీఐఐ ఆధ్వర్యంలో ఎంఎస్డీపీ–158 హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ కార్యక్రమం జన్నారంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం లలిత మాట్లాడుతూ మహిళలు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీలో నైపుణ్యం సాధించాలని సూచించారు. శిక్షణ అనంతరం స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందాలని పిలుపునిచ్చారు.అనంతరం ఈడీఐఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్యా దేవేందర్ మాట్లాడుతూ మహిళలకు కేవలం ధూప్ స్టిక్స్ తయారీపై ప్రాక్టికల్ శిక్షణ మాత్రమే కాకుండా, ఉత్పత్తి నాణ్యత, ప్యాకేజింగ్, మార్కెటింగ్, వ్యాపార అభివృద్ధిపై పూర్తి అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు స్వయంగా ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్ లో విక్రయించేందుకు అవసరమైన సాంకేతిక శిక్షణ, హ్యాండ్ హోల్డింగ్ సపోర్ట్ అందిస్తామని తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు కొత్త నైపుణ్యాలు నేర్చుకుని వాటిని ఆదాయ వనరులుగా మార్చుకుని కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకునే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, ఐకేపీ అధికారులు, సీబీవో ప్రతినిధులు, సీసీ సునీత, ట్రైనర్ లక్ష్మి , మహిళలు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**కామారెడ్డి, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):-**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆవిష్కరించి, పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, ప్రజల భద్రతకు భరోసా కల్పించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అంకిత భావం, క్రమశిక్షణతో పని చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, సమిష్టి కృషితో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా పోలీసు శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది, డీపీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు

**దండేపల్లి: సెప్టెంబర్ 17 (వుదయం విలేకరి)**

దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ రావు గురువారం పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్టీలకు ఆరు శాతం ఉన్న రిజర్వేషన్ ను పది శాతంకు పెంచారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటినా..ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నాలుగు వేలు ఇస్తానన్న పెన్షన్ ఇవ్వలేదని, కళ్యాణ లక్ష్మి కి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మోసం చేశారని విమర్శించారు ఆడబిడ్డ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయితే 12 వేల రూపాయలతో పాటు కెసిఆర్ కిట్ అందించే వారని ఇప్పుడు ఇవ్వడం లేదని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ అన్ని పథకాలు కొనసాగిస్తామని



మరియు గిరిజనులకు సంబంధించి పోడు భూములకు పట్టాలిప్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్,నాయకులు కాసనగొట్టు లింగన్న,గోళ్ళ రాయమల్లు,పత్తిపాక శ్రీనివాస్,రేని శ్రీనివాస్, గొల్లపల్లి అజయ్,నక్క తిరుపతి,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలు



**జన్నారం,సెప్టెంబర్ 17 (వుదయం విలేఖరి)**

జన్నారం మండల కేంద్రంలో విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్సవాలను ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ భగవాన్ ఐక్య సంఘం జన్నారం మండల అధ్యక్షులు కడర్ల నరసయ్య ఆధ్వర్యంలో ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూల మాల వేసి తర్వాత ఆ సంఘ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కవ్వాల్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు జై విశ్వకర్మ నినాదాలు చేస్తూ భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.అలాగే తెలంగాణ తల్లి విగ్రహం, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింగోజి శ్రీనివాస్ చారి, గౌరవ అధ్యక్షులు షిలోజు రాజబాబు చారి, కొత్తపెల్లి అశోక్ చారి, కోశాధికారి కొత్త శ్రీనివాస్ చారి,దానోజు శ్రీనివాస్ చారి, ప్రచార కార్యదర్శి వేమునూరు శేఖర్ చారి తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జూర్ ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపిన పాలక వర్గం

**బెజ్జూర్ ( వుదయం ప్రతినిధి)**

బెజ్జూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దుర్గం సరోజ మరియు పాలక వర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై విజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసి సాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సామల తిరుపతి,గుమ్మల శ్రీనివాస్,కోట రాజన్న,జాకీర్ హుస్సేన్,నాయకులు రంగు సురేష్,జంగిటి మల్లేష్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాగజ్‌నగర్‌లో ఘనంగా మెగా రక్తదాన శిబిరం

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు ప్రత్యేక మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. కొత్తపల్లి శ్రీనివాస్ హాజరై కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రక్తదాతలకు జీవన్ ధార స్టేట్ బ్యాంక్ వారి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదానం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానం మన చిన్న సహాయం అత్యవసర పరిస్థితిలో ఉన్న ఒకరి జీవితాన్ని కాపాడుతుంది ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ డా. కొత్తపల్లి అనిత, బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎలగాతి సుచిత్, ఆర్మీ శివ, కౌన్సిలర్ రవి, రంగస్వామి,

పాల్గొని రక్తదానం చేసిన దాతలందరికీ, హాస్పిటల్ సిబ్బందికి మరియు నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు.



## విద్యార్థులకు దుస్తులు పంపిణీ

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులకు యూనిఫాం దుస్తులను పిల్లలకు సర్పంచ్ దుర్గం సరోజ ,ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ఎం ఈ ఓ సునీత పంపిణీ చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,నాయకులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలి ఎస్సై అశోక్ బాబు సూచించారు

**మాగనూర్ సెప్టెంబర్ 10 (వుదయం న్యూస్**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలో ఉత్సవ నిర్వాహకులు పోలీస్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఎస్సై అశోక్ బాబు సూచించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ముందస్తు అనుమతి తీసుకుంటే మానిటరింగ్ చేయడం సులభం అవుతుందన్నారు. కావునా ప్రతి మండప నిర్వాహకులు పోర్టల్‌లో తమ వివరాలు నమోదు చేయాలన్నారు.ఇందుకోసం https://policeportal.tspolice.gov.in/index.htm కి లాగిన్ అయి



వివరాలు నమోదు చేసుకోవచ్చన్నారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి డీజేలకు అనుమతులు లేనందున నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మొద్దని, సందేహాలు ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతవరణంలో, ఆనందోత్సవాల మధ్య శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై అశోక్ బాబు పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి కి స్వాగతం పలికిన సిర్పూర్ ఎమ్మెల్యే

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ కి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు స్వాగతం పలికారు.



## దేశ ప్రగతి ప్రదాత ప్రధాని మోదీ



- ఎమ్మెల్యే పాయల్ శంకర్
- రిమ్స్‌లో విద్యార్థులతో కలిసి 'ఆశీర్వాద దీపం'

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 17 (వుదయం ప్రతినిధి):**

తన 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజా జీవితంలో ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ, భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కొనియాడారు. ప్రపంచ వేదికపై దేశ ప్రతిష్ఠను శిఖరాగ్రాన నిలిపిన మోదీకి దేశ ప్రజల ఆశీర్వాద బలం ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక రిమ్స్ వైద్య కళాశాలలో విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రత్యేకంగా 'ఆశీర్వాద దీపం' వెలిగించి, ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నేడు ప్రపంచ దేశాలను సైతం ఆకర్షిస్తూ, విశ్వనేతగా భారతదేశానికి గర్వ కారణంగా నిలిచారన్నారు. నిరంతర దేశ సేవ కోసం నిరుపమానమైన శ్రమతో, అంకితభావంతో పనిచేస్తున్న ప్రధాని.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలందించాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.వైద్య విద్యార్థులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందన్న ఎమ్మెల్యే.. భావి భారత పౌరులైన విద్యార్థుల ఆశీస్సులు, శుభాకాంక్షలు ప్రధానికి చేరాలనే ఉద్దేశంతోనే రిమ్స్‌లో ఈ దీపోత్సవాన్ని నిర్వహించినట్లు స్పష్టం చేశారు. ఈ వేడుకల్లో రిమ్స్ విద్యార్థులు, అధ్యాపకులు, బీజేపీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భోలేనాథ్ గణేష్ సేవా సమితి

**దత్తాత్రేయ నగర్, సదాశివపేట శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ మహాగణపతి దివ్య కళ్యాణ మహోత్సవం**

**సదాశివపేట పట్టణంలోని దత్తాత్రేయ నగర్ కాలనీలో భోలేనాథ్ గణేష్ సేవా సమితి ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ సిద్ధి బుద్ధి సమేత మహా గణపతి కళ్యాణ మహోత్సవం ఎక్కడా లేని విధంగా అత్యంత వైభవంగా, కన్నులపండువగా ఘనంగా జరిగింది.**

**సదాశివపేట సెప్టెంబర్ 17 (వుదయం):**

వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి తిరుకళ్యాణ వేడుకను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఈ దివ్య వేడుకకు కాలనీవాసులు, పట్టణ ప్రముఖులు, పెద్దలు, మహిళలు మరియు గణేష్ భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించిన భక్తులు పునీతులై, ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. సేవా సమితి సభ్యుల ప్రత్యేక ఏర్పాట్లతో కాలనీ అంతటా ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది.



కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాలనీ ప్రజలకు, పెద్దలకు మరియు సహకరించిన భక్తులందరికీ ప్రత్యేక

## అన్ని దానాల్లో అన్నదానం గొప్పది: కౌన్సిలర్లు ఝాన్సీ రమేష్, సాయికిరణ్

**సూర్యాపేట, సెప్టెంబర్ 17 వుదయం ప్రతినిధి**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, గాలి సాయికిరణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 43వ వార్డు నెహ్రూ నగర్ లో కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల 38వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద బత్తుల వెంకటరాజు, రమణమ్మ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.గత 38 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవ కమిటీకి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో దాతలు డాక్టర్ శ్రీరామ్ కుమార్‌స్రవంతి, సుంకరి సందీప్‌శ్రావణి, యాపాల వెంకటరెడ్డిఅరవింద, మహమ్మద్ రఫీ, మట్టపల్లి లింగయ్యసత్యవతి, గుంజ రామకృష్ణకోటేశ్వరి, శ్రీరామ్ భవాని, బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, కుంచం దుర్గారావు, కరాటే సయ్యద్, మీనయ్య,

వేముల మోహన్, నక్కల రవి, పామిశెట్టి బాలయ్య, నిఖిల్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, ప్రమీల, లావణ్య, విజయ, రమణి, రమణ, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన అధికారులు

**వుదయం మనూరు**

మనూరు,మండలం కమలాపూర్,చెరువు వద్ద ఉన్న, వినాయక విగ్రహాల నిమజ్జన,ప్రాంతాన్ని ఈరోజు సాయంత్రం,అధికారులు క్షేత్రస్థాయిలో,పరిశీలించారు.

ఈ తనిఖీ కార్యక్రమాల్లో సబ్ కలెక్టర్, నారాయణఖేడ్ మేడం, డిఎస్పీ సర్, సిఐపి సర్ తో పాటు ఫైర్ (అగ్నిమాపక), మున్సిపల్, విద్యుత్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ (PR) శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రధానాంశాలు:

గణేష్ నిమజ్జనం సజావుగా, ప్రశాంతంగా జరిగేలా ముందస్తు ఏర్పాట్లను సమీక్షించారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు,



భద్రతా చర్యలు, అగ్నిమాపక యంత్రాలు మరియు నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పోలీసు మరియు రెవెన్యూ శాఖల సమన్వయంతో బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 17(వుదయం ప్రతినిధి)**

స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్.టి.యూ.టి ఎస్) 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వసంతోత్సవాలను జరుపుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు.

బుధవారం కలెక్టర్ కార్యాలయం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా టి.ఎస్.యూ.టి ఎస్ సంఘ నాయకుల సమక్షంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టి.ఎస్.యూ.టి ఎస్, కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని అన్నారు. ఈనెల 27వ తేదీన నాగోల్, హైదరాబాద్ నందు జరిగే సంఘ 80వ వసంత వేడుకలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సిములు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గోపాల్, జిల్లా కార్యదర్శులు క్రాంతి కిషోర్,నాగేంద్ర కుమార్, దాసప్ప, అనంతరెడ్డి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.